RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




28 ఫిబ్రవరి 2025 శుక్రవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:231



ప్రజాబలం

28 ఫిబ్రవరి 2025 శుక్రవారం

# విద్వేష ప్రసంగాలతో విషప్రచారం

కుల, మత తేడాలకతీతంగా స్నేహం, సౌభ్రాతృత్వం విరాజిల్లిన నేల భారతదేశం. అయితే పాలక పార్టీ బిజెపి ద్వేషపూరిత ప్రసంగాలు ఈ ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ దేశ వాతావరణాన్ని విషతుల్యంగా మారుస్తున్నాయి. ఇండియా హేట్ ల్యాబ్ (ఐహెచ్ఎల్) తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2024లో ఈ ధోరణి మరింత విస్తరించింది. ఏప్రిల్ నుంచి జూన్ మధ్య జరిగిన సార్వత్రిక ఎన్నికలు, ఆపై మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి నాయకుల ద్వేషపూరిత ప్రసంగాలు విస్తరించాయి. ఈ నివేదిక కేవలం సంఖ్యలను మాత్రమే వెల్లడించకుండా, ఈ ప్రసంగాల వెనుక ఉన్న వ్యూహాలను, కీలక పాత్రధారులను, వాటి సైద్ధాంతిక ప్రేరణలను కూడా బహిర్గతం చేసింది. 2024 నివేదిక ప్రకారం, ద్వేష ప్రచారంలో బిజెపి, దాని అనుబంధ సంస్థలు ప్రత్యక్షంగా ముడిపడ్డాయి. గత ఎన్నికల్లో ఫ్రింజ్ సంఘాలు మాత్రమే విద్వేష ప్రసంగాలు చేసేవి. కానీ ఈసారి రాష్ట్ర, కేంద్ర స్థాయి నాయకులు స్వయంగా ఈ విష ప్రచారాన్ని నడిపారు. ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా, ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్ చేసిన ద్వేషపూరిత ప్రసంగాలను దేశమంతా గమనించింది. దీనివల్ల బిజెపి దేశంలోనే అతి పెద్ద విద్వేష ప్రసంగం ప్రచారకారులుగా మారింది. బిజెపి నాయకులు హాజరైన 340 సమావేశాల్లో 29.2 శాతం విద్వేష ప్రసంగాలు జరిగినట్లు నివేదిక వెల్లడించింది. ఇది గతేడాదితో పోలిస్తే పెరిగింది. అయినప్పటికీ, బిజెపి కేవలం 50 సంఘటనలకే బాధ్యత వహించింది. సార్వత్రిక ఎన్నికల సమయంలో బిజెపి చేసిన ద్వేష ప్రసంగాలు మొత్తం 76.7 శాతంగా నమోదు అయ్యాయి. కేవలం బిజెపి మాత్రమేకాదు, విశ్వహిందూ పరిషత్ (విహెచ్‌పి), బజరంగ్ దళ్ వంటి హిందూత్వ సంస్థలు కూడా విద్వేష ప్రచారాన్ని మరింత పెంచాయి. వీరు పాల్గొన్న 279 కార్యక్రమాల్లో ద్వేషప్రసంగాలు చోటుచేసుకున్నాయి. మహారాష్ట్రలోని సకల్ హిందూ సమాజ్ 56 ద్వేష ప్రసంగాలను నిర్వహించింది. సురేష్ చవాంకే, కాజల్ హిందుస్తానీ, బిజెపి ఎంఎల్ఎ టి. రాజాసింగ్, నితీష్ రాణే వంటి మతతత్వవాదులు ఈ ప్రచారంలో కీలకంగా వ్యవహరించారు. 2024 ఏప్రిల్ 21న రాజస్థాన్ బన్స్వారాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ముస్లింలను చొరబాటుదారులుగా అభివర్ణిస్తూ, వారు హిందువుల సంపదను దోచుకుంటున్నారని ప్రధాని మోడీ చేసిన ప్రసంగం తీవ్ర ప్రభావం చూపించింది. ఎన్నికల సమయంలో మొత్తం 373 ద్వేషపూరిత ప్రసంగాల ఘటనలు నమోదయ్యాయి. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాలు దీని వల్ల అత్యధికంగా ప్రభావితమయ్యాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఒక్కరే 58 ద్వేషపూరిత ప్రసంగాలు చేశారు. 'ఓట్ జిహాద్', 'ల్యాండ్ జిహాద్' వంటి భయపెట్టే పదాలను పదేపదే ప్రస్తావించారు. యోగి ఆదిత్యనాథ్ 86 ద్వేష ప్రసంగాలు చేశారు. అంటే ప్రతి నాలుగు రోజులకు ఒకటి చొప్పున విద్వేష ప్రచారం జరిగింది. ఈ ప్రసంగాల్లో ప్రధానంగా ముస్లింలు, క్రైస్తవులు లక్ష్యంగా మారారు. బిజెపి ఎన్నికల వ్యూహం పూర్తిగా మత భయాన్ని రెచ్చగొట్టడంపైనే ఆధారపడింది. ప్రధాని మోడీ, అమిత్ షా, యోగి ఆదిత్యనాథ్ లాంటి నాయకులు 'హిందువుల ఆస్తులను బంగ్లాదేశ్ చొరబాటుదారులకు, రోహింగ్యా శరణార్థులకు విరాళంగా ఇస్తారు' అంటూ ప్రతిపక్షాలను దుష్ప్రచారం చేశారు. ఈ ప్రసంగాల ప్రభావంగా మత అల్లర్లు, మూకదాడులు, వ్యవస్థాగత వివక్ష పెరిగాయి. 2024లో ద్వేష ప్రసంగాలు కేవలం బహిరంగ సభలకే పరిమితం కాలేదు. సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా వ్యాప్తి చెందాయి. కొన్ని సెకన్ల వ్యవధిలోనే లక్షలాది మందికి చేరాయి. ఐహెచ్ఎల్ నివేదిక ప్రకారం, 995 ద్వేషపూరిత వీడియోలు ఫేస్‌బుక్, యూ ట్యూబ్, వాట్సాప్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ట్రాక్ చేయబడ్డాయి. ఒక్క ఫేస్‌బుక్‌లోనే 495 వీడియోలు హోస్ట్ చేయబడ్డాయి. 211 వీడియోలు యూట్యూబ్‌లో కనిపించాయి. బిజెపి నాయకుల 266 మైనారిటీ వ్యతిరేక ద్వేష ప్రసంగాలు బహుళ వేదికలలో ప్రత్యక్ష ప్రసారం అయ్యాయి. మొత్తం 1,165 ద్వేష ప్రసంగాల ఘటనల్లో 1,147 ముస్లింలను లక్ష్యంగా చేసుకున్నట్లు నివేదిక పేర్కొంది. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి యోగి, ఇతర బిజెపి నాయకులు ద్వేషపూరిత కథనాలను ఎన్నికల ప్రచారంలో ప్రోత్సహించారు. ముస్లింలపై ప్రత్యక్ష హింసకు పిలుపునిచ్చిన 259 ప్రసంగాలు నమోదయ్యాయి. ముస్లిం వ్యాపారాలను బహిష్కరించాలని కోరుతూ 111 ప్రసంగాలు, మసీదులు, ముస్లిం ఇళ్లను ధ్వంసం చేయాలని కోరుతూ 274 ప్రసంగాలు, ముస్లింలపై ఆయుధాలు పట్టుకోవాలని కోరుతూ 123 ప్రసంగాలు జరిగాయని నివేదిక వెల్లడించింది.

ఉత్తరాఖండ్‌లో విశ్వహిందూ పరిషత్ నిర్వహించిన ఆయుధ పూజ కార్యక్రమంలో ఒక వక్త 'హిందువులు కాని వారిని చంపడం మోక్షానికి దారి తీస్తుంది' అని బహిరంగంగా ప్రకటించాడు. గతేడాది ద్వేష ప్రసంగాలు ముస్లింలను మాత్రమే లక్ష్యం గా చేయలేదు. క్రైస్తవ వ్యతిరేకత కూడా పెరిగింది. 115 ద్వేష ప్రసంగాలు క్రైస్తవులను లక్ష్యంగా చేసుకున్నవిగా నమోదు అయ్యాయి. 2024 మార్చిలో అసోంలోని హిందూ జాతీయవాద సంస్థలు క్రైస్తవ పాఠశాలలపై దాడులకు పిలుపునిచ్చాయి. ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రీయ బజరంగ్ దళ్ నాయకులు కాథలిక్ పాఠశాలలపై దాడులు చేయాలని కోరారు. ఈ ద్వేష ప్రచారాల ప్రభావంగా మూకదాడులు, బలవంతపు పునఃమార్పిడి ఘటనలు పెరిగాయి. ఇండియా హేట్ ల్యాబ్ 2024 నివేదిక ఓ భయంకరమైన వాస్తవాన్ని వెల్లడిస్తోంది. ద్వేష ప్రసంగాలు ఉద్దేశపూర్వక రాజకీయ ప్రాజెక్టుగా మారాయి. ముస్లింలను, క్రైస్తవులను అణగదొక్కేందుకు, భారత ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసేందుకు రూపొందించబడ్డాయి. ఈ ద్వేష ప్రచారం ప్రభావాలు రాబోయే సంవత్సరాల్లో మరింత పెరిగే ప్రమాదం ఉందని నివేదిక హెచ్చరించింది.

# మమ్మల్ని అడిగి హామీలు ఇచ్చారా?

## సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కౌంటర్




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మమ్మల్ని అడిగి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారా? ప్రధానమంత్రి నరేంద్రమోదీ, బీజేపీ ప్రభుత్వం డబ్బులు ఇస్తేనే అభివృద్ధి పనులు చేస్తానని చెప్పాడా.. ప్రాజెక్టులకు రూపకల్పన చేశాడా? రాష్ట్రాలు ఇలా బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేయడం ఎంతవరకు సబబు. లేనిది ఉన్నట్టుగా చెప్పడం అలవాటైంది. రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి అనేక ప్రాజెక్టులను ఎప్పటికప్పుడు వివిధ విభాగాలతో మాట్లాడి, ఉత్తరాలు రాస్తూ అభివృద్ధి పనులు జరిగేలా చూస్తున్నాను. ఇవాళ బెదిరింపు రాజకీయాలు చేస్తే ఎవరు భయపడేవారు లేరు. రేవంత్ రెడ్డి మాటలను నమ్మేవారు ఎవరూ లేరు. అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డిని నమ్మి ఇపుడు ఆయన ఎలాంటి గాలి మాటలు మాట్లాడుతారో ప్రజలు అర్థం చేసుకున్నారు. నేనేం ఆయన, కాంగ్రెస్ పార్టీ దయాదాక్షిణ్యాలతో పార్లమెంట్ లోకి రాలేదు.. నేను తెలంగాణ ప్రజలకు మాత్రమే జవాబుదారీని. రేవంత్ మాటలకు నేను జవాబుదారీని కాదు. ముఖ్యంగా ఒక్క విషయంలో అయినా ఆయనకు దమ్ము, ధైర్యం ఉంటే నేను ఒక్క ప్రాజెక్టును అడ్డుకున్నట్టు నిరూపించాలని సవాలు చేస్తున్నాను. చేతకాని ముఖ్యమంత్రి, దమ్ము లేని ముఖ్యమంత్రి, మాటలు చెప్పి చేతులు దులుపుకొనే ప్రయత్నం చేస్తున్నారు. ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తే ఎలాంటి ఆర్థిక ప్రణాళిక చేస్తారో కూడా ఓ కార్యాచరణ లేదు. మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి ఎలా డబ్బులు తెచుకుంటారో కూడా ఆయనకు ఓ క్లారిటీ లేదు. ఇటీవలే ప్రాజెక్టును కేంద్రానికి పంపారు. అది అన్ని మినిస్ట్రీలకు సర్క్యులేట్ చేయాల్సి ఉంటుంది. ఏదో ఇలా పంపగానే అలా అయిపోదు. దానికో సిస్టం ఉంటుంది. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి ఎలాంటి అవగాహన లేకుండా దుందుడుకుగా మాట్లాడుతున్నారు.

# భారతీయతకు నిలువెత్తు నిదర్శనం సివిరామన్

వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని, దాని వల్లనే అది తన గమనాన్ని మార్చుకుంటుందని తన సిద్దాంతాల ద్వారా రుజువు చేశారు రామన్. సూర్యుని నుంచి వెలువడే తెలుపు వర్ణపు కాంతి వాయువులోని అణువులపై పడి, వాటి ప్రయాణ దిశను మార్చు కుంటాయని తన పరిశోధనల ద్వారా తెలుసుకున్న సి.వి. రామన్ ఓ సిద్ధాంతాన్ని సూత్రీకరించారు. వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని 1928 సంవత్సరం, ఫిబ్రవరి 28న రామన్ మొట్ట మొదటిసారి ప్రకటించారు. పారదర్శకంగా ఉన్న ఘన లేదా ద్రవ లేదా వాయు మాధ్యమం గుండా కాంతిని ప్రసరింప చేసినప్పుడు అది తన స్వభావాన్ని మార్చు కుంటుంది. ఈ విషయాన్ని 1928 మార్చి 16 న బెంగుళూరులో జరిగిన శాస్త్రజ్ఞుల సదస్సులో చూపించారు. అతను అనుకున్నట్లే 1928 ఫిబ్రవరి 28 న "రామన్ ఎఫెక్టు" ఆవిష్కరించడం జరిగింది. ఈ పరిశోధనను అభినందిస్తూ బ్రిటీష్ ప్రభుత్వం 1929 లో "నైట్ హుడ్" బిరుదుతో సత్కరించింది. రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టిన చంద్రశేఖర వేంకట రామన్ 28-02-1928న తన పరిశోధనా ఫలితాన్ని ధృవపరచుకున్న దినాన్ని (నేషనల్ సైన్స్ డేజాతీయ విజ్ఞాన దినోత్సవము) గా భారతదేశంలో ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నారు. సైన్సులో ఎవరూ చేయలేని సాహసాలను అత్యంత సునాయాసంగా చేసి చూపించి, విశ్వ వినువీధిలో భారత కీర్తి పతాకాన్ని రెపరెప లాడించిన మహా జ్ఞాని చంద్రశేఖర్ వెంకటరామన్ (సి వి రామన్). వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాలను తలదన్నేలా భారత్‌ను శక్తివంతంగా చూపి, అబ్బుర పరిచే ప్రయోగాలకు నిలువెత్తు వేదికలా నిలిచారు సర్ సివి రామన్. వైజ్ఞానిక రంగంలో తొలి నోబెల్ అందుకున్న విజ్ఞాన ఖని. ఒక్క మాటలో చెప్పాలంటే వైజ్ఞానిక శాస్త్రానికే వైద్యుడిలా మారిన మహోన్నతుడు. ఆధునిక భారత విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప జేసిన వ్యక్తిల్లో సర్ సీవి రామన్ మొదటివారు. సీవీ రామన్ నవంబర్ 7, 1888 తమిళనాడులోని తిరుచురాపల్లిలో జన్మించారు. తండ్రి చంద్రశేఖర్ అయ్యర్, తల్లి పార్వతి అమ్మాళ్. తండ్రి విశాఖపట్నం లోని ఏవీఎన్ కళాశాలలో లెక్చరర్ గా పని చేయడం వల్ల రామన్ బాల్యం, విద్యాభ్యాసం అక్కడే జరిగింది. అనంతరం మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో చేరి 19 ఏళ్లకు ఫిజిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేశారు. ఆ తర్వాత తల్లిదండ్రుల కోరిక మేరకు ఐసిఎస్ పాస్కై కలకత్తా ప్రభుత్వ ఆర్థికశాఖలో డిప్యూటీ అకౌంటెంట్ జనరల్‌గా చేరారు. ఆ సమయం లోనే పరిశోధనలపై ఆసక్తి పెంచుకున్నారు.

పరిశోధనల కోసం భారతీయులు విదేశాలకు వెళ్లడమేమిటి?. విదేశీయులే.. పరిశోధనల కోసం ఇక్కడకు రావాలని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి రామన్. రామన్ ముందు వరకూ సైన్స్‌లో నోబెల్ బహుమతులు పాశ్చాత్యులకే దక్కేవి. కానీ, రామన్ అచ్చమైన భారతీయునిగా ఈ గడ్డపైనే చదువుకొని, తలమానికమైన పరిశోధన జరిపి సైన్సులో దేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబెల్ సాధించి పెట్టారు. 'నా మతం సైన్సు.. దానినే జీవితాంతం ఆరాధిస్తా..' అని చెప్పి తుదిశ్వాస వరకూ శాస్త్రాన్వేషణ లోనే గడిపిన దార్శనికుడు. "విజ్ఞాన శాస్త్ర సారాంశం, ప్రయోగ శాలల పరికరాలతో వికసించదు. నిరంతర పరిశోధన, స్వంతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి ఇవే విజ్ఞాన శాస్త్ర సాగరాన్ని మథించి వేస్తాయి" అంటూ ఆయన చేసిన ప్రసంగం నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. ఉదయాకాశంలోని వెలుగుల్లో చెట్లు ఎంత అందంగా కనబడతాయో మీరు ఎప్పుడైనా గమనించారా? నాకు వీటిని చూస్తూ ఉంటే స్ఫటిక నిర్మాణం గురించిన ఆలోచనలు వస్తుంటాయి. అందుకే "విజ్ఞానం అత్యుత్తమైన సృజనాత్మక కళారూపం అని రామన్ ఎప్పుడూ చెబుతుండే వారు. మెర్క్యూరీ ల్యాంప్ నుండి ఏకవర్ణ కాంతి తరంగాలను ఒక పారదర్శక యానకం గుండా ప్రసరింపజేస్తే, యానక ధర్మాలపై ఆధారపడి ఆ కాంతిలో కొంత భాగం వివర్తనం చెంది, తక్కువ తరంగ దైర్ఘ్యం గల కాంతిగా బహిర్గత మౌతుంది. సముద్ర జలంపై ఇదే ప్రక్రియతో నీలి రంగు కాంతి బహిర్గతమవుతుంది. దీనినే 'రామన్ ఫలితం' (రామన్ ఎఫెక్ట్) అంటారు. రామన్ జీవితంలో మరో మైలురాయి రామన్ ఎఫెక్ట్ సిద్ధాంతం. ఈ రామన్ ఎఫెక్టు అసామాన్య మైనదని, అందులో 200 రూపాయలు కూడా ధర చేయని పరికరాలతో ఆ విషయ నిరూపణ జరగడం అద్భుతమైనదని ప్రపంచ శాస్త్రజ్ఞులంతా రామన్ ను అభినందించారు. అఖండ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందిన రామన్, ఫిజిక్స్ రంగంలో రామన్ ఎఫెక్ట్ కనుగొని చరిత్ర సృష్టించిన ఫిబ్రవరి 28 నే జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపు కొంటున్నాం. రామన్ నూటికి నూరుపాళ్ళూ భారతీయునిగా ఈ గడ్డపైనే చదువుకొని, పరిశోధనలు జరిపి సైన్సులో శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబెల్ సాధించి పెట్టారాయన. 1913 లో సాహిత్యంలో మనదేశం నుండి నోబెల్ బహుమతి పొందిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ అనంతరం సైన్సు రంగంలో విజయ ఢంకా మ్రోగించిన అఖండ ప్రజ్ఞాశాలి రామన్ ఒక్కరే కావడం దేశానికి గర్వకారణం. రామన్ పరిశోధనలు సైన్సులో, పారిశ్రామిక రంగంలోనూ క్రొత్తపుంతలు త్రొక్కడానికి దారితీసింది. శాస్త్ర రంగంలో రామన్ స్పెక్ట్రో స్కోపీ ఆవిర్భావానికి "భారతరత్న", 1957 లో "లెనిన్ శాంతి బహుమతి" లభించాయి. కాంతి ప్రసరణపై జరిపిన పరిశోధనలకు "నోబెల్ బహుమతి" లభించింది. స్వాతంత్ర్యం రాగానే రామన్ కు మొట్టమొదటి నేషనల్ ప్రొఫెసర్ గా ప్రభుత్వం నియమించి గౌరవించింది. 1948 లో బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ గా రిటైరయ్యారు. దృష్టి, కాంతి, ధ్వని, వర్ణాలు, ద్రవాల తలతన్యత, ఖనిజాలు, డైమండ్, క్రిస్టల్ తదితర అంశాలపై పరిశోధనలు జరిపిన సి.వి. రామన్ సుమారు 465 పరిశోధన పత్రాలను వెలువరించాడు. వాటిని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగుళూరు వారు సేకరించి భద్రపరిచారు. 1949 లో బెంగుళూరులో రామన్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ స్థాపించి, 1970 నవంబరు 27 న ఆయన మరణించే వరకూ, ఆ సంస్థలో పరిశోధనలు జరిపి, మన దేశంలో సైన్సు అభివృద్ధికి మార్గదర్శకు లయ్యారు. 1971 నవంబర్ 21 న సీ.వీ. రామన్ పోస్టేజి స్టాంపును భారత ప్రభుత్వం వెలువరించి ఆ మహా శాస్త్రజ్ఞుడిని గౌరవించింది. విజ్ఞాన ఆవిష్కరణల్లో భారతీయులకు నోబెల్ రావడం గగన సదృశం. సర్ సివి రామన్ ఆ ఘనత సాధించారు. అంతేకాదు, విజ్ఞాన శాస్త్రంలో ఆఘనత సాధించిన ఏకైక ఆసియా వాసిగానూ ఖ్యాతి గడించారు.

# ఆదర్శమూర్తి రాజేంద్రప్రసాద్

భారతదేశానికి అధ్యక్షునిగా రాజ్యాంగం ప్రకారం భాధ్యతలు నిర్వర్తిస్తున్న వ్యక్తిగా ఏ రాజకీయ పార్టీకి చెందకుండా స్వతంత్రుడిగా వ్యవహరించిన ప్రత్యేక వ్యక్తిత్వం భారత తొలి రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్‌ది. ఒక రాష్ట్రపతిగా పక్షపాత ధోరణి లేకుండా, స్వతంత్రంగా వ్యవహరించేందుకు కాంగ్రెస్ పార్టీ రాజకీయాల నుండి వైదొలగి కొత్త సంప్రదాయాన్ని నెలకొల్పిన ఆదర్శనేత ఆయన. 1957లో రాష్ట్రపతిగా ఎన్నికై, రెండు సార్లు భారత రాష్ట్రపతిని చేపట్టిన ఏకైక వ్యక్తిగా చరిత్రలో నిలిచారు. దేశానికి మొట్టమొదటి రాష్ట్రపతిగా స్వతంత్రంగా మెలిగి, ప్రధానిని గానీ పార్టీని గానీ రాజ్యాంగ నిర్మాణంలో జోక్యం చేసుకోనీక, తరువాత రాష్ట్రపతులకు ఉదాహరణగా నిలిచారు. ప్రజలు ప్రేమగా, గౌరవంగా 'బాబూ' అని పిలుచుకునే డా. రాజేంద్ర ప్రసాద్ (1884 డిసెంబర్ 3 – 1963 ఫిబ్రవరి 28) భారత దేశపు మొట్టమొదటి రాష్ట్రపతి. 1950 నుండి 1962 వరకు రెండు సార్లు రాష్ట్రపతిగా బాధ్యతలను నిర్వహించారు. బీహార్ లో ప్రముఖ నాయకునిగా ఎదిగి, భారత జాతీయ కాంగ్రెస్‌లో భారత స్వాంతంత్ర్యోద్యమ కాలంలో చేరారు. మహాత్మాగాంధీ మద్దతు దారునిగా 1931 లో జరిగిన ఉప్పు సత్యాగ్రహం, 1941లోజరిగిన క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారు. 1946 ఎన్నికల తరువాత నెహ్రూ మంత్రి వర్గంలో ఆహారం, వ్యవసాయం శాఖకు భారత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారు. ఆయన భారత రాజ్యాంగ నిర్మాణ శిల్పి. 1948 నుండి 1950 వరకు భారత రాజ్యాంగ ముసాయిదా తయారీ కోసం ఏర్పరచబడిన సంఘానికి అధ్యక్షులు. 1951 సార్వత్రిక ఎన్నికల తరువాత మొదటి భారత పార్లమెంటు ఎలక్టోరల్ కాలేజ్ ద్వారా రాష్ట్రపతిగా ఎన్నుకోబడిన నేత. రాజేంద్ర ప్రసాద్ బీహార్ రాష్ట్రంలో శివాన్ జిల్లాలోని జెర్దాయ్ గ్రామంలో 1884లో డిసెంబరు 3 న జన్మించాడు. అతని తండ్రి మహదేవ్ సహాయ్ సంస్కృతం, పర్షియను భాషలలో పండితులు. తల్లి కమలేశ్వరీ దేవి ఎప్పుడూ రామాయణం నుండి కథలు వివరించేది. ఐదవ ఏటనే పర్షియన్ భాష, హిందీ భాష , అంకగణితం ను నేర్చుకోవడానికి ఒక మౌల్వీ (ముస్లిం పండితుడు) దగ్గరకు పంపించబడ్డారు. తరువాత ఛాప్రా ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్యాభ్యాసం చేసారు. 12 సంవత్సరాల వయసులోనే రాజ్‌వంశీ దేవిని వివాహం చేసుకున్నారు. అటు తరువాత విద్యకై పాట్నాలో కె.ఘోష్ పాఠశాలలో చదువుకున్నారు. ఛాప్రా ప్రభుత్వ పాఠశాలలో చేరి కలకత్తా విశ్వవిద్యాలయ ప్రవేశ పరీక్షలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడై నెలకు రూ.30 ఉపకారవేతనం పొందారు. 1902లో అతడు కలకత్తా ప్రెసిడెన్సీ కాలేజీలో చేరాడు. మొదట్లో సైన్సు విద్యార్థి. 1904లో కలకత్తా విశ్వవిద్యాలయం నుండి ఎఫ్.ఎ ఉత్తీర్ణుడయ్యారు. అక్కడే 1905లో మొదటి స్థానంలో గ్రాడ్యుయేషన్ చేసారు. అతని అధ్యాపకులలో జగదీష్ చంద్రబోసు, ప్రఫుల్ల చంద్ర రాయ్ మొదలగువారు ఉన్నారు. ఆయన మేథాశక్తికి ఒక ఎక్జామినర్ (పరీక్షకుడు) ప్రభావితుడై అతడి పరీక్షా జవాబు పత్రంపై "పరీక్షకుని కంటే పరీక్షితుడు గొప్పవాడు" అనే వ్యాఖ్య రాశారు. 1917లో కలకత్తా విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్రంలో ఎం.ఎ. ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు. బి.ఎల్. ఆ తర్వాత ఎం.ఎల్. పూర్తి చేసి డాక్టరేట్ కూడా పొందారు. అన్నతో కలిసి స్వదేశీ ఉద్యమాన్నీ నడిపారు. అతడు "డ్వాన్ సమాజం" లో క్రియాశీల సభ్యునిగా సేవలందించారు. అతడు పాట్నా కళాశాలలో1906లో జరిగిన బీహారీ స్టూడెట్స్ కాన్ఫరెన్సు ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. ఉపాధ్యాయునిగా అనేక విద్యాసంస్థలలో పనిచేసారు. ఆర్థిక శాస్త్రంలో ఎం.ఎ పూర్తి చేసిన తరువాత అతడు బీహార్ లోని ముజఫర్‌పూర్ లాంగట్ సింగ్ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకునిగా చేరారు. తరువాత ఆ సంస్థకు ప్రధానాచార్యునిగా తన సేవలనందించారు. తరువాత 1909లో కలకత్తాలోని రిప్పన్ కళాశాలలో న్యాయవాద విద్యను అభ్యసించడానికి గాను ఉద్యోగాన్ని వదిలి వెళ్ళారు. అతడు ఆ కళాశాలలో న్యాయవాద విద్యను అభ్యసించే సమయంలో కలకత్తా సిటీ కళాశాలలో ఆర్థికశాస్త్ర అధ్యాపకునిగా పనిచేసారు. 1915 లో "మాస్టర్ ఆఫ్ లా" పరీక్షలకు హాజరై ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడై బంగారు పతకాన్ని పొందారు. 1937లో అలహాబాదు విశ్వవిద్యాలయం నుండి న్యాయ శాస్త్రంలో డాక్టరేట్ డిగ్రీని పొందారు. 1916 లో, బీహార్, ఒడిషా రాష్ట్రాల హైకోర్టులలో చేరాడు. తరువాత 1917లో అతడు పాట్నా విశ్వ విద్యాలయంలోని సెనెట్, సిండికేట్ లో మొదటి సభ్యునిగా నియమింప బడ్డారు. న్యాయవాదిగా జీవితాన్ని ప్రారంభించిన అనతికాలంలో స్వాతంత్ర్య పోరాటంవైపు ఆకర్షితు డై, 1906లో మొదటి సారి కలకత్తాలో నిర్వహించబడిన భారత జాతీయ కాంగ్రెస్ వార్షిక సమావేశాల ద్వారా సంబంధాన్ని పెంచుకున్నారు. 2011లో రెండవసారి వార్షిక సమావేశాల సమయంలో జాతీయ కాంగ్రెస్ లో చేరారు. 1916 లో లక్నోలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలలో మహాత్మా గాంధీని కలిసారు. చంపారన్ లో జరగనున్న నిజ నిర్ధారన కమిటీలోనికి తనతో పాటు స్వచ్ఛంద కార్యకర్తగా రావాలని మహాత్మా గాంధీ అతనిని కోరారు. 1918 లో'సర్చ్ లైట్'అనే ఆంగ్ల పత్రికను, ఆ తర్వాత 'దేశ్' అనే హిందీ పత్రికను నడిపారు. 1920లో భారత జాతీయ కాంగ్రెస్ ద్వారా నిర్వహించబడిన సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్నారు. అతడు తన లాభదాయకమైన న్యాయవాద వృత్తిని, అలాగే విశ్వవిద్యాలయంలోని అధ్యాపక వృత్తి విధులను తప్పుకున్నాడు. భారతీయ సాంప్రదాయ విధానాలలో విద్యాభ్యాసం అందిస్తున్న బీహార్ విద్యాపీఠాన్ని 1921లో తన మిత్రబృందంతో కలిసి స్థాపించి భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా నడిపారు. 1921లో మహాత్మా గాంధీతో ఒకమారు సమావేశం తరువాత, విశ్వవిద్యాలయంలో తన సెనేటర్ పదవికి రాజీనామా చేశారు. రాజేంద్రప్రసాద్ 1934 అక్టోబరులో బొంబాయిలో జరిగిన అఖిల భారత కాంగ్రెసు మహాసభలకు అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. అలాగే 1939లో, నేతాజీ రాజీనామా చేసిన తరువాత, 1947లో ఇంకోసారి, మొత్తం మూడుసార్లు ఆ పదవిని చేపట్టారు. 1942 ఆగస్టు 8 న క్విట్ ఇండియా సంధర్భంగా అరెస్టు చేసి, బాంకిపూర్ కేంద్ర కారాగానికి తరలించారు. దాదాపు మూడు సంవత్సరాల పాటు జైలు శిక్ష తర్వాత, 1945, జూన్ 15 న విడిచిపెట్టారు. 1946 సెప్టెంబరు 2 న ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం జవాహర్ లాల్ నెహ్రూ నాయకత్వంలో 12 మంది మంత్రులను ఎంపిక చేయగా, రాజేంద్ర ప్రసాద్ ఆహారం, వ్యవసాయ శాఖకు మంత్రిగా పనిచేసారు. 1946 డిసెంబరు 11 న రాజ్యాంగ సభకు అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.

RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



28 ఫిబ్రవరి 2025 శుక్రవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:231

## ఉద్యోగాల కల్పనలో తెలంగాణ నెంబర్ వన్




హైదరాబాద్ హెచ్సిఎల్ టెక్ కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. రేవంత్ మాట్లాడుతూ హైదరాబాద్ లో హెచ్ సీఎల్ కేఆర్ సీ క్యాంపస్ ను ప్రారంభించడం సంతోషంగా ఉంది. ప్రతిరోజూ మేం బహుళజాతి సంస్థలతో కొత్త అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడమో.. పెద్ద సంస్థలు తెలంగాణకు రావడమో.. గత సంవత్సరం సంతకం చేసిన ఎంఒయుల కొత్త సౌకర్యాలను ప్రారంభించడమో జరుగుతోందని అన్నారు.

దేశంలోనే తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. కేవలం ఏడాది కాలంలోనే తెలంగాణకు దేశవిదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయని గర్వంగా చెబుతున్నా.

ఉద్యోగ కల్పనలో నెంబర్ వన్ గా నిలిచామని అన్నారు.

మన దగ్గర అత్యధిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అత్యల్ప ద్రవ్యోల్బణం ఉన్నాయి. తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంగా మారుస్తానని నేను ముందు చెప్పినప్పుడు? అది సాధ్యం కాదని కొందరు అన్నారు. రెండుసార్లు దావోస్ పర్యటనల్లో రూ.41,000 కోట్లు, రూ.1.78 లక్షల కోట్ల ఎంవోయూలపై సంతకాలు చేసుకున్న తరువాత ఇప్పుడు అది సాధ్యమని నమ్ముతున్నారు. తెలంగాణ రైజింగ్ ను ఎవరూ ఆపలేరు. మా పోటీ ముంబై, ఢిల్లీ, బెంగళూరు లేదా చెన్నైతో కాదని నేను చెప్పినప్పుడు, కొంతమంది అది పెద్ద కలనే అవుతుందన్నారు. మనం ఈవీ అడాప్షన్ లో హైదరాబాద్ ను నంబర్ వన్ గా చేశాక? రాష్ట్రాన్ని డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ, స్కిల్స్, మ్యానుఫ్యాక్చరింగ్, అగ్రి ప్రాసెసింగ్ కు హబ్ గా మారుస్తున్నాం..ఇప్పుడు హైదరాబాద్ రైజింగ్ ఆగదు అని ప్రజలు అంటున్నారు.నేను మొదట తెలంగాణ రైజింగ్ అని చెప్పినప్పుడు కొందరికి ఖచ్చితంగా తెలియదు. ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోందని అన్నారు.

నేను మొదట హైదరాబాద్ రైజింగ్ అని చెప్పినప్పుడు కొందరికి అనుమానం వచ్చింది. ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోంది.

ప్రపంచంలోనే అతిపెద్ద లైఫ్ సైన్సెస్ కంపెనీల్లో ఒకటైన ఆమ్జెన్ ను కొద్దిరోజుల క్రితం ప్రారంభించుకున్నాం. మేం ప్రపంచంలోని అత్యుత్తమ సమావేశాలలో ఒకటైన బయో ఏషియాను నిర్వహించాం.. ఇవాళ హెచ్ సీ ఎల్ లో ఉన్నాం. గ్లోబల్ కంపెనీగా హెచ్ సీ ఎల్ టెక్ భారతదేశానికి గర్వకారణంగా నిలిచింది. ఇది 60 దేశాలలో ఆపరేట్ చేస్తోంది మరియు 2.2 లక్షల మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉంది. డిజిటల్, ఇంజినీరింగ్, క్లౌడ్, ఏఐ రంగాల్లో వరల్డ్ క్లాస్ ఆఫరింగ్స్ క్రియేట్ చేస్తున్నారు. 2007లో హైదరాబాద్ వచ్చినప్పటి నుంచి అంచెలంచెలుగా హెచ్సిఎల్ పెద్ద స్థాయికి ఎదిగింది. ఇవాళ 3.2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో దాదాపు 5 వేల మందితో కేఆర్ సీలో ప్రపంచస్థాయి సదుపాయంతో హెచ్ సీఎల్ టెక్ హైదరాబాద్ లో గొప్ప పనులు చేస్తుందని అన్నారు.

## న్యాయ నిపుణులతో కూడిన మరో కమిటీ ఏర్పాటు చేయాలి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

వార్తా 4 లో



## హోరా హోరీగా తెలంగాణలో ఎన్నికలు






హైదరాబాద్ తెలంగాణలో మూడు స్థానాలకు జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు గతంలో ఎన్నడూలేని విధంగా ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. రాజకీయపార్టీలు ప్రత్యక్షంగా పరోక్షంగా ఈ ఎన్నికలపై ప్రభావం చూపిస్తుండటంతో గెలుపు ఎవరిదనేది ఉత్కంఠ రేపుతోంది. రెండు టీచర్స్ ఎమ్మెల్సీ, ఒక గ్రాడ్యుయేట్ స్థానానికి ఎన్నిక జరుగుతుండగా అందరి దృష్టి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల స్థానంపై నెలకొంది. రెండు ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు బీఎస్పీ మద్దతుతో బరిలో ఉన్న అభ్యర్థి మధ్యనే ప్రధానపోటీ నెలకొంది. ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్ మద్దతుతో పోటీలో ఉన్న మరో అభ్యర్థి కూడా వివిధ పార్టీల అభ్యర్థులతో సమానంగా పోటీపడుతున్నారట. తెలంగాణలో అధికార కాంగ్రెస్ ఈ ఎన్నికను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అదే సమయంలో బీజేపీ సైతం గెలుపే లక్ష్యంగా పనిచేసింది. ఆ పార్టీకి చెందిన నలుగు ఎంపీలు బీజేపీ అభ్యర్థి కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ తరపున ఏకంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికను ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందో అర్థం చేసుకోవచ్చు. విద్యావంతులైన పట్టభద్రులు ఈ ఎన్నికల్లో ఓటు వేయనున్న నేపథ్యంలో గెలుపు ఎవరిదనేది తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. రాజకీయ పార్టీల తరపున అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ ఓటర్లు తమకు ఇష్టమైన అభ్యర్థికి ఓటు వేసుకునే అవకాశం ఉంటుంది. మొదటిసారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ వాదాన్ని గట్టిగా వినిపిస్తుండటంతో ఓటర్లు ఎలాంటి తీర్పునిస్తారనేది ఆసక్తిగా మారింది.

ఒకచోట కాంగ్రెస్, మూడు చోట్ల బీజేపీ,

కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలకు సంబంధించి పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ రెండుచోట్ల బీజేపీ అభ్యర్థులు పోటీచేస్తుండగా, కాంగ్రెస్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో మాత్రమే పోటీచేస్తోంది. ఇక నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ స్థానంలో బీజేపీ అభ్యర్థి పోటీలో ఉండగా.. కాంగ్రెస్ అభ్యర్థిని పెట్టలేదు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయసంఘాల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. రాజకీయ ప్రాధాన్యతకంటే యూనియన్ల ప్రభావం ఎక్కువగా ఉండటంతో ఈ రెండుచోట్ల ఎవరు గెలుస్తారనే విషయానికి అంతగా ప్రాధాన్యత లేకుండా పోయింది. ఉపాధ్యాయసంఘాల నేతల్లో చీలిక రావడంతో ఎవరు ఎవరికి మద్దతు ఇస్తున్నారనే విషయంలో స్పష్టత లేకుండా పోయింది. ఇక ఎక్కువమంది ఓటర్లు ఉన్న పట్టభద్రుల స్థానంలో మాత్రం చతుర్ముఖ పోటీ నెలకొంది. బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి మధ్య నువ్వా-నేనా అన్నట్లు పోటీ ఉందనే ప్రచారం జరుగుతున్నప్పటికీ.. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ వైపు ఎక్కువ యువత ఆసక్తి చూపిస్తున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది.

50 మందికి పైగా:

పోటీలో 56మందికి అభ్యర్థులు ఉన్నప్పటికీ నలుగురు అభ్యర్థుల మధ్య ప్రధానపోటీ నెలకొంది. ఈ నలుగురు అభ్యర్థుల్లో ముగ్గురు విద్యారంగానికి సంబంధించిన వ్యక్తులు కాగా, బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి ప్రత్యక్షంగా విద్యారంగంతో సంబంధం లేదు. పోటీపరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థుల కోసం స్టడీ మెటీరియల్ తయారీలో నైపుణ్యం ఉన్న ప్రసన్న హరికృష్ణకు గ్రాడ్యుయేట్లలో మంచి పేరుందనే చర్చ జరుగుతోంది. దీంతో రెండు లేదా మూడో ప్రాధాన్యత ఓటుతో అయినా ప్రసన్న హరికృష్ణ గెలుస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. వాస్తవానికి కాంగ్రెస్ టికెట్ కోసం ప్రసన్న హరికృష్ణ చివరి వరకు ప్రయత్నించారు. కాంగ్రెస్ అధిష్టానం నరేందర్ రెడ్డి వైపు మొగ్గుచూపడంతో ఆయన బీఎస్పీ నుంచి పోటీలో ఉన్నారు. వాస్తవానికి ఎమ్మెల్సీగా పోటీచేయాలనే ఉద్దేశంతో ఏడాది నుంచే ప్రసన్న హరికృష్ణ నాలుగు జిల్లాల్లో గ్రాడ్యుయేట్లను కలవడం ద్వారా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. దీంతో ఇప్పటికే గ్రాడ్యుయేట్ ఓటర్లను ఆయన నేరుగా కలిసి ఓట్లను అభ్యర్థించారు. నలుగురు అభ్యర్థులతో పోలిస్తే ప్రసన్న హరికృష్ణ పేరు పట్టభద్రుల్లో గట్టిగా వినిపిస్తోందనే చర్చ జరుగుతోంది. అదే సమయంలో పార్టీ బలం అంజిరెడ్డి, నరేందర్ రెడ్డికి ప్లస్‌గా భావిస్తున్నారు. ప్రయివేట్ స్కూల్ అసోసియేషన్ మద్దతుతో పోటీలో ఉన్న శేఖర్ రావు సైతం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. దీంతో గెలుపుపై నలుగురు అభ్యర్థులు ఆశలు పెట్టుకున్నారు.

ఫలితం కోసం:

కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల స్థానం నుంచి ఎవరు గెలిచినా మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిచే అవకాశం లేదనేది సుస్పష్టం. నలుగురు అభ్యర్థుల మధ్య ప్రధానపోటీ నెలకొని ఉండటంతో మూడు లేదా నాలుగో ప్రాధాన్యత ఓటుతో మాత్రమే ఫలితం తేలే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సాధారణంగా ప్రధాన పార్టీల అభ్యర్థులైన అంజిరెడ్డి, నరేందర్ రెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన ఓటర్లు కచ్చితంగా రెండు లేదా మూడో ప్రాధాన్యత ఓటును ప్రసన్న హరికృష్ణకు వేసే అవకాశం ఉంటుంది. ప్రసన్న హరికృష్ణ గతంలో కాంగ్రెస్ సానుభూతిపరుడిగా ఉండటంతో కాంగ్రెస్‌కు తొలి ప్రాధాన్యత ఓటు వేసిన ఓటర్లు రెండో ప్రాధాన్యత ఓటును ప్రసన్న హరికృష్ణకు వేసే అవకాశం ఉంది. అదే సమయంలో అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన ఓటర్లు రెండో ప్రాధాన్యత ఓటును కాంగ్రెస్ కంటే ప్రసన్న హరికృష్ణకు వేయడానికి అవకాశాలు అధికంగా ఉన్నాయి. ప్రసన్న హరికృష్ణకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన అభ్యర్థులు రెండో ప్రధాన్యత ఓటును కచ్చితంగా నరేందర్ రెడ్డికి వేస్తారని చెప్పలేని పరిస్థితి. ఆ ఓటర్లు రెండుగా చీలి నరేందర్ రెడ్డి, అంజిరెడ్డికి వేసే అవకాశం ఉంది. దీంతో రెండు లేదా మూడో ప్రాధాన్యత ఓటుతో గెలుస్తాననే విశ్వాసాన్ని ప్రసన్న హరికృష్ణ వ్యక్తం చేస్తున్నారు. శేఖర్ రావు సైతం మొదటి ప్రాధాన్యత ఓట్లను అధికంగా పొందే అవకాశం ఉంటుంది. శేఖర్‌రావుకు ఓటు వేసిన ఓటర్లలో ఎక్కువమంది రెండో ప్రాధాన్యత ఓటును ప్రసన్న హరికృష్ణకు వేసే అవకాశం లేకపోలేదు. దీంతో తొలి ప్రాధాన్యత ఓట్లను ఎక్కువగా బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు సాధించినప్పటికీ రెండో ప్రాధాన్యత ఓటుతో ప్రసన్న హరికృష్ణ ప్రధాన పార్టీ అభ్యర్థులకు షాక్ ఇస్తారనే ప్రచారం జరుగుతోంది మార్చి3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితం వెల్లడిస్తారు.

## రీసాలా అబ్దుల్ల సూర్యమహల్ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి ...బద్దం సతీష్ గౌడ్





**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** గురువారంనాడు నూతనంగా బాధ్యతలు చేపట్టిన జీ ఎచ్ ఎమ్ సి సర్కిల్ 14 డిప్యూటీ కమీషనర్ శ్రీమతి. లావణ్య ని మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించి నియోజకవర్గం లోని పలు సమస్యలను వారి దృష్టికి తీసుకొని రావడం జరిగింది అని బద్దం సతీష్ గౌడ్ కన్వీనర్ గోషామహల్ నియోజకవర్గం డెవలప్మెంట్ ఫోరమ్ తెలుపుతూ సూర్యమహల్ అక్రమ నిర్మాణం మరియు రీసాలా అబ్దుల్ల ప్రాంతంలో జరుగుతున్న ఆక్రమ నిర్మాణం ల పైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఇఫతేఖర్. ఆరీఫ్ ఖాన్. చెతనే. అపు. నవీన్ పాల్గొన్నారు.

# అంతు పట్టని జగన్ స్ట్రాటజీ

విజయవాడ, ఫిబ్రవరి 27, అనర్హత భయమే వైసీపీని అసెంబ్లీకి తీసుకొచ్చిందా.. అందుకే ఒక్కరోజు సమావేశాలకు మాత్రమే పరిమితం అయ్యారా.. అదే నిజం అయితే మళ్లీ ప్రతిపక్ష హోదా నినాదం ఎందుకు.. అసెంబ్లీలో జగన్ ఎపిసోడ్‌పై జరుగుతున్న చర్చ ఏంటి?కూటమి అధికారంలోకి వచ్చాక.. ఎప్పుడూ లేనంత ఆసక్తి రేపాయ్ ఈసారి అసెంబ్లీ సమావేశాలు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తానని.. లేదంటే ప్రెస్ మీట్ పెట్టి ప్రశ్నిస్తూ ఉంటానని చెప్పిన జగన్.. బడ్జెట్ సమావేశాలకు హాజరు కావడమే దీనికి కారణం. సభకు వచ్చిన జగన్.. ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.. గవర్నర్ ప్రసంగం జరుగుతున్న సమయంలో ఆందోళనకు దిగారు.పోడియం ఎదుట.. ప్రతిపక్ష పార్టీ హోదా ఇవ్వాలని నినాదాలు చేశారు. కొద్దిసేపు నిరసనలు చేసిన తర్వాత.. ప్రభుత్వం తీరు, గవర్నర్ స్పీచ్?కు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేశారు. సభకు వచ్చినట్లే వచ్చిన జగన్.. 20 నిమిషాల్లోనే పార్టీ సభ్యులతో కలిసి వాకౌట్ చేయటం కొత్త చర్చకు కారణం అయింది. జగన్ అలా వచ్చి ఇలా వెళ్లడం ఇప్పుడు రాజకీయ రచ్చకు కారణం అవుతోంది. భయంతోనే జగన్ అసెంబ్లీకి వచ్చారంటూ అధికార పార్టీ నేతలు ఓ రేంజ్‌లో టార్గెట్ చేస్తున్నారు.నిజానికి అసెంబ్లీకి వైసీపీ హాజరుపై.. కొంతకాలంగా భారీ మాటల యుద్ధం జరుగుతోంది. స్పీకర్ చైర్‌లో డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు ఉండగా.. జగన్‌ను సభలో కూర్చోబెట్టాలని అధికార ఆశపడుతుంది అనడంలో ఎలాంటి అనుమానం లేదు. ఐతే తనకు ప్రతిపక్ష హోదా ఇస్తేగాని సభకు రానంటూ జగన్ డిమాండ్ చేస్తున్నారు.దీంతో అధికార పార్టీ సరికొత్త అస్త్రాన్ని తెరమీదకు తీసుకవచ్చింది. 60 రోజులు సభకు రాకపోతే.. చట్టప్రకారం ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తామని స్పీకర్ అయ్యన్నతో పాటు.. డిప్యూటీ స్పీకర్ రఘురామ  వార్నింగ్ ఇచ్చారు. 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు అనర్హత ప్రమాదం నుంచి బయటపడాలంటే.. సభకు వచ్చి తీరాల్సిందేనని తేల్చి చెప్పారు.దీంతో రాజకీయం రసవత్తరంగా కనిపించింది. ఇలాంటి పరిణామాల మధ్య జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎమ్మెల్యేలతో కలిసి అసెంబ్లీకి హాజరై.. ప్రతిపక్ష హోదా నినాదం వినిపించి వెళ్లిపోయారు. జగన్ తీరుపై ఇప్పుడు అధికార పార్టీ మాటల యుద్ధం మొదలుపెట్టింది. 60రోజుల పాటు అసెంబ్లీకి రాకపోతే సభ్యత్వం కోల్పోతామనే భయంతోనే.. జగన్‌తో పాటు వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వచ్చి సంతకాలు చేసి వెళ్లిపోయారంటూ టార్గెట్ చేస్తున్నారు.ప్రజాసమస్యల గురించి మాట్లాడకుండా ప్రతిపక్ష హోదా అడగడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఐదేళ్లలో ప్రతిపక్ష హోదా రాదని వైసీపీ నేతలు ఫిక్స్ అయితే బెటర్ అంటూ పవన్ కల్యాణ్ సెటైర్లు వేశారు. ఓవరాల్‌గా జగన్ రాక.. ఇప్పుడు ఏపీ రాజకీయాలను మరింత ఇంట్రెస్టింగ్‌గా మార్చింది. ఇక అసెంబ్లీ నుంచి వాకౌట్ చేసిన తర్వాత.. పార్టీ నేతలతో తాడేపల్లిలో భేటీ అయిన జగన్.. ప్రతిపక్ష హోదా ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి లేదని.. అసెంబ్లీకి వెళ్లడం కంటే.. జనాల్లోకి వెళ్లి పోరాడడం బెటర్ అని నేతలకు సూచించారు.అసెంబ్లీలో సంతకాలు చేసి.. అనర్హత పడకుండా వైసీపీ నేతలు జాగ్రత్త పడ్డారని.. ఇదంతా భయమే అని అధికార పార్టీ నేతలు వైసీపీ టార్గెట్‌గా విమర్శలు గుప్పిస్తున్నారు. ఆ భయంతోనే ఒక్కరోజు సమావేశాలకు మాత్రమే పరిమితం అయ్యారని.. ఇకపై హాజరుకానని చెప్పేది అందుకే అంటున్నారు.ఏమైనా ఏపీ అసెంబ్లీ రూల్స్ చుట్టూ తిరిగిందీ రెండు రోజులు. 60రోజులు వరుసగా హాజరుకాకపోతే రూల్స్ ప్రకారం సభ్యత్వం రద్దవుతుందని వైసీపీని అధికార పార్టీ సభకు రప్పిస్తే.. ఒక్కరోజు అలా వచ్చి సంతకాలు చేసి.. ఇక రామని చెప్పి అదే రూల్స్‌ను ఆయుధంగా వాడుకుంది వైసీపీ అనే గుసగుసలు వినిపిస్తున్నాయ్. సభకు వచ్చినట్లే వచ్చి.. వాకౌట్ చేసి జగన్ తన స్ట్రాటజీ ఏంటూ ప్రూవ్ చేసుకున్నారన్నది మరికొందరి అభిప్రాయం. అసెంబ్లీ సమావేశాలు మరీ ఇంత ఆసక్తిగా ఉంటాయని అనుకోలేదంటూ చర్చ మొదలుపెట్టారు.. ఈ వ్యవహారం అంతా చూసినవాళ్లు.

# ఐదు జిల్లాల అభివృద్ధి పరుగులు

ఏలూరు, గుంటూరు, ఫిబ్రవరి 27, అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి మరో కీలక అప్‌డేట్ వచ్చింది. అమరావతి చుట్టుపక్కల 5 జిల్లాల్లో ఓఆర్ఆర్‌ను నిర్మించనున్నారు. దీని మొత్తం పొడవు 189.9 కిలోమీటర్లు ఉండనుంది. కోల్‌కతా- చెన్నై జాతీయ రహదారి నుంచి ఓఆర్ఆర్‌కి దక్షిణం, తూర్పు దిశల మధ్యలో రెండు అనుసంధాన రహదారులను నిర్మించనున్నారు. దీనికి సంబంధించిన 8 ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి..అమరావతి ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి 189.9 కిలోమీటర్లకు ఇటీవల ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ ఆమోదం తెలిపింది. విజయవాడ తూర్పు బైపాస్ అవసరం లేదని తేల్చేసింది. దానికి ప్రత్యామ్నాయంగా రెండు లింక్ రోడ్ల నిర్మాణానికి అవకాశం కల్పించింది.హైదరాబాద్‌లో గచ్చిబౌలి వైపు నుంచి ఓఆర్ఆర్‌కి అనుసంధానం ఉన్నట్లే.. చెన్నై- కోల్‌కతా జాతీయ రహదారిలో విజయవాడ బైపాస్ మొదలయ్యే కాజా నుంచి తెనాలి సమీపంలోని నందివెలుగు వరకు 17 కి.మీ మేర ఆరు వరుసల అనుసంధాన రహదారిని నిర్మించనున్నారు.దీని కోసం మూడు ఎలైన్‌మెంట్లను ఎన్‌హెచ్ఏఐ సిద్ధం చేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది. గుంటూరు బైపాస్‌లో బుడంపాడు నుంచి నారాకోడూరు వద్ద ఓఆర్ఆర్ వరకు నాలుగు వరుసలుగా రహదారిని విస్తరిస్తరించనున్నారు. దీనికి సంబంధించి మూడు ఎలైన్‌మెంట్లను సిద్ధం చేశారు.ఔటర్ రింగ్ రోడ్డు 5 జిల్లాల పరిధిలో 3 మండలాల్లోని 121 గ్రామాల మీదుగా వెళ్లనుంది. కృష్ణా జిల్లాలో.. బాపులపాడు మండలంలోని బండారుగూడెం, అంపాపురం, గన్నవరం మండలంలోని సగ్గురు ఆమని, బల్లిపర్రు, బుతుమిల్లిపాడు, ఉంగుటూరు మండలంలోని పెద్దఅవుటపల్లి, ఆత్కూరు, పొట్టిపాడు, తేలప్రోలు, వెలినూతల, వెల్దిపాడు, తరిగొప్పుల, వేంపాడు, బొకినాల, మానికొండ, కంకిపాడు మండలంలోని మారేడుమాక, కోలవెన్ను, ప్రొద్దుటూరు, కొణతనపాడు, దావులూరు, చలివేంద్రపాలెం, నెప్పల్లె, కుందేరు, తోట్లవల్లూరు మండలంలోని రొయ్యూరు, చినపులిపాక, బొడ్డపాడు, నార్త్ వల్లూరు, సౌత్ వల్లూరు గుండా ఓఆర్ఆర్ వెళ్లనుంది..ఎన్టీఆర్ జిల్లాలో.. కంచికచర్ల మండలంలోని కంచికచర్ల, పెరెకలపాడు, గొట్టుముక్కల, మున్నలూరు, మొగులూరు, కునికినపాడు, వీరులపాడు మండలంలోని పొన్నవరం, జగన్నాథపురం, జుజ్జూరు, చెన్నారావుపాలెం, తిమ్మాపురం, గూడెం మాధవరం, అల్లూరు, నరసింహారావుపాలెం, జి.కొండూరు మండలంలోని జి.కొండూరు, కుంటముక్కల, దుగ్గిరాలపాడు, పెట్రంపాడు, గంగినేనిపాలెం, నందిగామ, కోడూరు, మైలవరం మండలంలోని మైలవరం, పొందుగుల, గణపవరం మీదుగా రింగ్ రోడ్డును నిర్మించనున్నారు.ఏలూరు జిల్లాలో.. ఆగిరిపల్లి మండలంలోని బొద్దనపల్లె, గరికపాటివారి కండ్రిక, పిన్నమరెడ్డిపల్లి, నుగొండపల్లి, ఆగిరిపల్లి, చొప్పరమెట్ల, నరసింగపాలెం, సగ్గూరు, కృష్ణవరం, సురవరం, కల్లటూరు మీదుగా ఓఆర్ఆర్ నిర్మాణం జరగనుంది..గుంటూరు జిల్లాలో.. మంగళగిరి మండలంలోని కాజా, చినకాకాని, తాడికొండ మండలంలోని పాములపాడు, రావెల, మేడికొండూరు మండలంలోని సిరిపురం, వరగాని, మందపాడు, మంగళగిరిపాడు, డోకిపర్రు, విశదల, పేరేచర్ల, వెలవర్తిపాడు, మేడికొండూరు, పెదకాకాని మండలంలోని నంబూరు, దేవరాయబొట్లపాలెం, అనుమర్లపూడి, దుగ్గిరాల మండలంలోని చిలువూరు, కంఠంరాజు కొండూరు, ఈమని, చింతలపూడి, పెనుమూలి, కొల్లిపర మండలంలోని వల్లభాపురం, మున్నంగి, దంతలూరు, కుంచవరం, అత్తోట, తెనాలి మండలంలోని కొలకలూరు, నందివెలుగు, గుడివాడ, అంగలకుదురు, కఠేవరం, సంగం జాగర్లమూడి, చేబ్రోలు మండలంలోని గొడవర్రు, నారాకోడూరు, వేజెండ్ల, సుద్దపల్లి, శేకూరు, వట్టిచెరుకూరు మండలంలోని కొర్నెపాడు, అనంతవరప్పాడు, చమళ్లమూడి, కుర్నూతల, గుంటూరు తూర్పు మండలంలోని ఏటుకూరు, గుంటూరు, బుడంపాడు, గుంటూరు పశ్చిమ మండలంలోని పొత్తూరు, అంకిరెడ్డిపాలెం మీదుగా ఓఆర్ఆర్ వెళ్లనుంది..ఇక పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని లింగాపురం, ధరణికోట, దిడుగు, నెమలికల్లు, పెదకూరపాడు మండలంలోని ముస్సాపురం, పాటిబండ్ల, జలాల్‌పురం, కంభంపాడు, తాళ్లూరు, లింగంగుంట్ల, కాశిపాడు గ్రామాల మీదుగా అమరావతి ఔటర్ రింగ్ రోడ్డును నిర్మించనున్నారు. దీంతో ఆయా గ్రామాల్లో భూముల ధరలు భారీగా పెరుగుతాయని రియల్టర్లు చెబుతున్నారు.

## పవన్ వ్యాఖ్యలతో పార్టీ కేడర్ లో అసహనం

కాకినాడ, ఫిబ్రవరి 27, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా మారిపోయారంటున్నారు. ప్రశ్నించడం మానేసి ఫక్తు రాజకీయ నేత అవతారమెత్తారన్నది ఆ పార్టీనేతలతో పాటు సొంత సామాజికవర్గం నుంచి వినిపిస్తున్న మాటలు. గతంలో పదేళ్ల పాటు ప్రశ్నిస్తూ, ప్రభుత్వాన్ని ఎదరిస్తూ పాలిటిక్స్ లోనూ పవర్ స్టార్ గా చెలామణి అయిన పవన్ కల్యాణ్ గొంతు గత తొమ్మిది నెలల నుంచి పెగలకపోవడంపై సొంత పార్టీ క్యాడర్ అసహనం వ్యక్తంచేస్తుంది. ఎవరైనా పవన్ కల్యాణ్ ను ముఖ్యమంత్రిగా చూడాలనుకున్నారు. లక్షలాది మంది ఆయన అభిమానులతో పాటు, కాపు సామాజికవర్గం కూడా పవన్ వల్లనే తొలిసారి తమకు ముఖ్యమంత్రి పదవి దక్కుతుందని ఆశించారు. కానీ పవన్ వ్యాఖ్యలు చూస్తుంటే అది నిజమయ్యేటట్లు కనిపించడం లేదంటున్నారు. మొన్న పదేళ్లు చంద్రబాబు ముఖ్యమంత్రి గా కొనసాగాలని ఆకాంక్షించిన పవన్ కల్యాణ్ తాజాగా మరో ఐదేళ్లు పెంచి పదిహేనేళ్ల వరకూ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటుందని చెప్పారు. ఎన్ని లొసుగులు ఉన్నప్పటికీ తాము కలసే ఉంటామని చెప్పారు. జగన్ పై విమర్శలు చేసిన పవన్ కల్యాణ్ చంద్రబాబు పరిపాలన దక్షతను మరోసారి ప్రశంసించారు. గ్రూప్ 2 అభ్యర్థులకు జరిగిన అన్యాయం విషయంలో కానీ, మిర్చి రైతులకు సరైన గిట్టుబాటు ధరలు లేక ఆందోళన చెందుతున్నప్పటికీ ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా వదిలేయడాన్ని వేరేరకంగా అభిమానులు చూస్తున్నారు.పదేళ్లు తాము చూసిన పవన్ కల్యాణ్ వేరు. నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత చూస్తున్న ఆయన వేరు అన్నట్లుగా ఉందని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ప్రభుత్వం ఎన్ని తప్పులు చేస్తున్నా ప్రశ్నించకుండా ప్రశంసించడమేంటని జనసేన నేతలే అంటున్నారు. జగన్ ను ప్రజలు ఛీ కొట్టారు. ఆయనను అధికారానికి దూరంగా ఉంచారు. అలాంటి జగన్ ను విమర్శించి ఏమాత్రం ప్రయోజనం లేదు. అదే సమయంలో ప్రజాసమస్యలపై నిలదీసే తత్వాన్ని పవన్ కల్యాణ్ పూర్తిగా కోల్పోయారంటూ జనసేన పార్టీ నేతలే అభిప్రాయపడుతున్నారు. సనాతన ధర్మమంటూ తిరిగితే సరిపోతుందా? ప్రజా సమస్యలను పట్టించుకోవాల్సిన పనిలేదా? అని ఎదురు ప్రశ్నలు పవన్ కు ఎదురవుతున్నాయి.కూటమి ధర్మం కాబట్టి పవన్ కల్యాణ్ టీడీపీని ప్రశ్నించలేకపోవచ్చు. కానీ అదే సమయంలో ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఆయన ప్రయత్నించడం ఎంత మాత్రం తప్పు కాదు. మిర్చి రైతుల ఆందోళన జరుగుతున్నప్పుడు మిర్చి యార్డుకు వెళ్లవచ్చు.

అలాగే కొన్నినిర్ణయాలు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్నా, దానిని వెనకేసుకు రావడం ఏమాత్రం బాగాలేదని సొంత పార్టీ క్యాడర్ అంటుంది. ఇప్పటి వరకూ పవన్ కల్యాణ్ అధికారంలో లేరు కాబట్టి ఆయన ఏం మాట్లాడినా చెల్లింది. అధికారంలో లేనప్పుడు సుగాలి ప్రీతి హత్య వ్యవహారాన్ని పదే పదే ప్రస్తావించిన పవన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు అడగటం లేదని కూడా అంటున్నారు. అందుకే పవన్ కల్యాణ్ క్రమంగా పొలిటికల్ పరంగా ఇమేజ్ కోల్పోతున్నట్లే కనపడుతుంది. ఆయనలో ప్రశ్నించే తత్వం కనుమరుగై ప్రశంసించడమే పనిగా పెట్టుకోవడాన్ని కొందరు తప్పుపడుతున్నారు.

## అధికారుల నిర్లక్ష్యం వల్ల బలివే గ్రామంలో మరో వ్యక్తి మృతి

ఏలూరు జిల్లా ముసునూరు మండలం బలివే గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి స్నాన ఘట్టం దగ్గర నిన్న ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. 24 గంటలు గడవకముందేఈరోజు మరోవ్యక్తి ముసునూరు మండలం అక్కిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన హెచ్ రాంబాబు (28) స్నానానికి దిగి నీటిలో మునిగి మృతి చెందాడు. మృతునికి భార్య ఒక పాప ఉన్నారు. ఇప్పటికీ హెచ్చరిక బోర్డులు గాని ఫ్లెక్సీలు గాని అధికారులు పెట్టలేదు.

# న్యాయ నిపుణులతో కూడిన మరో కమిటీ ఏర్పాటు చేయాలి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**తెలంగాణలో వివిధ ప్రాజెక్టులపై సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించిన వివాదాలను పరిష్కరించాలని ఎమ్మార్ ప్రాపర్టీస్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. దుబాయ్‌కి చెందిన ఎమ్మార్ ప్రాపర్టీస్ ప్రతినిధులు సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి , పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో సమావేశమై వివిధ ప్రాజెక్టులపై నెలకొన్న వివాదాలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

2001 లో ఉమ్మడి రాష్ట్రంలో దుబాయ్‌కి చెందిన ఎమ్మార్ ప్రాపర్టీస్ హైదరాబాద్‌లో కన్వెన్షన్ సెంటర్, హోటల్, గోల్ఫ్ కోర్సు, విల్లాల నిర్మాణం తదితర ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు అప్పటి ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుంది. ఆనాటి ఏపీఐఐసీతో ఆ సంస్థ చేసుకున్న ఒప్పందాల్లో అక్రమాలు జరిగాయని అప్పట్లో సీబీఐ, ఈడీ కేసులు నమోదయ్యాయి. ఏజెన్సీల దర్యాప్తులు, కోర్టుల్లో విచారణలు కొనసాగుతున్నాయి.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2015 అక్టోబర్‌లో అప్పటి ప్రభుత్వం ఎమ్మార్ సంస్థకు సంబంధించిన ప్రాజెక్టుల వివాదాల పరిష్కారానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సారథ్యంలో అయిదుగురు కార్యదర్శుల స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. మరోవైపు కేంద్ర విదేశాంగ శాఖ, సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా కూడా ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు.

ఎమ్మార్ ప్రతినిధులతో జరిగిన తాజా చర్చల సందర్భంగా ఈ వివరాలన్నింటినీ అధికారులు ముఖ్యమంత్రి కి నివేదించారు. వివిధ దర్యాప్తు ఏజెన్సీల కేసులు, ఛార్జీషీట్లు, న్యాయపరమైన అంశాలతో ముడిపడి ఉన్నందున ఎమ్మార్ ఒప్పందాల డాక్యుమెంట్లు, కోర్టు కేసుల వివరాలతో పాటు కేంద్ర ప్రభుత్వ సూచనలన్నీ క్షుణ్ణంగా పరిశీలించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవహారాన్ని పరిష్కరించేందుకు 2015 లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఆనాటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి అదనంగా న్యాయ నిపుణులతో కూడిన మరో కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి  సూచించారు.న్యాయ వివాదాలను అధ్యయనం చేయడానికి, సామరస్య పూర్వక పరిష్కారం చేసుకోవడానికి యూఏఈ ప్రభుత్వ ఆమోదంతో ఒక లీగల్ ఏజెన్సీని ఏర్పాటు చేస్తామని సంస్థ ప్రతినిధులు చేసిన ప్రతిపాదనను ముఖ్యమంత్రి  అమోదించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే కమిటీ ఆ ప్రతినిధులతో సంప్రదింపులు జరిపి తదుపరి సూచనలు, సలహాలు అందిస్తుందని చెప్పారు. ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ అలీ రషీద్ అలబ్బర్  నేతృత్వంలో భారత్‌లో యూఏఈ మాజీ రాయబారి డాక్టర్ అహ్మద్ అల్ బన్నా , ఎమ్మార్ గ్రూప్ సీఈవో అమిత్ జైన్ , ఆ కంపెనీ ఇంటర్నేషనల్ అఫైర్స్ హెడ్ ముస్తఫా అక్రమ్  ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి తో జరిగిన సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి , అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి , పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ , ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆరు నెలల్లోనే ఫోరెన్సిక్ ల్యాబ్ పనులు 90 శాతం పూర్తి

గుంటూరు, ఫిబ్రవరి 27,రాజధాని అమరావతి నిర్మాణానికి ఏపీ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. అమరావతికి కేంద్రం నుంచి సహకారం కూడా అందుతూ ఉండటంతో నిర్మాణ పనుల్లో వేగం పెరిగింది. అమరావతిలో వివిధ మౌలిక వసతుల నిర్మాణం కోసం ఇప్పటికే టెండర్లు కూడా ఆహ్వానించారు. త్వరలోనే వీటిని ఖరారు చేసి.. మార్చి 15 నుంచి పనులు ప్రారంభించనున్నారు. మరోవైపు అమరావతిలో మరో ప్రతిష్టా?త్మక నిర్మాణం వేగంగా రూపుదిద్దుకుంటోంది. అమరావతిలో ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఫోరెన్సిక్ ల్యాబ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని హోం మంత్రి వంగలపూడి అనిత ఎక్స్వేదికగా వెల్లడించారు.హోంమంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం.. ఏపీ ఫోరెన్సిక్ ల్యాబ్ డైరెక్టర్ జి.పాలరాజు.. వంగలపూడి అనితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమరావతిలోని తుళ్లూరులో ఐదు ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ కార్యాలయం నిర్మాణ పనుల పురోగతిని హోం మంత్రికి వివరించారు. ఆరు నెలల్లోనే ఫోరెన్సిక్ ల్యా?బ్ పనులు 90 శాతం పూర్తయ్యాయని.. ప్రయోగశాల పనులూ చురుగ్గా జరుగుతున్నాయని వివరించారు. ఈ విషయాన్ని హోం మంత్రి అనిత ఎక్స్ వేదికగా వెల్లడించారు. నేరస్థులను పట్టుకోవడంతో పాటుగా నేర నిరూపణలో శాస్త్రీయ ఆధారాల విశ్లేషణకు ఫోరెన్సిక్ ల్యాబ్ అనేది చాలా అవసరం. ఈ నేపథ్యంలోనే అమరావతిలో అంతర్జాతీయ స్థాయి ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ నిర్మాణం ప్రారంభించారు. 2017 డిసెంబర్‌లో తుళ్లూరులో అప్పటి టీడీపీ ప్రభుత్వం హయాంలో దీనికి శంకుస్థాపన చేశారు. రూ.400 కోట్ల అంచనాతో ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. అయితే 2019 ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించడంతో అమరావతి ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ నిర్మాణం ఆగిపోయింది.2024 ఎన్నికల్లో విజయం అనంతరం టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ పనులను మళ్లీ ప్రారంభించారు. మొత్తం మూడు బ్లాక్‌లలో ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ నిర్మాణం జరుగుతోంది. ప్రస్తుతం బ్లాక్ 1 నిర్మాణం పూర్తి కావొచ్చింది. రెండో బ్లాక్‌కు సంబంధించిన పిల్లర్ల పనులు జరుగుతున్నాయి. ఈ ఫోరెన్సిక్ ల్యాబొరేటరీలో డీఎన్ఏ, నార్కోటిక్స్, బయోమెట్రిక్స్, సైబర్, బాలిస్టిక్స్, ఫోరెన్సిక్ అకౌంటింగ్‌కు సంబంధించిన ఎక్స్‌లెన్స్ కేంద్రాలు, ట్రైనింగ్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

## సేనాని ఈజ్ బ్యాక్

అమరావతి పవన్‌తో పెట్టుకుంటే ఏమవుతుందో.. పవన్ రంగంలోకి దిగితే ఎలా ఉంటుందో చెప్పడానికి.. అసెంబ్లీ సాక్ష్యంగా మారింది. ఒక్కో మాట.. ఒక్కో తూటాలా వినిపించింది.

స్వరం మారేదే లేదు.. స్టాండ్‌లో మార్పు లేదు అన్నట్లుగా ఫ్యాన్ పార్టీని చెడుగుడు ఆడుకున్నారు పవన్. పొత్తుల నుంచి అసెంబ్లీలో వైసీపీ ఎత్తుల వరకు.. కొన్నింటికి క్లారిటీ, ఇంకొన్నింటికి తన మార్క్ వార్నింగ్ ఇచ్చారు. సేనాని ఈజ్ బ్యాక్ అనిపించారు.వైసీపీ, పవన్ యుద్ధం.. ఎప్పటికీ చల్లారనిది! అదే అనిపించింది అసెంబ్లీ సమావేశాల్లో డిప్యూటీ సీఎం మాటలు వింటే. నిజానికి ఎన్నికల ముందు ఫ్యాన్ పార్టీని పవన్.. అంశాలవారీగా చీల్చి చెండాడారు. డిప్యూటీ సీఎం అయ్యాక.. పాలనపై మీదే ఫోకస్ పెట్టి తన పని తాను చేసుకోపోతున్నారు. ఐతే వైసీపీ నుంచి మాత్రం విమర్శలు ఆగలేదు.కూటమిలో లుకలుకలు స్టార్ట్ అయ్యాయని.. పవన్ దూరం జరుగుతున్నారంటూ సోషల్‌మీడియా వేదికగా వైసీపీ ప్రచారం మొదలుపెట్టింది.

ఐతే వాటిపై ఇన్నాళ్లు మౌనంగా ఉన్న పవన్.. అసెంబ్లీ సాక్షిగా విరుచుకుపడ్డారు. పాత పవన్‌ను గుర్తు చేశారు. అదే ఫైర్.. అదే దూకుడు.. తగ్గేదే లే, తగ్గింది లే అన్నట్లుగా పవన్ మాటలు వినిపించాయ్.అసెంబ్లీ సమావేశాల మొదటిరోజు 20 నిమిషాలు మాత్రమే సభకు హాజరైన వైసీపీ ఎమ్మెల్యేలు.. గందరగోళం క్రియేట్ చేశారు. స్పీకర్ పోడియం ఎదుట నిరసన తెలపడంతో పాటు.. గవర్నర్ ప్రసంగాన్ని అడ్డగించే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత సభ నుంచి వాకౌట్ చేశారు. సభలో జగన్ తీరుపై.. పవన్ తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు.

ప్రతిపక్ష హోదా రాదని ఫిక్స్ అవ్వాలంటూ చురకలు అంటించారు. దీనిపై వైసీపీ రియాక్ట్ అవగా.. శాసనసభ వేదికగా పవన్ ఫైర్ అయ్యారు. వైసీపీ సభ్యుల తీరు చూస్తే టెర్రరిజం గుర్తుకు వచ్చిందంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పేరెత్తి చెప్పకపోయినా.. వైసీపీ ప్రతీ మాటకు కౌంటర్ ఇచ్చారు. పవన్ మాటలు.. ఫ్యాన్ పార్టీకి తగలాల్సినచోట తగినట్లు అనిపించాయ్.వైసీపీ చేసిన రచ్చకు తాను క్షమాపణ చెప్తున్నానంటూ.. ఫ్యాన్ పార్టీని దిమ్మతిరిగే షాక్ ఇచ్చారు పవన్. ఇది రాజకీయంగా జనసేనకు కలిసివచ్చే అవకాశాలు లేకపోలేదు. కూటమి విషయంలో స్ట్రాంగ్ స్టేట్‌మెంట్ ఇచ్చారు.

పదేళ్లు కూటమిగానే ఉంటాం.. అధికారం తమదే అన్న పవన్ ఇప్పుడు మరో ఐదేళ్లు పెంచారు. కూటమి ప్రభుత్వం 15ఏళ్లు కొనసాగుతుందని చెప్పారు. ఎవరెవరో ఏదేదో మాట్లాడుతున్నారని.. ఏదీ పట్టించుకోమని అన్నారు. కూటమిలో లుకలుకలు అంటూ వైసీపీ చేస్తున్న ప్రచారానికి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఎన్ని కష్టాలు వచ్చినా.. కలిసే ఉంటామని కూటమిని నిలబెడతామని హామీ ఇచ్చారు.వైసీపీ విషయంలో ఎప్పటికీ తగ్గేదే లే అన్నట్లు పవన్ మాటలు వినిపించాయ్.

ఎన్నికల ప్రచారంలో వైసీపీని నిలదీసిన పవన్.. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కూడా అదే కంటిన్యూ చేస్తున్నారు. ప్రజావేదికల కూల్చివేతల నుంచి.. అమరావతి రైతులపై దాడు, చంద్రబాబు జైలు, కల్తీ లడ్డూ వరకు ప్రతీ విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఫ్యాన్ పార్టీని ఓ ఆట ఆడుకున్నారు పవన్ కల్యాణ్.వైసీపీ విషయంలో ఏ విషయం మర్చిపోయేది లేదని.. అన్నింటినీ నిలదీస్తాం, కడిగేస్తాం అన్నట్లుగా కనిపిస్తున్నారు. రాజకీయ వైరం మాత్రమే కాదు.. అంతకుమించి అన్నట్లుగా వైసీపీ మీద పవన్ యుద్ధం చేస్తున్నారా అనిపిస్తోంది కొన్నిసార్లు ! చంద్రబాబు అయినా వైసీపీ విషయంలో అంతో ఇంతో మౌనం వహిస్తున్నారేమో కానీ.. పవన్ మాత్రం అలా కనిపించడం లేదు.

## ప్రభల వివాదంలో పోలీసుల లాఠీ ఛార్జ్

విజయవాడ యనమలకుదురులో రెండు ప్రభల మధ్య వివాదం చేలరేగింది. పరస్పరం వాగ్వాదం తో పోలీసులు రంగంలోకి దిగారు ఒక వర్గం పై మాత్రమే లాఠీలు ఝుళిపించారని మరో వర్గం ఆరోపించింది. పోలీసుల లాఠీ చార్జ్ లో పలువురికి గాయాలు అయ్యాయి. వివాదాన్ని పరిష్కరించకుండా .. పోలీసులే తమను కొట్టారని బాధితుల ఆవేదన వ్యక్తం చేసారు.

# రోజులు వేడుకలు 66 కోట్ల పుణ్యస్నానాలు



భారత ఆధ్యాత్మిక ప్రగతికి నిదర్శనమైన కుంభమేళకు దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి కోట్ల మంది భక్తులు పోటెత్తారు. ప్రయాగ్‌రాజ్‌లోని గంగా, యమునా, సరస్వతి నదుల పవిత్ర త్రివేణి సంగమంలో 45 రోజుల పాటు సాగిన వేడుకలు.. ఆద్యంతం ఆధ్యాత్మికత, భక్తిపారవశ్యంతో నిండిపోయాయి. కనీవిని ఎరుగని రీతిలో నిర్వహించిన 'మహా కుంభమేళా' పరిసమాప్తం అయ్యింది. 144 ఏళ్లకోసారి వచ్చే ఈ విశిష్ట కుంభమేళా జనవరి 13న ఆరంభమైంది. ప్రపంచంలోనే అతిపెద్ద జన జాతరగా భావిస్తున్న ఈ మహా స్నానఘట్టం మహా శివరాత్రితో ముగిసిపోయింది. చివరి రోజున అమృత స్నానం ఆచరించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు. ఉదయం 5.30 గంటల నుంచే స్నాన ఘాట్టాలు భక్తులతో కిక్కిరిసిపోయారు. చివరి రోజున సుమారు 1.5 కోట్లకు పైగా భక్తులు అమృతస్నానం ఆచరించారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. దీంతో, మహా కుంభమేళా స్నానాలు ఆచరించిన మొత్తం భక్తుల సంఖ్య 66 కోట్లు దాటినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

భక్తుల సంఖ్యలో అనుకున్న స్థాయికి మించి పెరుగుదల నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. చైనా, భారత్ మినహా ఇతర అన్ని దేశాల జనాభా కంటే ఎక్కువ సంఖ్యలో భక్తులు స్నానమాచరించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు చెందిన భక్తులతో పాటు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలకు చెందిన వారు కూడా ఈ మహా క్రతువులో పాల్గొన్నారు. ముగింపు సందర్భంగా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ 'ఎయిర్‌షో' నిర్వహించింది. మహా కుంభమేళా క్షేత్ర గగనతలంలో ఈ ప్రత్యేక ఎయిర్‌షో ఆకట్టుకుంది. చివరి రోజున ఎలాంటి అవాంఛనీయమైన ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేశారు. అదనపు బలగాలను మోహరించారు.

మహా కుంభమేళా-2025లో ఎంతో మంది సామాన్య వ్యక్తులు సెలబ్రిటీలుగా మారారు. వారిలో ప్రముఖులైన వారిలో మధ్యప్రదేశ్‌కు చెందిన 16 ఏళ్ల మోనాలీసా మొదటి స్థానంలో ఉంటారు. ఈమె పూసలు విక్రయించే ఆవిడ కాగా.. రాత్రికి రాత్రే సెలబ్రిటీగా మారిపోయింది. సోషల్ మీడియాలో ఆమె వీడియోలు ఇంకా వైరల్ అవుతూనే ఉన్నాయంటే ఆమెకు ఎంత క్రేజ్ వచ్చిందో అర్థం చేసుకోవచ్చు. కుంభమేళా ప్రాంగణంలో జనాలంతా ఆమెతో ఫోటోలు తీసుకునేందుకు పోటీ పడ్డారు. అదృష్టం కొద్దీ మోనాలీసాను సినిమా ఛాన్స్ వరించింది. ఆ తర్వాత.. 'ఐఐటీ బాబా' గుర్తింపు తెచ్చుకున్న అభయ్ సింగ్ అనే బాబా కూడా ఫేమస్ అయ్యాడు. ఆయన ఐఐటీ బాంబే ఏరోస్పేస్ ఇంజనీరింగ్ చదివారు. ఆ తర్వాత బాబాగా మారిపోయారు. అందుకే, ఆయనకు ఐఐటీ బాబా అని పిలిచారు.

మహా కుంభమేళాలో అమృత స్నానమైన 'మౌని అమావాస్య' సందర్భంగా జనవరి 29న ఘోర విషాదం చోటుచేసుకొంది. ఎముకలు కొరికే చలిని సైతం లెక్కచేయండా రాత్రి సమయంలో భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. రద్దీ నియంత్రణలో వైఫల్యం కారణంగా తొక్కిసలాట జరిగి ఏకంగా 30 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. రాత్రి 1.30గంటల సమయంలో ఈ విషాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనపై ప్రధాని మోదీ, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ తొక్కిసలాట ఘటన తీవ్ర విషాదాన్ని నింపినప్పటికీ ప్రయాగ్‌రాజ్‌కు భక్తుల సంఖ్య ఏమాత్రం తగ్గలేదు. మరోవైపు, మహా కుంభమేళాకు తరలి వెళ్లే భక్తుల రద్దీ కారణంగా ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో కూడా తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఏకంగా 18 మంది చనిపోయారు. మహా కుంభమేళాలో మొత్తం మూడు సార్లు అగ్నిప్రమాదాలు సంభవించాయి.

కుంభమేళా-2025లో పేద వర్గాల నుంచి రాజకీయ, సినీ, వ్యాపార, ఇతర రంగాలకు చెందిన ఎంతోమంది ప్రముఖులు పాల్గొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కట్టుదిట్టమైన భద్రత నడుమ మహా కుంభమేళా స్నానం ఆచరించారు. క్షణం తీరిక లేకుండా గడిపే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫిబ్రవరి 5న ప్రయాగ్‌రాజ్ వెళ్లి త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం చేశారు. కోట్లాది మంది భక్తుల మాదిరిగానే తాను కూడా దైవాశీర్వాదం పొందానని మోదీ వ్యాఖ్యానించారు. ప్రపంచ కుభేరుల్లో ఒకరైన రిలయన్స్ అధినేత ముకేష్ అంబానీ, తన కుటుంబ సభ్యులతో కలిసి మహా కుంభమేళాలో స్నానమాచరించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ పాలి రాష్ట్రాల సీఎంలు, బీజేపీతో పాటు ఇతర రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో మహా కుంభమేళాలో పాల్గొన్నారు.

# నేను అరెస్ట్ కాలేదు: పైలెట్ రోహిత్ రెడ్డి

**ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ తనను దుబాయిలో అరెస్ట్ చేశారని ప్రచారం జరుగుతోందని, అందులో ఏ మాత్రం వాస్తవం లేదని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఓ వీడియో విడుదల చేశారు. 'నేను, నా ఇంట్లో హైదారాబాద్ మణికొండలో ఉన్నాను. తప్పుడు ప్రచారం నమ్మకండి. ప్రజలందరికీ శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు. నా తాండూర్ ప్రజలకు శివరాత్రి పండుగ శుభాకాంక్షలు' అని రోహిత్ రెడ్డి ఓ వీడియో విడుదల చేశారు....

## ఏటీఎం కార్డుల తరహాలో రేషన్ కార్డులు

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 27,** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు సిద్ధమైంది. కొత్త రేషన్ కార్డుల కోసం మీసేవ కేంద్రాల ద్వారా 1.50 లక్షల అప్లికేషన్లు వచ్చాయని సివిల్ సప్లయ్స్ అధికారులు వెల్లడించారు. కులగణన సర్వే, గతంలో వచ్చిన అప్లికేషన్లు అన్నీ కలిపి ఈ సంఖ్య 10 లక్షలకు చేరినట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యుల మార్పుల కోసం 20 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయని సమాచారం. మార్చి 1న లక్ష కొత్త కార్డులు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న ఉమ్మడి జిల్లాలను మినహాయించి రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే కొత్త రేషన్ కార్డులు గతంలో మాదిరి కాకుండా.. స్మార్ట్ కార్డుల రూపంలో ఇవ్వాలని భావిస్తోంది. ఏటీఎం కార్డు తరహాలో ప్రత్యేక చిప్, యూనిక్ నెంబర్‌తో కార్డులు మంజూరు చేసేందుకు నిర్ణయం తీసుకుంది. కార్డుల తయారీ కోసం షార్ట్ టెండర్ పిలిచే పనిలో సివిల్ సప్లయ్ అధికారులు నిమగ్నమయ్యారు. కార్డు నమూనా అప్రూవల్కోసం ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి వద్దకు ఫైల్ పంపినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి నుంచి గ్రీన్సిగ్నల్రాగానే కార్డుల ప్రింటింగ్ ప్రక్రియను మె?దలుపెట్టనున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 90 లక్షలకు పైగా పాత రేషన్ కార్డు లబ్ధిదారులు ఉండగా.. వారితో పాటుగా కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను గుర్తించి కార్డులు ఇవ్వనున్నారు. పాతవి, కొత్తవి అన్నీ కూడా స్మార్ట్ చిప్‌తో కూడిన కార్డులు ఇవ్వాలని భావిస్తోంది. ఈ స్మార్ట్ రేషన్ కార్డుపై ఎవరి ఫొటోలు ఉండవని.. కేవలం ఆధార్ తరహాలో యూనిక్ నెంబర్ మాత్రమే ఉంటుందని సివిల్ సప్లయ్ డిపార్ట్‌మెంట్ అధికారులు చెబుతున్నారు. ఏటీఎం కార్డు తరహాలో ప్రత్యేక చిప్‌తో ఉండే ఈ కార్డును తయారు చేయనుండగా.. స్వైప్ చేస్తే పాయింట్ ఆఫ్ సేల్ (పీఓఎస్) మెషిన్‌లో లబ్ధిదారుల పేర్లు, ఆధార్ నెంబర్లు, అడ్రస్, ఇతర వివరాలు డిస్ ప్లే కానున్నాయి. యూనిక్నెంబర్ ఎంటర్ చేసినా, కార్డును స్వైప్ చేసినా పీఓఎస్ మెషిన్‌లో వివరాలు వచ్చేలా రూపొందిస్తున్నారు. ఈ స్మార్ట్కార్డుతో ఎక్కడైనా రేషన్ తీసుకునేలా సాఫ్ట్‌వేర్‌ను డెవలప్ చేస్తున్నారు.

# 41.50 కి.మీ పొడవుతో ఈ గ్రీన్‌ఫీల్డ్

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:ఫిబ్రవరి 27,** హైదరాబాద్ విస్తరణపై రేవంత్ సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టిన సంగతి తెలిసిందే. ఫ్యూచర్ సిటీ పేరుతో ఫోర్త్ సిటీని ఏర్పాటు చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్ పేట సమీపంలో ఈ సిటీని అభివృద్ధి చేస్తున్నారు. అక్కడే స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తుండగా.. హైదరాబాద్ ఓఆర్ఆర్ నుంచి ఫ్యూచర్ సిటీలను కలుపుతూ గ్రీన్‌ఫీల్డ్ రహదారిని నిర్మించనున్నారు. ఈ రహదారి నిర్మాణం పనులకు శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి పనుల కోసం ఊఓఅం టెండర్లను ఆహ్వానించింది. రెండు ప్యాకేజీల్లో ఈ రహదారి పనులు పూర్తి చేసేందుకు సిద్ధమయ్యారు. ప్రస్తుత హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డుని రావిర్యాల ఇంటర్‌ఛేంజ్ 13 నుంచి ఆమన్‌గల్ రీజనల్ రింగ్ రోడ్డు కనెక్ట్ చేస్తూ ఈ రహదారి నిర్మించున్నారు. మొత్తం 41.50 కి.మీ పొడవుతో ఈ గ్రీన్‌ఫీల్డ్ రహదారిని ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే రహదారి నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియ కొలిక్కి సైతం కొలిక్కి వచ్చింది. దీంతో రహదారి నిర్మాణానికి హెచ్ఎండీఏ టెండర్లు పిలిచింది. తొలిదశలో రావిర్యాల్ ఇంటర్ ఛేంజ్ నుంచి రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేట్ వరకు 19.2 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మిస్తారు. రెండోదశలో మీర్‌ఖాన్‌పేట్ నుంచి ఆమన్‌గల్ వరకు మె?త్తం 22.30 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించనున్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కందుకూరు, యాచారం, కడ్తాల్, ఆమన్‌గల్ మండలాలుతో పాటుగా.. 14 గ్రామాలను కలుపుతూ ఈ రహదారిని అందుబాటులోకి తీసుకున్నారు. తొలి దశ- 19.2 కి.మీకు మొత్తం వ్యయం- రూ.1,665 కోట్లు కాగా.. రెండో దశ- 22.30 కి.మీకు రూ.2,365 కోట్లు అంచనా వ్యయంగా నిర్ధారించారు. 100 మీటర్ల వెడల్పుతో యాక్సెస్ కంట్రోల్ ఎక్స్‌ప్రెస్‌వేను నిర్మిస్తున్నారు. ఆరు లైన్ల మెయిన్ క్యారేజ్ వేను భవిష్యత్తులో 8 లైన్లుగా విస్తరించేందుకు వెసులుబాటుగా భూసేకరణ చేపట్టారు. ఆ మార్గంలో మెట్రో, రైల్వే కారిడార్ కోసం అటు ఇటు 20 మీటర్ల వెడల్పుతో భూమి రిజర్వు చేయనున్నారు. పచ్చదనం కోసం 2 మీటర్ల వెడల్పుతో సెంట్రల్ మీడియన్, ఇరువైపులా గ్రీన్‌బెల్ట్, సైకిల్ ట్రాక్, యుటిలిటీ కారిడార్ ఏర్పాటు చేయనున్నారు. టెండర్ పత్రాలు ఫిబ్రవరి 28 నుంచి సమర్పించాలని.. మార్చి 21న సాంకేతిక బిడ్లు తెరవనున్నట్లు హెచ్ఎండీఏ అధికారులు తెలిపారు. కాగా, ఈ రహదారి నిర్మాణంతో ఆయా గ్రామాల్లో భూములు ధరలకు రెక్కలు రానున్నాయి. ఇప్పటికే అక్కడ ఎకరం కోట్లలో పలుకుతుండగా.. మరింతగా పెరగనున్నాయి.

# మూడు హత్యలకు కేటీఆర్ కు లింకేంటీ

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 27,** తెలంగాణలో మూడు అనుమానాస్పద మరణాలు చోటు చేసుకున్నాయని రేవంత్ రెడ్డి ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో నిర్వహించిన ఇష్టాగోష్టిలో చెప్పారు. ఒకరు మేడిగడ్డపై కేసులు వేసిన రాజలింగమూర్తి, రెండు సినీ నిర్మాత కేదార్, మూడు వీరిద్దరి కేసులను వాదిస్తున్న సంజీవరెడ్డి అనే లాయర్ అని చెప్పారు. సినీ నిర్మాత కేదార్ కేటీఆర్ బిజినెస్ పార్టనర్ అన్నారు. ఈ మరణాలపై కేటీఆర్ ఎందుకు విచారణకు ఆదేశించడం లేదని ప్రశ్నించారు. కేదార్ అనే సినీ నిర్మాత విజయ్ దేవరకొండ సోదరుడు ఆనంద్ దేవరకొండతో గం గం గణేశా అనే సినిమా తీశారు. విజయ్ దేవరకొండతో ఓ సినిమా ప్లాన్ చేసుకుంటున్నారు. అయితే ఓ సినీ పైనాన్షియర్ ఇంట్లో పెళ్లి వేడుకల కోసం దుబాయ్ వెళ్లిన ఆయన అక్కడ చనిపోయారు. ఏం జరిగిందన్నదానిపై స్పష్టత లేదు. అయితే సీఎం రేవంత్ రెడ్డి మాత్రం దుబాయ్ తో కేదార్ తో పాటు బీఆర్ఎస్ కు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే ఉన్నారని అక్కడ ఎందుకు ఉన్నారని ప్రశ్నిస్తున్నారు. డ్రగ్స్ కేసులు త్వరలో విచారణకు వస్తున్న సమయంలో ఇలాంటి మరణాలు అనుమానాస్పదమేనని స్పష్టం చేశారు. తన వ్యాపార భాగస్వామి మరణంపై కేటీఆర్ ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. వీటిపై విచారణకు కేటీఆర్ ఎందుకు డిమాండ్ చేయరని ప్రశ్నించారు. ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తే తాము విచారణ చేయిస్తామన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఆలస్యం చేస్తోంది కేంద్రమేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విదేశాల్లో ఉన్న వారిని తీసుకు రావాల్సింది ఎవరని రేవంత్ ప్రశ్నించారు. బండి సంజయ్, కిషన్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావును తీసుకు వస్తే నలభై ఎనిమిది గంటల్లో కేసీఆర్ , కేటీఆర్, హరీష్ రావులను అరెస్టు చేస్తామన్నారు. కాళేశ్వరంపై నిపుణుల కమిటీ విచారణ జరుపుతోందని వారి విచారణ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఉపఎన్నికలు వస్తాయని కేసీఆర్, కేటీఆర్ అంటున్న విషయాన్ని మీడియా ప్రతినిధులు ప్రస్తావించారు. అయితే ఎలా వస్తాయని రేవంత్ ప్రశ్నించారు. పదేళ్ల పాటు ఎంతో మంది ఎమ్మెల్యేలను ఫిరాయించినా రాని ఉపఎన్నికలు ఇప్పుడు ఎందుకు వస్తాయని ప్రశ్నించారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ లేనే లేదని స్పష్టం చేశారు. ఈ ముగ్గురు మృతిచెందడంపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే.. ప్రభుత్వం తప్పకుండా విచారిస్తోందని అన్నారు. గతంలో కేటీఆర్ కు వ్యాపార భాగస్వామిగా ఉన్న కేదార్ కు డ్రగ్స్ టెస్ట్ చేయగా పాజిటివ్ వచ్చింది. అయితే కేదారి అధిక మోతాదులో డ్రగ్స్ సేవించడంతోనే మృతి చెందినట్లు వార్తలు కూడా వస్తున్నాయి. అయితే కేదార్ మృతిచెందినప్పుడు పక్కనే ఓ తెలంగాణ మాజీ ఎమ్మెల్యే కూడా ఉన్నట్లు సమాచారం. ఆ ఎమ్మెల్యే ఎవరో చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు. దుబాయిలో కేదార్ మరణ వెనుక ఓ పెద్ద మిస్టరీనే ఉందని ఆయన వ్యాఖ్యానించారు. రీసెంట్ గా హైదరాబాద్ లో ఓ రాజకీయ ప్రముఖుడు ఇచ్చిన డ్రగ్స్ పార్టీ రాడిసన్ హోటల్ లో జరిగిందని? అందులో కేదార్ కూడా ఉన్నారని సీఎం చెప్పారుప్రధాన కేసుల్లో ఉన్న వారు ఇలా వరుసగా మృతిచెందడం వెనుక ఉన్న అసలు మిస్టరీ ఏమిటి..? దీనిపై బీఆర్ఎస్ నేతలు ఎందుకు మాట్లాడడం లేదు. వీటిపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే వెంటనే విచారణ జరిపిస్తాం' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాలతో పాటు, టాలీవుడ్‌లోనూ పెను ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. కేటీఆర్ డ్రగ్స్ తీసుకుంటారని గతంలో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఇప్పుడు కేదార్ మృతిచెందడం, అది కూడా దుబాయిలో.. ఈ మరణాల వెనుక అసలు కారణాలేంటో పెద్ద చర్చే జరుగుతోంది. ఎన్నికల్లో పోటీ చేయని పార్టీ రాజకీయాల కోసం మాట్లాడుతోందని.. కాంగ్రెస్, బీజేపీ మధ్యనే తెలంగాణలో పోటీ జరుగుతోందన్నారు. బీజేపీ కోసం బీఆర్ఎస్ పని చేస్తోందన్నారు. ప్రధానమంత్రితో జరిగిన భేటీలో రాష్ట్రానికి రావాల్సిన, కావాల్సిన అంశాలపై నివేదికలు ఇచ్చామన్నారు. ఎస్ఎల్బీసీ పనులు కమిషన్లు రావన్న కారణంగా పదేళ్ల పాటు నిలిపివేశారని రేవంత్ మండిపడ్డారు. ఈ కారణంగానే అ ప్రమాదం జరిగిందన్నారు. కార్మికులను కాపాడేందుకు తీసుకుంటున్న చర్యలను కూడా ప్రధాని మోదీకి వివరించానని రేవంత్ రెడ్డి తెలిపారు.

# ఒక్క స్థానం కోసం 10 మంది పోటీ

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 27,** ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ సీటు.. పార్టీలో హీట్ పుట్టిస్తోంది. బలం ఆధారంగా.. పార్టీకి ఒక్క ఎమ్మెల్సీ స్థానం దక్కబోతుండగా.. సిట్టింగ్‌లతో పాటు చాలామంది నేతలు ఆశలు పెంచేసుకుంటున్నారు. ఇంతకీ ఎవరా నేతలు.. పోటీ ఎవరి నుంచి..తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు నగారా మోగింది. తెలంగాణలో మొత్తం 5 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కాబోతుండగా.. ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. పార్టీలు బలాలు లెక్కలోకి తీసుకుంటే.. అధికార కాంగ్రెస్‌కు నాలుగు ఎమ్మెల్సీలు దక్కనుండగా.. బీఆర్ఎస్ ఖాతాలో ఒక స్థానం చేరనుంది. ఐతే ఎమ్మెల్సీ స్థానం కోసం బీఆర్ఎస్‌లో భారీగా పోటీ కనిపిస్తోంది. ఒక్క సీటు కోసం పదిమందికి పైగా నేతలు ఆశలు పెట్టుకున్నారు. ఎవరికి వారు ప్రయత్నాలు కూడా మొదలుపెట్టేశారని టాక్. ఐతే ఈ పోటీ పార్టీలో ఎలాంటి పరిస్థితులకు దారి తీస్తుందనే భయం కనిపిస్తోంది. ప్రస్తుతం బీఆర్ఎస్ నుంచి సత్యవతి రాథోడ్, మహమూద్ ఆలి, శేరి సుభాష్ రెడ్డి, యెగ్గె మల్లేశం పదవీకాలం ముగియనుండగా.. తమకు మరో అవకాశం కల్పించాలని వాళ్లంతా.. కేసీఆర్‌ను కోరుతున్నట్లు తెలుస్తోంది. వీళ్లతో పాటు.. ఆ ఎమ్మెల్సీ స్థానంపై కారు పార్టీలో చాలామంది నేతలు ఆశలు పెట్టుకున్నారు. సామాజిక సమీకరణాలను తెరమీదకు తీసుకొస్తున్నారు. ఎవరికి వారు తమకే అవకాశం కల్పించాలని కోరుతున్నారు. దీంతో ఉన్నదే ఒక్క పదవి.. దాన్ని ఎవరికి ఇవ్వాలన్న దానిపై గులాబీ పార్టీ పెద్దలు డైలమాలో పడిపోయినట్లు ప్రచారం జరుగుతోంది. తెలంగాణ రాజకీయం అంతా బీసీల చుట్టూ తిరుగుతున్న వేళ.. ఆ వర్గం నుంచి భారీగా పోటీ కనిపిస్తోంది. బీసీ కులగణన వ్యవహారం రాజకీయ రచ్చ రేపుతున్న వేళ.. ఒక్క ఎమ్మెల్సీ పదవిని బీసీలకే ఇవ్వాలనే డిమాండ్ వినిపిస్తోంది. బీసీ కోటాలో.. దాసోజు శ్రవణ్, జోగు రామన్న, భిక్షమయ్య గౌడ్ ఎమ్మెల్సీ పదవి ఆశిస్తున్నారు. ఎస్టీ కోటాలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మరోసారి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. ఎస్సీ సామాజికవర్గం నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, రసమయి బాలకిషన్.. తమకు ఆ పదవి ఇవ్వాలని కేసీఆర్‌కు విన్నవించినట్లు తెలుస్తోంది. ఇక మైనార్టీ కోటా నుంచి మరోసారి తనకు అవకాశం ఇవ్వాలని మాజీ మంత్రి మహమూద్ అలీతో పాటు.. బీఆర్ఎస్ సీనియర్ నేత సలీం కోరుతున్నారట. వీళ్లు కాకుండా.. మరో ఇద్దరు ముగ్గురు సీనియర్ నేతలు కూడా.. ఎమ్మెల్సీ పదవిపై భారీగానే ఆశలు పెట్టుకున్నారని తెలుస్తోంది. ఉన్నది ఒక్క ఎమ్మెల్సీ స్థానం అయితే.. పోటీపడుతోంది పది మందికి పైగా ఉండడంతో.. బీఆర్ఎస్ అధిష్టానం ఏంచేయాలో తెలియని పరిస్థితుల్లో ఉందట. ఎవరి స్థాయిలో వాళ్లు పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేసీఆర్‌ను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. పదవి కోసం శతవిధాలుగా ట్రై చేస్తున్నారు. దీంతో పదవి ఎవరికి ఇవ్వాలి? మిగతావారిని ఎలా బుజ్జగించాలని కారు పార్టీ హైకమాండ్ సతమతం

# మళ్లీ మొదటికి ఫార్ములా ఈ కారు రేసు

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 27,** ఫార్ములా ఈ కారు రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను అందరూ భావించారు. అరెస్ట్ చేస్తారని అందరూ భావించారు. ఫార్ములా ఈ కారు రేసింగ్ లో ఆయనను అరెస్ట్ చేస్తారన్న ప్రచారం పెద్దయెత్తున జరిగింది. జనవరి 16వ తేదీన కేటీఆర్ ను ఫార్ములా ఈ కారు రేసులో ఏసీబీ అధికారుల విచారణ జరిపారు. ఉదయం పదిన్నర గంటల నుంచి సాయంత్రం 5.30 గటల వరకూ విచారణ జరిపారు. ఫార్ములా ఈ కారు రేసింగ్ లో దాదాపు యాభై నాలుగు కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి కాంగ్రెస్ నేతలందరూ ఆరోపించారు. ఫార్ములా ఈ కారు రేసింగ్ లో ఆయనను ప్రధాన నిందితుడిగా చేర్చారు. ఆయనతో పాటు ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, మాజీ హెచ్ఎండీఏ అధికారి బీఎస్ఎన్ రెడ్డిని కూడా నిందితులుగా చేర్చారు. ఇదే సమయంలో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కూడా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించింది. అయితే ఏసీబీ అధికారులు మాజీ మంత్రి కేటీఆర్ ను విచారించి మరోసారి విచారణకు పిలిచినప్పుడు రావాలని జనవరి 16వ తేదీన కోరింది. అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకూ కేటీఆర్ ను ఏసీబీ అధికారులు మళ్లీ పిలవలేదు. ఈ విషయంలో రాజకీయ మాటల యుద్ధం జరుగుతుంది. ఫార్ములా ఈ కారు రేసింగ్ కు సంబంధించిన ఫైల్స్ ఈడీ అధికారులు పట్టుకుని వెళ్లారని, ఈడీ ఎందుకు అరెస్ట్ చేయలేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించగా, కేంద్ర మంత్రి బండి సంజయ్ మాత్రం బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని, అందుకే అవినీతిని కాపాడే ప్రయత్నంచేస్తున్నారని, కేసును సీబీఐకి అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే కేటీఆర్ ను ఫార్ములా ఈ కారు రేసు కేసులో అదుపులోకి తీసుకోకపోవడానికి బలమైన కారణాలున్నాయని కాంగ్రెస్ నేతలే ఆఫ్ ది రికార్డుగా చెబుతున్నారు. ప్రస్తుతం తెలంగాణలో గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయని, ఈ ఎన్నికలు పూర్తయిన వెంటనే మరోసారి ఏసీబీ నుంచి కేటీఆర్ కు పిలుపు రావడం ఖాయమని చెబుతున్నారు. ఫార్ములా ఈ కారు రేసు కేసులో ప్రభుత్వం వద్ద స్పష్టమైన ఆధారాలున్నాయంటున్న కాంగ్రెస్ నేతలు కేటీఆర్ ను అరెస్ట్ చేస్తే సెంటిమెంట్ తో బీజేపీ లబ్ది పొందే అవకాశాలున్నాయని చెబుతున్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ చేయకపోయినప్పటికీ కేటీఆర్ ను అరెస్ట్ చేస్తే కాంగ్రెస్ కు నష్టం చేకూరుస్తుందేమోనని కొంత వెనక్కు తగ్గారని ఒక సీనియర్ నేత వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుంది కాబట్టి తిరిగి విచారణ ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట ఉమ్మడి కృష్ణ గుంటూరు పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో జి.వి.జే జడ్పీహెచ్ బాయ్స్ హై స్కూల్లో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తన ఓటు హక్కును వినియోగించుకున్నారు

# బీసీ మంత్రం బూమ్ రాంగ్ అవుతోందా....

**వరంగల్ ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 27,** తెలంగాణలో కులగణన చేపట్టి బీసీలకు 42శాతం రిజర్వేషన్లు పెంచి.. పొలిటికల్‌గా మైలైజ్ సాధించాలని కాంగ్రెస్ ఆలోచన చేసింది. దానికి అనుగుణంగా పక్కాగా సర్వే చేపట్టింది. దాదాపు 97శాతం వరకు జనాలు ఈ సర్వేలో పాల్గొన్నారని అసెంబ్లీ సాక్షిగా చెప్పింది. ముస్లింలు, బీసీలు కలిపి రాష్ట్రంలో 56శాతానికి పైగా జనాలు ఉన్నారని సర్కార్ ప్రకటించగా.. దీనిపై విపక్షాలతో పాటు సొంత పార్టీ నేతలు, బీసీ కుల సంఘాల నాయకుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయ్.బీసీ జనాభా తగ్గించి చూపించారని.. సర్వే సరిగా జరగలేదనే ఆరోపణలు రావడంతో ప్రభుత్వం అలర్ట్ అయింది. కులగణన సర్వే విషయంలో జరుగుతున్న ప్రచారాన్ని కంట్రోల్ చేసేందుకు.. సీఎం రేవంత్‌తో పాటు మంత్రులు స్వయంగా రంగంలోకి దిగారు. నష్టనివారణ చర్యలు చేపట్టారు. సర్వే తప్పు అని చెబుతున్న వారిని.. ఎక్కడ తప్పు జరిగిందో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.సర్వే ఎలా జరిగింది.. ఎలాంటి అంశాలు పరిగణనలోకి తీసుకున్నారు.. ఎంత పకడ్బందీగా చేశామన్నది సీఎంతో పాటు మంత్రులు పదేపదే విమర్శిస్తున్నా.. కులగణనపై విమర్శలు ఆగడం లేదు. నెగిటివ్ ప్రచారం కంటిన్యూ అవుతూనే ఉంది. దీంతో బీసీ నేతలను పిలిపించుకొని మరీ మీటింగ్ పెట్టారు సీఎం రేవంత్.కులగణన విషయంలో ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో పనిచేసిందన్నది వివరించారు. విపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని అడ్డుకట్ట వేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. బీసీ ముఖ్యనేతలంతా.. వారి సామాజికవర్గాలతో సమావేశాలు ఏర్పాటు చేసి.. ప్రభుత్వ పనితీరును వివరించి పాజిటివ్‌గా మలచాలని సూచించారు. ఐతే ఇక్కడే సీన్ రివర్స్ అవుతున్నట్లు కనిపిస్తోంది.సమావేశంలో సీఎం రేవంత్ దిశానిర్దేశం చేసింది ఒకటయితే.. బీసీ నేతలు ప్రవర్తించే తీరు మరోలా ఉంటోంది. యాదవ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్.. మాట్లాడిన మాటలు.. ఇప్పుడు హాట్‌టాపిక్ అవుతున్నాయ్. ప్రభుత్వానికి, పార్టీకి పాజిటివ్‌గా మిగలాల్సిన మీటింగ్.. పూర్తిగా నెగిటివ్ అయిందనే గుసగుసలు వినిపిస్తున్నాయ్.ప్రభుత్వంలో యాదవులకు ప్రాధాన్యత లేదని.. మంత్రివర్గంలో అవకాశం లేకపోవడంతో పాటు.. పదవుల విషయంలో అన్యాయం జరిగిందని అంజన్ కుమార్ కామెంట్ చేశారు. ఇక్కడితో ఆగారా అంటే.. రెడ్డి సామాజికవర్గాన్ని టార్గెట్ చేసి మాట్లాడినట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఆ వర్గాన్ని టార్గెట్ చేస్తూ పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్సీ ఘాటు వ్యాఖ్యలు చేస్తుండగా.. ఇప్పుడు అంజన్ కుమార్ మాటలు.. మంటకు మరింత ఆజ్యం పోసినట్లు అయిందనే చర్చ జరుగుతోంది.తాను రెడ్లను విమర్శించినట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని అంజన్ కుమార్ యాదవ్ ప్రెస్‌నోట్ రిలీజ్ చేసినా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఇక అటు పార్టీ మరో వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కూడా రంగంలోకి దిగారు. ఒకరిద్దరు నేతలు చేసే కామెంట్స్ పరిగణనలోకి తీసుకోవద్దంటూ మేటర్ కూల్ చేసే ప్రయత్నం చేశారు. ఏమైనా కులగణన వ్యవహారం.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చిచ్చును రాజేస్తున్నట్లు కనిపిస్తోంది. కులగణన ద్వారా అనుకున్నది ఒకటైతే.. అవుతోంది ఒకటనే టాక్ నడుస్తోంది.

# గొల్లపల్లి లో ఓటు వేసిన దేవినేని ఉమ



విజయవాడ కృష్ణా - గుంటూరు నియోజకవర్గాలకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ లో తెదేపా నేత, మాజీ మంత్రి దేవినేని ఉమా ఓటు హక్కును వినియోగించుకున్నారు. దేవినేని ఉమా మాట్లాడుతూ ఓటు మన హక్కు.. ఓటు వేయడం మన బాధ్యత ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి. ఓటు చాలా విలువైనది. గ్రామాల్లో వివిధ ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి. పట్టభద్రులు, ఉపాధ్యాయులు అంగన్వాడీ, ఆశా వర్కర్లు ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.

# హైవేపై ఆటో-లారీ ఢీ



తిరుపతి పూతలపటు -నాయుడుపేట హైవే రేణిగుంట(ఓ) మరిగుంట సర్కిల్ వద్ద కాసేపటి క్రితం రోడ్డు ప్రమాదం జరిగింది. ఆటో-లారీ ఢీకొన్న ఈ ఘటనలో 8మందికి తీవ్ర గాయాలయ్యాయి. మూలస్థానేశ్వరుడిని దర్శించుకుని వెంకటగిరికి వెళ్తున్న ఆటో, బళ్లారి నుంచి చెన్నై వైపు వస్తున్న లారీ ఎదురెదురుగా ఢీకొన్నట్లు స్థానికులు తెలిపారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న కేశినేని శివనాథ్ దంపతులు

విజయవాడ : ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని),తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. గురువారం ఉదయం విజయవాడ తూర్పు నియోజకవర్గం లోని పటమట రైతు బజార్ వద్ద గల కోనేరు బసవపున్నయ్య చౌదరి హై స్కూల్ లో కేశినేని శివనాథ్, సతీమణి కేశినేని జానకి లక్ష్మి తో కలిసి సాధారణ ఓటర్స్ లాగా క్యూ లైన్ లో నిలబడి ఓటు వేశారు. ఎన్నికల నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించిఎంపీ కేశినేని శివనాథ్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని ఎంపీ కేశినేని శివనాథ్ ఎన్నికల అధికారులను కోరారు.

# హోటల్ లో బాంబు బెదిరింపు కాల్

# పరుగులు పెట్టిన పోలీసులు

**సికింద్రాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న అశోక్ హోటల్ లో బాంబు పెట్టినట్లు ఆగంతకుడు చేసిన బెదిరింపు ఫోన్ కాల్ అందరినీ పరుగులు పెట్టించింది. కంట్రోల్ రూమ్ నుండి సమాచారం రావడంతో గోపాలపురం పోలీసులు బాంబు, డాగ్ స్క్వాడ్ సహాయంతో హోటల్లో తనఖీలు నిర్వహించారు. హోటల్లో ఉన్న కస్టమర్లను వెంటనే బయటకు పంపి తనిఖీలు చేయగా బాంబు లేదని తేల్చారు. తనిఖీల అనంతరం నకిలీ ఫోన్ కాల్ గా గుర్తించారు.. మానసిక స్థితి సరిగా లేని ఓ వ్యక్తి ఫోన్ కాల్ చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. గతంలో కరీంనగర్లో కూడా ఇదే మాదిరిగా బాంబు పెట్టినట్లు ఫోన్ కాల్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

## ఆర్థిక వ్యవస్థపై రేవంత్ కు అవగాహన లేదు

**ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ ఢిల్లీలో రేవంత్ రెడ్డి చిట్ చాట్ పేరిట చేసిన చిల్లర వ్యాఖ్యల భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పైన గట్టి కౌంటర్ ఇచ్చారు. ఎస్ఎల్బిసి టన్నెల్ ప్రమాదం పైన రేవంత్ రెడ్డి చేసిన అడ్డగోలు వ్యాఖ్యల పైన కేటీఆర్ మండిపడ్డారు. తన అసమర్థతను పాలనా వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు రేవంత్ రెడ్డి గత ప్రభుత్వం పైన నెపం నెడుతున్నారు. ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు ఉన్నది రేవంత్ రెడ్డి వ్యవహారం . జి ఎస్ ఐ, ఇంజనీరింగ్ నిపుణులు వంటి సంస్థలతో సంప్రదించకుండానే ఆగిపోయిన ప్రాజెక్టుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా అవినీతి సొమ్ముల కోసం లాలూచీ పడి పాత యంత్రాలతో ప్రారంభించారు. కేవలం రేవంత్ రెడ్డి ధన దాహం వల్లనే ఈరోజు 8 మంది కార్మికులు ప్రమాదంలో చిక్కుకున్నారు. వారు బతికున్నారో లేదో అనే ఆందోళనకరమైన పరిస్థితి నెలకొని ఉంది దీనికి పూర్తి బాధ్యత రేవంత్ రెడ్డిదే. రేవంత్ రెడ్డి కార్మికులను రక్షించాల్సింది పోయి బ్లేమ్ గేమ్ ప్రారంభించారు. దేవుడిచ్చిన ముఖ్యమంత్రి అవకాశాన్ని వాడుకొని ప్రజలకు మంచి చేయాల్సింది పోయి రాజకీయాలకు పాల్పడుతున్నారు. ముఖ్యమంత్రిగా అవకాశం వచ్చింది కాబట్టి తెలంగాణకు మంచి జరిగేలా ప్రజలకు మంచి జరిగేలా వ్యవహరించాలని సూచిస్తున్నానని అన్నారు. చీఫ్ మినిస్టర్ గా మాట్లాడాలి కానీ ఒక చీప్ మినిస్టర్ గా మాట్లాడవద్దని రేవంత్ రెడ్డికి సూచిస్తున్నాను . రేవంత్ రెడ్డికి పరిపాలన చేతకాకనే రాష్ట్రంలో జరుగుతున్న మరణాలపైన ఇతరుల పేరును ప్రస్తావిస్తున్నారు. అధికారంలో తామే ఉన్నామన్నది మరిచిపోయి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే కావాల్సిన విచారణలు దర్యాప్తులు చేసుకోవచ్చు . కానీ కేవలం టైంపాస్ చేసేందుకు పరిపాలనను పక్కనపెట్టి చేతకాకనే ఇవన్నీ మాట్లాడుతున్నారు . అరచేతిలో స్వర్గం చూపించేలా ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతకాకనే ప్రజల టెన్షన్ డైవర్షన్ కోసం ముఖ్యమంత్రి ఇవన్నీ మాట్లాడుతున్నారు. 15 నెలల నుంచి కేవలం ప్రజల అటెన్షన్ డైవర్షన్ పేరుతో ఆటలాడుతున్న రేవంత్ రెడ్డి పాలనను పక్కనపెట్టారు . రేవంత్ రెడ్డి అన్ని విషయాల్లో అబద్ధాలు ఆడుతున్నారు. రాష్ట్ర అప్పుల విషయంలో కూడా అబద్ధాలు ఆడుతున్నారు. 6500 కోట్లు కేవలం వడ్డీ లెక్క అయిపోతుందంటూ రాష్ట్ర ప్రజలను, దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. రేవంత్ రెడ్డికి ఆర్థిక వ్యవస్థ గురించి అవగాహన లేదని అన్నారు.

# ఎస్ఎల్బీసీ ఘటన లో ప్రభుత్వం ఘోరంగా విఫలం

## మాజీ మంత్రి హరీష్ రావు



**ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలోని ఉమ్మడి నల్లగొండ, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు చెందిన బిఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులు గురువారం నాడు ఎస్ఎల్బీసీ ఘటన స్థలానికి వెళ్లారు. అంతకు ముందు కోకాపేట్ లోని తన నివాసం వద్ద హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. ఎస్ ఎల్ బి సి ఘటనలో సహాయక చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైంది.దాదాపు ఐదు రోజులు పూర్తవుతున్నప్పటికీ సహాయక చర్యలు కనీసం ప్రారంభం కాలేదు.వివిధ ఏజెన్సీల మధ్య సమన్వయన్ని సాధించడంలో కూడా ప్రభుత్వం ఫెయిల్ అయింది. కేంద్ర ప్రభుత్వ బృందాలు, రాష్ట్ర ప్రభుత్వ బృందాలు, ఏజెన్సీ మధ్య సమన్వయం లోపించింది.వీరికి డైరెక్షన్ ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయింది.మంత్రులు అక్కడికి వెళ్లి హెలికాప్టర్లలో టీవీ ఇంటర్వ్యూలు ఇవ్వడానికి పోటీ పడుతున్నారు తప్ప, సహాయక చర్యలు చేపట్టడంలో పూర్తిగా ఫెయిల్ అయ్యారు. పైనుంచి హెలికాప్టర్ లో చూస్తే సొరంగం లోపల ఏమన్నా కనిపిస్తాదా, ప్రత్యేకంగా చూడడానికి వీఎక్స్ రే కెమెరాలు ఉన్నాయా? హెలికాప్టర్లలో చెక్కర్లు కొట్టుడు టీవీ ఇంటర్వ్యూలు ఏమిటో నాకు అర్థం కావడం లేదు. వారి ప్రాణాలు కాపాడటానికి ప్రతి నిమిషం కూడా చాలా ముఖ్యమైనటువంటిది. క్షణం కూడా చాలా విలువైనటువంటిది.ఎంత తొందరగా సహాయక చర్యలు ప్రారంభించడం ద్వారా వాళ్ల ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేయాలని అన్నారు. లోపల ఆహారం లేక తాగునీరు లేక చావు బ్రతుకుల మధ్య కొట్టాడుతున్నారు. వారి ప్రాణాల మీద రాష్ట్ర ప్రభుత్వానికి శ్రద్ధ కరువైంది ఏమో అనిపిస్తుంది. సహాయక చర్యలు ఇప్పటికీ ప్రారంభం కాకపోవడం దారుణం. ప్రమాదం జరగటం దురదృష్టకరం, ఇలాంటి పరిస్థితుల మధ్య ఘటన జరిగింది ఆ విషయాలన్నీ బయటికి రావాలి. జరిగిన సంఘటన తర్వాత ప్రభుత్వ స్పందన బాధాకరంగా ఉంది. రేవంత్ రెడ్డి హెలికాప్టర్ వేసుకొని ఎన్నికల ప్రచారానికి వెళ్లిండు. ఎనిమిది మంది ప్రాణాలు ముఖ్యమా? ఎన్నికల ప్రచారం ముఖ్యమా రేవంత్ రెడ్డికి? కనీసం అక్కడికి వెళ్లి, ఒక డైరెక్షన్ ఇవ్వడంలో రేవంత్ రెడ్డి, నీటి పారుదల మంత్రి పూర్తిగా ఫెయిలయ్యారని మండిపడ్డారు.

# ఓటు హక్కు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

# తెనాలిలో ఓటు హక్కు వినియోగించుకున్న

# కేంద్రమంత్రి పెమ్మసాని



తెనాలి ఓటు హక్కు విలువ తెలిసిన వాళ్ళం కాబట్టి ఢిల్లీలో ఎన్ని ముఖ్యమైన పనులు ఉన్నా కేంద్ర మంత్రులతో సమావేశాలు ఉన్నా అన్నిటినీ పక్కనపెట్టి నేను నా ఓటు వేయడానికి వచ్చాను." అని గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు మాట్లాడారు. ఉమ్మడి గుంటూరు కృష్ణాజిల్లాలలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కేంద్ర మంత్రి పెమసాని గారు తన ఓటు హక్కును గురువారం వినియోగించుకున్నారు. తెనాలిలోని రావి సాంబయ్య మున్సిపల్ బాయ్స్ హై స్కూల్ లో ఆయన తన ఓటు వేశారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మేధావులు, విజ్ఞానవంతులు, సమాజ శ్రేయస్సు కోరే ప్రతి ఒక్కరు ఎమ్మెల్సీ ఓటు వెయ్యటానికి ఒక్క గంట సమయం వేచించాలని కోరారు. పట్టభద్రులు వేసే ఈ ఓటు విలువ 6ఏళ్ల అభివృద్ధికి ఉత్తమిస్తుందని గుర్తు చేశారు.

# శివా..శివా....

# పూజ చేసుకొని వచ్చేసరికి ..మాయం

**నిజామాబాద్ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 27,** మహా శివరాత్రి వేళ భక్తులు ఆలయాల దారి పడితే, దొంగలు మాత్రం భక్తుల ఇంటి దారి పట్టారు. కేవలం రెండు గంటల వ్యవధిలో మూడు గృహాలలో పట్టపగలు చోరీకి పాల్పడడం సంచలనంగా మారింది. శివరాత్రికి శైవక్షేత్రాలలో పూజలు నిర్వహించేందుకు భక్తులు వెళ్లిన సమయంలో అపరిచితులు గృహాలలోకి ప్రవేశించి డ్యూటీ చేశారు.

ఈ చోరీలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.లోని ఏకశిలా నగర్ పెద్దమ్మ గుడి, గంగస్థాన్, ఆర్టీసీ కాలనీలలో బుధవారం చోరీ జరిగింది. మొత్తం 3 గృహాలలోకి ప్రవేశించిన అపరిచితులు నగదుతో పాటు, బంగారు నగలను చోరీ చేసినట్లు తెలుస్తోంది. మహా శివరాత్రి కావడంతో 3 గృహాలకు తాళాలు వేసి ఇంటి యజమానులు దగ్గర లోని శివాలయానికి పూజలు నిర్వహించేందుకు వెళ్లారు. ఇదే తగిన సమయం అనుకున్న వారు పట్టపగలు 3 గృహాల తాళాలను పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. ఏకశిలా నగర్ పెద్దమ్మ గుడి సమీపంలో గల ఓ ఇంట్లో చొరబడి రూ. 60 వేల నగదు, గంగస్థాన్ లో గల ఇంటిలో 25 తులాల బంగారు నగలు, ఆర్టీసీ కాలనీలో గల ఓ ఇంటిలోకి ప్రవేశించి 4 తులాల బంగారు ఆభరణాలు చోరీ చేసినట్లు సమాచారం. ఈ మూడు చోరీలు ఒకే తరహాలో జరగడంతో, ఒకే ముఠా చోరీలకు పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు.

పూర్తి చేసుకొని తమ ఇళ్లకు వచ్చిన యజమానులు తాళాలు పగలగొట్టి ఉండడాన్ని గమనించి షాక్ కు గురయ్యారు. ఆ తర్వాత దొంగలు పడినట్లు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. అలాగే చోరీకి గురైన సొమ్ము గురించి ఇంటి యజమానుల ద్వారా వివరాలు ఆరా తీశారు. స్థానికంగా గల సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలించి ద్విచక్ర వాహనంపై దొంగలు వచ్చి లూటీ చేసినట్లు గుర్తించారు. పట్టపగలు చోరీలు జరగడంతో పోలీసులకు దొంగలు ఛాలెంజ్ విసిరినట్లుగా భావించవచ్చు. సాధ్యమైనంత త్వరగా దొంగలను అరెస్ట్ చేసి తమకు న్యాయం చేయాలని ఇంటి యజమానులు కోరుతున్నారు.సీసీ కెమెరాలలో గల ఫుటేజ్ ఆధారంగా పోలీసులు ఇప్పటికే దొంగల కోసం వేట మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. అయితే శివరాత్రి కావడంతో పోలీసులు ఆలయాల బందోబస్తు విధుల్లో ఉన్న సమయం అనుకూలంగా మార్చుకొని చోరీలు జరిగినట్లు తెలుస్తోంది. పోలీసులు క్లూస్ టీమ్ ద్వారా కూడా ఆధారాలు సేకరించి, సాధ్యమైనంత త్వరగా వారిని పట్టుకొనేందుకు గాలింపు చేపట్టారు. కేవలం రెండే రెండు గంటల వ్యవధిలో చోరీలు జరిగినట్లు గుర్తించిన పోలీసులు కూడా షాక్ కు గురయ్యారు. ఇంత ఫాస్ట్ గా చోరీలకు పాల్పడిన వారు తప్పక చోరీలు చేయడంలో టాలెంట్ ఉన్న వారేనని స్థానికులు భావిస్తున్నారు. మొత్తం మీద నిజామాబాద్ లో పట్టపగలు చోరీ జరగడంతో పోలీసులు నిఘా పెంచారు.

## స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కమిషనర్

**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను భద్రపరుచుటకు స్థానిక అంబేద్కర్ స్టేడియంలోని ఇండోర్ స్టేడియం నందు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ల వద్ద కేటాయించబడిన బందోబస్త్ ఏర్పాట్లను కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి పరిశీలించారు.

### అనుచిత వ్యాఖ్యాలు సహించలేకే పిర్యాదు

గుంటూరు పోసాని అనుచిత వ్యాఖ్యలు సహించలేకనే ఫిర్యాదు చేశానని అయనపై పిర్యాదు చేసిన మణి అన్నారు. వైసీపీ హయాంలో ఫిర్యాదు చేసినా ఆనాడు పోలీసులు పట్టించుకోలేదు. అందుకే కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ ఫిర్యాదు చేశా.. తప్పుడు మాటలు మాట్లాడేవారికి ఈ రాష్ట్రంలో చోటుండరాదు. అసభ్యంగా నోరు పారేసుకునే ఎవరినైనా కటకటాల్లో పెట్టాలని అన్నారు.

# మోడీ డైరెక్షన్ లో పనిచేస్తున్న రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రధాని మోదీ డైరెక్షన్ లో సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు. రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నారు. ప్రతీ విషయంలో బీజేపీతో సీఎం రేవంత్ రెడ్డి కలిసి పనిచేస్తున్నారని అన్నారు.

అహంకారానికి, కుటుంబ పాలనకు కేరాఫ్ అడ్రస్ ఎనుముల రేవంత్ రెడ్డి. బీజేపీ నాయకులే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దగ్గరుండి కాపాడుతున్నారు. ము వాస్తవాలు బయటపెట్టగానే బీజేపీ నాయకులు మమ్మల్నే విమర్శిస్తారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ మధ్య భాగస్వామ్యం ఉంది. బీజేపీ, కాంగ్రెస్ మధ్య దోస్తీ బట్టబయలైంది. ప్రధానిని కలిసిన తర్వాత కేసీఆర్, కేటీఆర్ పై కేసులు పెడుతామని రేవంత్ రెడ్డి అంటున్నారు. లేనిపోని విషయాలు తెచ్చి మాకు అంటగడుతున్నారు. కల్వకుంట్ల కుటుంబాన్ని, బీఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేయడమే తప్పా సీఎంకు ఇంకో ఆలోచన లేదు. కల్వకుంట్ల కుటుంబం అంటే కట్టుబాట్లతో కూడిన కుటుంబం. మేము ఎప్పుడూ ప్రొటోకాల్ ను ఉల్లంఘించలేదు. కానీ రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారు. ప్రధానిని కలిసిన తర్వాత తన సోదరుడు తిరుపతి రెడ్డి తన నియోజకవర్గ ఇన్ చార్జి అని సీఎం చెప్పుకున్నారు. పార్టీ పరంగా ఇన్ చార్జి అయితే మాకు ఇబ్బంది లేదు ... కానీ అధికారిక సమావేశాల్లో ఎందుకు పాల్గొంటున్నారు. తిరుపతి రెడ్డికి కలెక్టర్ ఎందుకు ఎదురెల్లి స్వాగతం చెబుతున్నారు. రాజ్యాంగేతర శక్తులను ముఖ్యమంత్రి ప్రోత్సహిస్తున్నట్లు కదా ? మా కుటుంబంలో అధికారికంగా, రాజ్యాంగబద్ధంగా ఎన్నికల్లో ఎన్నికయ్యి ప్రజాసేవ చేస్తున్నాం. ముఖ్యమంత్రి సోదరులు ఇష్టారీతినా వ్యవహరిస్తున్నారు. గుమ్మడి నర్సయ్య వంటి మహోన్నతమైన వ్యక్తిని గేటు బయట నిలబెట్టి రేవంత్ రెడ్డి అహంకారాన్ని ప్రదర్శించారు. తెలంగాణ ప్రజలకు రక్షణ కవచంగా ఉన్న కేసీఆర్ కుటుంబాన్ని, బీఆర్ఎస్ పార్టీని ఇబ్బంది పెట్టాలన్నది సీఎం దురాలోచన . కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి తెలంగాణకు రక్షణకవచంగా ఉన్న బీఆర్ఎస్ పై కుట్రలు చేస్తున్నాయి. న్యాయవాది సంజీవ రెడ్డి కోర్టులో వాదిస్తూ అందరి ముందే ఆరు నెలల క్రితమే గుండె పోటుతో మరణించారు. భూపాలపల్లిలో భూతగాదాల వల్లనే హత్య జరిగినట్లు జిల్లా ఎస్పీ చెప్పారు. దుబాయ్ లో ఒక వ్యక్తి నిద్రలోనే చనిపోయారని పత్రికల్లోనే వచ్చింది. రేవంత్ రెడ్డి అంతులేని అబద్ధాలు చెబుతున్నారు. నెలకు రూ 6500 కోట్ల వడ్డీ కడుతున్నామని అబద్ధాలు చెబుతున్న సీఎమ్మని అన్నారు. కాగ్ నివేదిక ప్రకారం ఏ నెల కూడా 2600 కోట్లకు మించి వడ్డీ కట్టలేదు. మరి 6500 కోట్లు కడుతున్నామని సీఎం ఎందుకు అబద్ధాలు చెబుతున్నారు ? అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కనీసం ఇప్పుడైనా నిజాలు చెప్పాలి. అబద్ధాలు పదేపదే చెబితే నిజమవుతాయేమోనన్న భ్రమలో సీఎం ఉన్నారు. రాష్ట్ర ఆదాయంపై కూడా రేవంత్ రెడ్డి తప్పుడు లెక్కలు చెబుతున్నారు. ప్రతీ నెల 18 వేల కోట్ల ఆదాయం వస్తున్నదని సీఎం చెబుతున్నారు. కానీ కాగ్ ప్రకారం 12 వేల కోట్లకు మించి ఈ ఏడాది ఆదాయం రాలేదు. మరి ఈ అబద్ధపు లెక్కలు ఎందుకు చెప్తున్నట్లు ? ఎవరిని మభ్యపెట్టడానికి చెబుతున్నారు ? ఆదాయం పడిపోవడానికి ప్రధాన కారణం హైడ్రా . స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా 18 వేల కోట్ల ఆదాయం వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. కానీ హైడ్రా విధ్వంసం వల్ల దాని ద్వారా ఆదాయం 5800 కోట్లకు పడిపోయిందని అన్నారు.

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని సర్వనాశనం చేసే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం . ప్రధాన మంత్రిని కలిసిన ముఖ్యమంత్రి కొత్త విషయాలపై వినతులు ఇవ్వలేదు. బీఆర్ఎస్ హయాంలో ఎస్ఎల్బీసీ పనులే జరగలేదని సీఎం పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. కేసీఆర్ విశాల హృదయం తెలవాలంటే ఎస్ఎల్బీసీ విషయంలో అర్థమవుతుంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అసెంబ్లీ కమిటీ హాల్ లో ఈ ప్రాజెక్టుపై కేసీఆర్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ విషయంలో అప్పటి ప్రతిపక్ష నేత జానా రెడ్డికి ముందుపెట్టి కాంట్రాక్టరుకు 100 కోట్లు అడ్వాన్స్ ఇచ్చారు కేసీఆర్

కరోనా తర్వాత కాంట్రాక్టరు పనులు చేపట్టలేమంటే మళ్లీ 100 కోట్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ ది. టీడీపీ, కాంగ్రెస్ పార్టీలు 30 ఏళ్లలో ఈ ప్రాజెక్టుపై పెట్టిన ఖర్చు 3340 కోట్లు. కానీ కేవలం 10 ఏళ్లలో కేసీఆర్ పెట్టిన ఖర్చు 3890 కోట్లు. ఇంత ఖర్చు పెట్టి 11 కీమీ మేర టన్నెల్ తవ్వి చేస్తే ముఖ్యమంత్రి అబద్దాలు చెబుతున్నారు. సొంత జిల్లాలో సొంత ఊరు పక్కన విపత్తు జరిగితే పట్టించుకోకుండా సీఎం ఢిల్లీ వెళ్లారు. 8 మంది ప్రాణాలు చిక్కుకుంటే ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారానికి వెళ్లారు. ఉత్తరాఖండ్ లో టన్నెల్ లో కార్మికులు చిక్కుకుంటే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి వెళ్లి వాళ్లు ప్రాణాలతో బయటపడేవరకు అక్కడే ఉన్నారు. కానీ మన ముఖ్యమంత్రికి దేని మీదా సోయి లేదని అన్నారు.

రాష్ట్రానికి సంబంధించి పార్లమెంటులో ప్రధాని అడగరు... ఇక్కడ ముఖ్యమంత్రి అడగరు. ప్రధానిని కలిసిన రేవంత్ రెడ్డి పాత వినతులను కొత్తగా ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే పరిస్థితి లేదు. ఐరన్ లెగ్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నాలుగు ప్రాజెక్టులు కొట్టుకుపోయాయి. సుంకిశాల ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ కూలిపోతే ఇప్పటికీ అతీగతీ లేదు. ఖమ్మం జిల్లాలో పెద్దవాగు మీద మొత్తం ప్రాజెక్టు కొట్టుకుపోతే ప్రభుత్వం స్పందించలేదు. మెఘా కృష్ణా రెడ్డి కడుతున్న ప్రాజెక్టుల గురించి మాట్లావద్దన్నట్లుగా సీఎం వ్యవహరిస్తున్నారు. సుంకిశాల ప్రాజెక్టు మీద ఒకరు ఆర్టీఐ వేస్తే దేశ భద్రతకు సంబంధించిన విషయం కాబట్టి జవాబు ఇవ్వమని ప్రభుత్వం చెప్పింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు ముఖ్యమా... కాంట్రాక్టర్లు ముఖ్యమా అని ప్రశ్నించారు.

# మహిళపై అత్యాచారం, హత్య




**సంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:**సంగారెడ్డి జిల్లా లో దారుణం జరిగింది. సదాశివపేట శంభు లింగేశ్వర ఆలయం వెనకాల మహిళా మృతదేహం లభ్యమయింది. మహిళను అత్యాచారం చేసి హత్య చేసినట్లు స్థానికల అనుమానం. వస్త్రాలు లేకుండా, తలపై బండరాయితో కొట్టినట్లు మహిళ మృతదేహం పడివుంది. మహిళను దుండగులు రాత్రి అత్యాచారం, హత్య చేసి పారిపోయినట్లు అనుమానం. స్థానికలు పోలీసులకు, కుటుంబం సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న సదాశివపేట పోలీసులు, క్లూస్ టీం విచారణ ప్రారంభించారు. మృతదేహం నంది కంది గ్రామానికి చెందిన సార లక్ష్మిగా పోలీసులు గుర్తించారు.

## త్వరలో అందుబాటులోకి కొత్తపల్లి రైల్వే స్టేషన్



**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి:**కరీంనగర్ జిల్లా వాసులు ఏళ్లుగా ఎదురు చూస్తున్న కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే పనుల్లో భాగంగా ఈ మార్గంలోని రైల్వేస్టేషన్లు కొత్త సొబగులు సంతరించుకున్నాయి. కీలకమైన కొత్తపల్లి రైల్వే స్టేషన్ పనులు దాదాపు పూర్తి కావచ్చాయి.వచ్చే నెలలో ఈ స్టేషన్ దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రారంభించే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఈ స్టేషన్ ప్రారంభంతో జిల్లా వాసుల కల త్వరలో నెరవేరబోతుందని సంతోషం వ్యక్తపరుస్తున్నారు.

## పౌల్ట్రీ ఇండియా ఆధ్వర్యంలో ఘనంగా ప్రోటీన్ డే

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**మన శరీర ఎదుగుదలలో, ఆరోగ్యం విషయంలో ప్రొటీన్ కీలక పాత్ర పోషిస్తుందని ప్రొటీన్ అనేది శరీర నిర్మాణానికి, ఎదుగుదలకు ఎంతో దోహదం చేస్తుందని పౌల్ట్రీ ఇండియా అధ్యక్షులు ఉదయ్ సింగ్ బయాస్ అన్నారు. ప్రపంచ ప్రొటీన్ దినోత్సవం సందర్భంగా జూబ్లీహిల్స్లోని సంస్థ కార్యాలయంలో పౌల్ట్రీ ఇండియా, ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్మెంట్ మ్యాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్(ఐపీఈఎంఏ) ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయ్ సింగ్ బయాస్ మాట్లాడుతూ దేశంలో 73 శాంతి మంది ప్రొటీన్ లోపంతో బాధపడుతున్నారని జనాభాలో 17 శాతం మంది తక్కువ బరువు, వాటివల్ల కలిగే సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ ప్రతిరోజూ ఒక కిలో శరీర బరువుకు 0.8 గ్రాముల ప్రొటీన్ తీసుకోవాలని సిఫారసు చేసిందని ఒక గుడ్డు సగటున 6 గ్రాముల ప్రొటీన్ను అందిస్తుందని అన్నారు. గుడ్డులో అత్యంత విశేషమైన పోషకాలు లభ్యమవుతాయని అందువల్ల ప్రతి ఒక్కరు రోజు ఒక గుడ్డు తప్పనిసరిగా తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

## దుర్గమ్మను దర్శించుకున్న నటుడు సందీప్ కిషన్

ఇంద్రాకిలాద్రి విజయవాడ ఇంద్రకీలాద్రి పై అమ్మ వారిని హీరో సందీప్ కిషన్ దర్శించుకున్నారు. సందీప్ కిషన్ కొత్త సినిమా మజాకా మూవీ హిట్ అయిన సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. అమ్మ వారి ఆశీస్సులు ఎప్పుడు ఉండాలని కోరుకున్నాను. మూవీకి మంచి రెస్పాన్స్ వస్తుందని అన్నారు. తరువాత అయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు

## మావోయిస్టుల మందుపాతరను నిర్వీర్యం చేసిన పోలీసులు

సుక్మా జిల్లా పోలీసులను లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు మందుపాతరను అమర్చారు. సుక్మా జిల్లా కొంట పోలీస్ స్టేషన్ పరిధిలోని బండ అటవీ ప్రాంతంలో రోడ్డు పక్కన మందుపాతర అమర్చారు. పోలీసులు మందుపాతరను కనుగొని నిర్వీర్యం చేసారు.

## మార్కెట్ లోకి మల్టీ యుటిలిలీ ఈ స్కూటర్

హైదరాబాద్ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ న్యూమెరస్ మోటార్స్ ... మల్టీ యుటిలిటీ ఈ స్కూటర్ అందుబాటులోకి తీసుకువచ్చింది. హైదరాబాద్ తాజ్ డెక్కన్ హోటల్ లో న్యూమెరస్ మోటార్స్ ఈవీ స్కూటర్ వైస్ ప్రెసిడెంట్ సౌందరరాజన్ లాంచ్ చేశారు. అత్యాధునిక ఫీచర్ల తో రూపొందించిన ఇవి స్కూటర్ డ్యుయల్ బ్యాటరీతో పనిచేస్తుందని ఒకసారి ఛార్జింగ్ చేస్తే 140 కిలోమీటర్లు ప్రయాణించవచ్చున్నారు. ప్రస్తుతం 14 నగరాల్లో తమ నెట్వర్క్ విస్తరించామని.. 2026 నాటికి 170 మంది షోరూములు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

# కన్నుల పండుగల శివపార్వతుల కళ్యాణం

## భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు

## సంధ్యావేళలో ఘనంగా శివపార్వతుల రథోత్సవం.





తుగ్గలి మండల పరిధిలోని గల చెన్నంపల్లి గ్రామం నందు శివపార్వతుల కళ్యాణం పంచభూతాల సాక్షిగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో కన్నుల పండుగల గురువారం రోజున నిర్వహించారు. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని వేకువజాము నుండే శివునికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించిన అనంతరం వీరారెడ్డి, గుర్రప్ప దంపతుల ఆధ్వర్యంలో శివపార్వతులకు వేద పండితుల ఆధ్వర్యంలో కల్యాణాన్ని నిర్వహించారు.శివపార్వతుల కళ్యాణానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై,ప్రత్యేక అభిషేక పూజలను నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు.అనంతరం కందుల వ్యాపారస్తులు దస్తగిరి భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.చెన్నంపల్లి గ్రామ నీటి సంఘం అధ్యక్షులు సప్లయర్ గోపాల్ రెడ్డి శివపార్వతుల కళ్యాణానికి మరియు రథోత్సవ అలంకరణకు రెండున్నరకు క్వింటాళ్ల పూలను అందజేశారు. సాయంకాలం 5 గంటలకు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శివపార్వతుల రథోత్సవాన్ని గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు.గ్రామ ప్రజల ఐక్యమత్యంతో శివపార్వతుల కళ్యాణం మరియు రథోత్సవం కన్నుల పండుగల చెన్నంపల్లి గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు గోపాల్ రెడ్డి,మా భాష,రామయ్య,గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి లో రైతుల అందోళన

జగిత్యాల ధర్మపురి నియోజకవర్గం గొల్లపల్లి మండలం కేంద్రంలో సొసైటీలో యూరియా లేక రైతులు ధర్నాకు దిగారు. లైన్ లో ఆధార్ కార్డులు, పాస్ బుక్కులు..ద్రంలో సొసైటీలో యూరియా లేక ధర్నాకు రైతులు దిగారు. లైన్ లో ఆధార్ కార్డులు, పాస్ బుక్కులు పెట్టి వేచివుంటున్నారు.

## శివరాత్రి రోజు కొనేరులో దిగి గురుకుల విద్యార్థి గల్లంతు

### గురుకుల సిబ్బంది నిర్లక్ష్యం వల్లే తమ కుమారుడు గల్లంతయ్యాడని తల్లిదండ్రుల ఆవేదన

### విద్యార్థి కనిపించకపోవడంతో సహాయక చర్యలు నిలిపివేసిన సిబ్బంది



నాగర్ కర్నూల్ కల్వకుర్తి మండలం జయప్రకాశ్ నగర్ తండా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న ఐదుగురు విద్యార్థులు శివరాత్రి సందర్భంగా వెల్దండ గ్రామానికి చెందిన శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి ఆలయానికి వెళ్లారు. స్నానాల కోసం ఐదుగురు విద్యార్థులు ఆలయ కొనేరులో దిగగా ఈత రాకపోవడంతో ఒమేష్(16) గల్లంతయ్యాడు. సీసీ కెమెరాలు పరిశీలించిన అగ్నిమాపక సిబ్బంది అర్ధరాత్రి వరకు కోనేరులో నీళ్లు తోడినా విద్యార్థి దొరకలేదు. దీంతో సిబ్బంది ప్రస్తుతం సహాయక చర్యలు నిలిపివేశారు. విద్యార్థి తల్లిదండ్రులు ఘటనా స్థలానికి చేరుకొని గురుకుల సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే తమ కొడుకు గల్లంతయ్యాడని తమ కొడుకును కాపాడాలని వేడుకున్నారు.

## షార్ట్సర్క్యూట్తో డెకరేషన్ గోడౌన్లో భారీ అగ్ని ప్రమాదం

## సుమారు 10లక్షల మేర సామాగ్రి కాలి బూడిద

మహబూబాబాద్ గూడూరు మండల కేంద్రంలో బుధవారం రాత్రి మెరుగు భరత్ సౌండ్స్ అండ్ డెకరేషన్ టెంట్ హౌజ్ గోడౌన్లో విద్యుత్ సర్క్యూట్ తో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ప్రమాదవశాత్తు మంటలు చేలరేగడంతో గదిలో ఉన్న ఎల్ఈడీ లైటింగ్వైర్లు, సర్వీసు వైర్లు, సౌండ్ సిస్టం తదితర ఎలక్ట్రికల్ సామాన్లు వివిధ సరుకులు కాలి బూడిదయ్యాయి. సుమారు 10లక్షల మేర సామాగ్రి నష్టం వాటిలిందని బాధితులు తెలిపారు.....

# రాత్రి పూట హైడ్రా పెట్రోలింగ్




**మేడ్చల్ ప్రజాబలం ప్రతినిధి:**చెరువుల సంరక్షణకు హైడ్రా నైట్ పెట్రోలింగ్ కార్యక్రమాన్ని చేపట్టింది. బుధవారం రాత్రి తుర్కయంజాల్ మరియు పెద్ద అంబర్ పేట్ పరిధిలోని చెరువుల వద్ద హైడ్రా నైట్ పెట్రోలింగ్ చేసి చెరువులు పూడ్చకుండ చూస్తుంది. అర్ధ రాత్రి చెరువులలో మట్టి వేసి చెరువులు పుడుస్తున్నారు అని అర్ధరాత్రి తనిఖీలు చేశారు హైడ్రా సిబ్బంది. గత రెండు రోజుల క్రితం తుర్కయంజల్ లోని మాసన్ చెరువులో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు చెరువులో మట్టి పోయటం తో స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుతో హైడ్రా,ఇరిగేషన్,రెవెన్యూ అధికారులు మట్టిని పూడిక తీసి వేయటం జరిగింది...

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన సీఎం చంద్రబాబు..మంత్రి లోకేశ్

అమరావతి, ఉమ్మడి కృష్ణా గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నేడు ఎన్నికలు ఉండవల్లిలోని పోలింగ్ కేంద్రంలో ఓటేసిన చంద్రబాబు, లోకేశ్ ఈ ఎమ్మెల్సీ స్థానం కోసం బరిలోకి మొత్తం 25 మంది అభ్యర్థులు ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉండవల్లిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో చంద్రబాబు, లోకేశ్ తమ ఓటు వేశారు. ఇక ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కోసం మొత్తం 25 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అయితే, వీరిలో కేఎస్ లక్ష్మణరావు పీడీఎఫ్, ఆలపాటి రాజేంద్రప్రసాద్ కూటమి మధ్య ప్రధాన పోటీ నెలకొంది.

# మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు

సికింద్రాబాద్. మహిళలు విద్యను అభ్యసిస్తే కుటుంబమంతా విద్యావేత్తలుగా మారుతారని, భూగోళంలో మహిళలు సగ భాగమని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ వర్మ అన్నారు. ఈస్ట్ మారేడ్పల్లిలోని కస్తూరిబా డిగ్రీ కళాశాల 50వ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్ సి సి క్యాడేట్ల నుండి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. కస్తూరిబా డిగ్రీ పీజీ కళాశాల ప్రారంభమై 50 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఆయన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల కస్తూరిబా కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారితోపాటు ఈ వార్షికోత్సవంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు,బహుమతులు అందజేశారు.. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ వర్మ మాట్లాడుతూ కస్తూరిబా డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థినిలు ప్రతి ఏటా విద్యతోపాటు ఇతర కార్యక్రమాలలో గొప్ప మైలురాళ్లు అధిగమిస్తున్నారని కితాబిచ్చారు. మహిళా సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని మహిళలు అన్ని రంగాలలో గొప్పగా రాణిస్తున్నారని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశ విద్యార్థినిలు మహిళలు గొప్ప ఆవిష్కరణలు చేశారని ఆయన అన్నారు. స్వామి వివేకానంద జీవితాన్ని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని ఆయన బాటలో నడవాలని సూచించారు. మహాత్మా గాంధీ భార్య పేరిట నెలకొల్పిన ఈ కళాశాలలో విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వికసిత భారత్ లక్ష్యంగా దేశం దూసుకెళ్తుందని పేర్కొన్నారు.

## ఉదయగిరి ఆనకట్టలో మహిళ మృతదేహం కలకలం

ఉదయగిరి ఆనకట్టలో మహిళ మృతదేహం లభించింది. కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్యకు పాల్పడి వుండొచ్చని అనుమానం. మృతురాలు పువ్వాడి ధనలక్ష్మి గా గుర్తించారు. బుధవారం నుండి పువ్వాడ ధనలక్ష్మి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో ఉదయగిరి పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు అయింది. గురువారం ఉదయం ఉదయగిరి ఆనకట్టలో ధనలక్ష్మి మృతదేహం లభ్యం అయింది. రూసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిక తరలించారు పోలీసులు.

## పర్సు కోసం వెదికితే?.

విజయవాడ ఆర్టీసీలో రూ. 44.25 లక్షల నగదు పట్టుపడింది. అంతకుముందు తన పర్స్ పోయిందని ప్రయాణికురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. పర్సులో బంగారం, డబ్బు ఉన్నట్టు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. దాంతో పోలీసులు కృష్ణలంక దగ్గర బస్సు ఆపి తనిఖీలు జరిపారు. పర్స్ కనపడకపోగా మరోవ్యక్తి దగ్గర డబ్బులు దొరికాయి. పట్టుబడ్డ రూ.44.25 లక్షల నగదుపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

# కొనసాగుతోన్న కాళేశ్వరం కమిషన్ విచారణ హాజరైన ప్రస్తుత ఈఎన్సీ

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ , అన్నారం , సుందిళ్ల బ్యారేజీ నిర్మాణాల్లో అవకతవకలపై జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ విచారణ గడువును ప్రభుత్వం పొడిగించిన సంగతి తెలిసిందే.

ఈ మేరకు గురువారం హైదరాబాద్లోని బీఆర్కే భవన్లో ఉన్న కమిషన్ కార్యాలయంలో బహిరంగ విచారణ పున: ప్రారంభమైంది. గురువారం నేటి విచారణకు గజ్వేల్ ఈఎన్సీ హరిరాంతో పాటు మాజీ ఈఎన్సీ (జనరల్) మురళీధర్, కాళేశ్వరం మాజీ ఈఎన్సీ వెంకటేశ్వర్లు ), మాజీ ఈఎన్సీ (సీడీవో) నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఇప్పటికే వారంతా కమిషన్ ఎదుట బహిరంగ విచారణకు హాజరై కమిషన్ అడిగిన ప్రశ్నలకు తమ స్టేట్మెంట్తో పాటు అఫిడవిట్లు కూడా సమర్పించారు. అయితే, అనూహ్యంగా అఫిడవిట్, విచారణలో చెప్పిన విషయాలకు ఎక్కడ పొంతన లేనట్లుగా కమిషన్ సభ్యులు గుర్తించారు.

ఈ నేపథ్యంలో వారిని మరోసారి విచారించాలంటూ కమిషన్ వారిని విచారణకు రావాలంటూ సమాచారం అందజేసింది. దీంతో ఈఎన్సీలు మరోసారి బహిరంగ విచారణకు హాజరయ్యారు. కాగా కాళేశ్వరం కమిషన్ ఇప్పటి వరకు 109 మందిని విచారించింది. ప్రాజెక్టు నిర్మాణంలో భాగస్వాములైన ఇంజినీర్లు, సీసీ డిజైన్లు, ఓఅండ్ఎం ఇంజినీర్లు, నిర్మాణ ఏజెన్సీ ప్రతినిధులు సమర్పించిన అఫిడవిట్లపై బహిరంగ విచారణ పూర్తి చేసింది. క్షేత్రస్థాయిలో పని చేసిన ఇంజినీర్లు, ఇరిగేషన్శాఖకు సంబంధించి పూర్వ, ప్రస్తుత సెక్రటరీలు, కమిషన్ ఎదుట అఫిడవిట్లు దాఖలు చేసిన రిటైర్డ్ ఇంజినీర్లు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోల స్టేట్మెంట్లను రికార్డ్ చేసింది. మొత్తం 400 పేజీలతో నివేదికను సిద్ధం చేసినట్లుగా ప్రాథమికంగా తెలుస్తోంది.

# చిగురుమామిడిలో స్వల్ప ఉద్రిక్తత

**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి:**ఎమ్మెల్సీ పోలింగ్ సందర్భంగా చిగురుమామిడి లో స్వల్ప ఉద్రిక్తత ఏర్పాడింది. కాంగ్రెస్ నాయకులు డబ్బులు పంచుతున్నారని బిజేపి ఆందోళనకు దిగింది. చిగురుమామిడి పోలింగ్ స్టేషన్ సమీపంలో వాహనాన్ని బిజేపి కార్యకర్తలు పట్టుకున్నారు. కారులో మూడు నెంబర్ ప్లేట్లు ఉండడంతో పలు అనుమానాలకు దారి తీసాయి. డబ్బులు పంచుతున్నారని ఆరోపిస్తూ బీజేపీ నేతలు ఆందోళనకు దిగారు. కారును సీజ్ చేయాలని డిమాండ్ చేసారు. ఈ నేపథ్యంలోఒ కాంగ్రెస్, బిజెపి నాయకుల మధ్య వాగ్వివాదం జరిగింది. చివరకు పోలీసులు వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు.

## అమీన్ పూర్ లో ఓటింగ్

**సంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:**జిల్లా అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో మండల పరిషత్ ప్రైమరీ స్కూల్లో పట్టభద్రుల పోలింగ్ గ్రాడ్యుయేట్ ఓటర్లు కేంద్రంలో బారులు తీరారు,. తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలీసులు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా 144 సెక్షన్ తో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసారు..

## జిల్లా కేంద్రంలో యూనియన్ మధ్య వివాదం

**ఖమ్మం ప్రజాబలం ప్రతినిధి:**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఖమ్మం జిల్లా కేంద్రంలో యూనియన్ల మధ్య వివాదం చోటుచేసుకుంది .దీంతో పోలింగ్ కేంద్రం వద్ద స్వల్ప ఉద్రిక్తత నెలకొంది... .పోలింగ్ కేంద్రం బయట యూనియన్ల నేతలు టెంట్లు వేసుకున్నారు. అయితే ఈ టెంట్ల దగ్గర యూనియన్ నేతలు ఫ్లెక్సీలు పెట్టడంతో వివాదం ప్రారంభమైంది. ప్రధానంగా యుటిఎఫ్ .. బిజెపి అనుబంధ సంస్థ అయిన టిపియూఎస్ యూనియన్ల మధ్య ఫ్లెక్సీల గొడవ ప్రారంభం అయ్యింది.. యుటిఎఫ్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ఫ్లెక్సీ పెట్టడంతో బిజెపి నేత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటోని తమ కు సంబంధించిన యూనియన్ నాయకులు పెట్టారు .దీంతో ఫ్లెక్సీల మధ్య వివాదం చివరికి పోలీసులు రంగ ప్రవేశం చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. యిక్కడ నినాదాలు హోరు కొనసాగింది. అయితే రాజకీయ పార్టీలకు సంబంధించిన వారిని ఇక్కడి నుంచి పంపించి వేయాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి రాజకీయ పార్టీ నాయకులందరినీ అక్కడి నుంచి పంపించి వేశారు. ఈ సందర్భంగా ఇరు యూనియన్ ల మధ్య వివాదం నెలకొంది..

# హైదరాబాద్లో బంగ్లాదేశీయుల అక్రమ కార్యకలాపాలు

## ఎమ్మెల్యే రాజా సింగ్ ట్వీట్



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ నగరంలో మరోసారి బంగ్లాదేశీయులు అక్రమ కార్యకలాపాలు చేస్తూ పట్టుబడ్డారని ఎమ్మెల్యే రాజా సింగ్ ట్వీట్ చేశారు. ఆయన తన ట్వీట్లో "నకిలీ హిందూ పేర్లను ఉపయోగించి బంగ్లాదేశ్ నుంచి పశ్చిమ బెంగాల్ నుంచి హైదరాబాద్లో రోహింగ్యాలు చొరబడ్డారు. అలాగే వారు ముంబై, బెంగళూరు, చెన్నై, కోల్కతా వంటి ప్రధాన నగరాల్లో వ్యాపించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగా, హైదరాబాద్ పాతబస్తీ అక్రమ బంగ్లాదేశీలు, రోహింగ్యాలకు బలమైన కోటగా మారింది. అక్రమంగా దేశంలోకి చొరబడిన వీరు సెక్స్ రాకెట్, మానవ అక్రమ రవాణాకు పాల్పడినట్లు ఈ రోజు వెల్లడైంది. ఇలాంటి ఘటనలపై పాతబస్తీలోని ముస్లిం నాయకులు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఇది అందరూ ఆలోచించాల్సిన సమయం.. అక్రమ చొరబాట్లు కేవలం భద్రతకు ముప్పు మాత్రమే కాదు. హైదరాబాద్ భవిష్యత్తు పై దాడి. తెలంగాణ వ్యాప్తంగా అక్రమ చొరబాటుదారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడానికి ఐపీఎస్ అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయాలి." అని తన ట్వీట్ ద్వారా ఎమ్మెల్యే రాజా సింగ్ డిమాండ్ చేశారు. కాగా బుధవారం సాయంత్రం హైదరాబాద్ కమిషనర్ టాస్క్ ఫోర్స్ , సౌత్ జోన్ టీమ్, చాదర్ఘాట్, ఖైరతాబాద్ పోలీసులు ఏకకాలంలో చాదర్ఘాట్, ఖైరతాబాద్లోని అక్రమ వ్యభిచార గృహాలపై దాడులు నిర్వహించి (18) అక్రమ వలసదారులను అరెస్టు చేశారు. వీరంతా పశ్చిమ బెంగాల్ కు చెందిన వారిగా పోలీసులు గుర్తించినట్లు తెలిపారు.

# వేల కోట్ల రూపాయలను విదేశాలకు తరలుతున్నాయి

**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి:** దుబాయ్ లో కేదార్ మృతి రాష్ట్రంలో సంచలనంగా మారిందని ద మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కేదార్ జూబ్లీ హిల్స్ లో గతంలో పబ్ లను నడిపిన వ్యక్తి. గతంలో డ్రగ్స్ కేసులో దొరికిండు. ఆయన తో పాటు డ్రగ్స్ లో ఉన్న వ్యక్తులు ఎవరో తెలియాలని అయన అన్నారు. తెలంగాణ లో సంపాదించిన అక్రమ సంపాదన వేల కోట్లు దుబాయ్ తరలించారు. అక్రమ డబ్బులు ఎవరు దుబాయ్ కి తరలించారో ప్రజలకు తెలియాలి. కేంద్ర,రాష్ట్ర దర్యాప్తు సంస్థలతో దర్యాప్తు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నా. గత ప్రభుత్వంలో ఉన్న బినామిలు ఇప్పుడు ఎక్కడికి పోయారో తెలియాలి. వెలకోట్లు విదేశాలకు తరలిపోతుంటే రాష్ట్రంలో విచారణ సంస్థలు ఏం చేస్తున్నాయి. ప్రభుత్వం ఏర్పడి 14నెలలు అవుతున్నా విచారణ సంస్థలు ఇప్పటి వరకు ఒక్క హవాలా వ్యక్తి ని కూడా పట్టుకోలేదు.డ్రగ్స్ దందాలో సినీ ప్రముఖుల ప్రమేయం ఉందని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికైన హవాలా దందా పై యాక్షన్ తీసుకోకపోతే భవిష్యత్తులో తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు.

సినీ ప్రముఖులకు విజ్ఞప్తి

సినీ ప్రముఖులు బ్రాండ్ అంబాసిడర్ పేరుతో సంపాదించిన సొమ్ము విదేశాలలో పెట్టుబడులు పెడుతున్నారు. చీటర్స్ చేతిలో సూపర్ స్టార్స్ మోసపోతున్నారు. సంపాదించిన సొమ్ముతో కొంత తెలంగాణ కు కేటాయించాలని కోరుతున్న. తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థను అభివృద్ధి చేస్తుంది. మీ సంపాదనలో కొంత తెలంగాణ విద్యానిది కి కేటాయించండి. తెలంగాణ పిల్లల భవిషత్తు ను అందంగా తీర్చి దిద్దాదానికి సహకరించండి. ఇప్పటికైన యాక్షన్ తీసుకోకపోతే భవిషత్తులో తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు.

# మదర్ డైరీ భూములమ్ముతున్నారు

**నల్గోండ ప్రజాబలం ప్రతినిధి:**నల్లగొండ రంగారెడ్డి జిల్లా పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం మదర్ డైరీ భూములను అమ్మి డైరీనీ నడిపే ప్రయత్నం ఇప్పుడున్న ఛైర్మెన్ చేస్తున్నాడు అని మాజీ ఛైర్మెన్ లింగాల శ్రీకర్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడలోనీ ఆయన నివాసం లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గతంలో నేను ఛైర్మెన్ గా నియామకం చేపట్టే సమయంలో రైతులకు మూడు నెలల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి.దీనికి తోడు మున్సిపల్ బిల్లులు,కరెంటు బిల్లు కూడా పెండింగ్ లో ఉన్నాయి.అలాంటి పరిస్థితి లో ఉన్న డైరీలో 5 కోట్ల నిధులతో మిషనరీస్ ను అరేంజ్ చేసి మదర్ డైరీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశామని తెలిపారు. మదర్ డైరీలో 250 మంది ఎంప్లాయిస్ ను పర్మినెంట్ చేశాడు అంటూ నాపై అభియోగాలు లేపడం చాలా విచారకరం. ఒక ఉద్యోగ నియామకం చేపట్టాలంటే బోర్డు మెంబర్స్, డైరెక్టర్స్, ఏ ఓ ఇలా అనేక మంది ఆమోదం పొందిన తరువాత నే వారిని పర్మినెంట్ చేస్తారు.కానీ కొందరు నాపై అసత్య ప్రచారం చేస్తున్నారు. దీన్ని మానుకోవాలి అన్నారు. డైరీ లో ఉన్న నిధులను ఉపయోగించి ఉత్పత్తుల ద్వారా వచ్చిన ఆదాయంతో డైరీని నడపాలి తప్పా డైరీ ఆస్తులను అమ్మే పరిస్థితి కుదరదు అని హెచ్చరించారు. డైరీ పై ఉన్నటువంటి ఆస్తుల విలువ రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉంటుంది.కాబట్టి ఇలాంటి ఆలోచనలు మానుకోవాలి.డైరీ ఆదాయాన్ని పెంచే మార్గాలు ఆలోచించి రైతులను,ఉద్యోగస్తులకు కాపాడుకోవాల్సిన అవసరం ఇప్పుడున్న ఛైర్మెన్ పై ఉంది అని పేర్కొన్నారు.

# భూ కబ్జాదారులను కాపాడుతూ పేదల కడుపు కొట్టాలని చూస్తారా ఖబర్దార్

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్బారెడ్డి

బద్వేలు భూ కబ్జాదారుల ముడుపులకు అమ్ముడుపోయి పేదలు వేసుకున్న గుడిసెలను తొలగించాలని రెవెన్యూ అధికారులు ప్రయత్నిస్తారా ఖబర్దార్ అంటూ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్బారెడ్డి రెవిన్యూ అధికారులను హెచ్చరించారు

పేదల ఇల్లు కూల్చి పెద్దలకు కట్టబెట్టాలనే రెవిన్యూ అధికారుల ప్రయత్నాన్ని విరమించుకోవాలని పేదలు వేసుకున్న చోటనే పట్టాలు ఇవ్వాలని రెవిన్యూ అధికారులకు వ్యతిరేకంగా ఏడవ రోజు జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్బారెడ్డి దీక్షలో కూర్చున్న బద్వేల్ రూరల్ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానియేల్ కు దండ వేసి దీక్షలను ప్రారంభించి ప్రసంగించడం జరిగింది

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

స్మశానానికి కాలనీకి సంబంధమే లేకపోయినప్పటికీ పేదలను ఇక్కడ ఉండనీయకూడదు అన్నటువంటి దుర్మార్గమైన ఆలోచనతో భూకబ్జాదారులు గ్రామస్తులను రెచ్చగొట్టి కాలనీవాసులకు గ్రామస్తులకు మధ్య గొడవలు సృష్టించారని, వీరికి మద్దతుగా రెవెన్యూ పోలీసు యంత్రాంగం దగ్గర ఉండి కాలనీలో శవాన్ని బూడుస్థాపన చేయడం ఇంతకంటే దౌర్భాగ్యమైన పరిస్థితి ఎక్కడా చూడలేదని వారన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ స్మశానాలను కాపాడుతుందని, ప్రతి గ్రామంలో స్మశానాలను ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాలు చేస్తున్నదని ఈ విషయం గుర్తించాలన్నారు. భూ కబ్జాదారులు తప్పుడు ప్రచారం చేసినంత మాత్రన అబద్ధం నిజం కాదన్నారు.


భాకరాపేట సిపిఐ కాలనీ చుట్టూ ఆక్రమణలేనని అవి మీ కంటికి కనపరడలేదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు బద్వేల్ పట్టణంలో నియోజకవర్గంలో వందల ఎకరాలు కబ్జాలకు గురైనటువంటి స్థలాలను సర్వే నెంబర్లతో సహా రెవెన్యూ అధికారులకు భారత కమ్యూనిస్టు పార్టీ తెలియజేయడం జరిగిందని ఇప్పటివరకు గత ప్రభుత్వంలో కబ్జాకు గురైనటువంటి ప్రభుత్వ భూములను ఒక్క ఎకరమైన స్వాధీనం చేసుకున్నారా అని ప్రశ్నిస్తున్నాం ,గత ప్రభుత్వంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను రద్దుచేసి స్వాధీరపరచుకొనుటకు మీ పచ్చ ఇంకి పనిచేయడం లేదా ,లేక పచ్చ నోట్లకు అమ్ముడుపోయారా,

నిలువ నీడలేని నిరుపేదలు ప్రభుత్వ భూమి రెండు సెంట్లు ఆక్రమించి చిన్నపాటి ఇల్లు కట్టుకొని ఎలాంటి మౌలిక వసతులు లేకపోయినప్పటికీ కాపురాలు చేస్తుంటే వారికి మౌలిక వసతులు కల్పించకపోవడంతో పాటు వారి ఇళ్ళను కూల్చాలని చూస్తారా ఖబర్దార్ రెవెన్యూ అధికారుల రా ,భాకరాపేట సిపిఐ కాలనీ లో నివసిస్తున్న పేద ప్రజల జోలికి వస్తే జిల్లా వ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మలుస్తామని సిపిఐ గా హెచ్చరిక జారీ చేస్తున్నాం

ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు జిల్లా ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇవ్వడం మానుకొని, ఎకరాలకు ఎకరాలు ఆక్రమించుకుని కోట్లు సొమ్ము చేసుకుంటున్న కబ్జా రాయుళ్లను అరెస్టు చేసి వారిపై కేసులు నమోదు చేయాలని ,వారు ఆక్రమించుకొని కోట్లు సమ్మేసుకున్నటువంటి ప్రభుత్వ భూమి స్వాధీన పరచుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అలాగే పేద ప్రజలు ఎక్కడైతే నివాసం ఉంటున్నారో అక్కడ పట్టాలు మంజూరు చేసి పక్కా గృహాలు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. లేనిపక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని వారు తెలిపారు

ఈ దీక్షలకు మద్దతు తెలిపిన దళిత వేదిక జాతీయ నాయకులు రెడ్డన్న రాష్ట్ర నాయకులు నారాయణ మాట్లాడుతూ కాలనీలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలపై దాడులు జరుగుతూనే ఉన్నాయని వీటిని అరికట్టడంలో పోలీస్ రెవెన్యూ యంత్రాంగం విఫలమన్నారు మీ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మీ పోరాటానికి మద్దతుగా నిలుస్తామని వారు తెలిపారు.

# హుస్నాబాద్ లో ఓటు వేసిన మంత్రి ప్రభాకర్



**సిద్దిపేట ప్రజాబలం ప్రతినిధి:**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా హుస్నాబాద్ టౌన్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) లో మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. వేరు వేరు క్యూలైన్ల లో నిలబడి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పట్టబద్రునిగా ఓటు హక్కు వినియోగించు కున్న.. మిగతా పట్టభద్రులు అందరి విధిగా ప్రజాస్వామ్యంలో ఓటుకు ఉన్న విలువ ఆధారంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి తెలంగాణ కు రావాల్సిన ప్రాజెక్టు ల పై మాట్లాడారు. తెలంగాణకు రావాల్సిన ప్రాజెక్టులు గత 10 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, బీఆర్ఎస్ పార్టీ మమ్మల్ని సంప్రదించలేదు రాష్ట్రానికి ఏం కావాలో అడగలేదు.. ముఖ్యమంత్రి ప్రధాని వస్తే కలవడంలేదు, రాష్ట్ర మంత్రులు కేంద్ర మంత్రులను కలిసి ఏమేమి కావాలో అడుగుతలేరు అనే కారణంతో 10 సంవత్సరాలు నడిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ముఖ్యమంత్రి గారు, మంత్రులు ఎంపీలు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని ఫెడరల్ సిస్టం లో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అనే సంబంధాల దృశ్య రాష్ట్రానికి అవసరమైన అన్ని ప్రాజెక్టులు అడుగుతున్నాం. రాష్ట్రానికి రావాల్సిన ఏ ప్రాజెక్టు రాకపోయినా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి బాధ్యులువారు ఆపుతున్నట్లు ప్రజలు భావించాల్సి వస్తుంది. ఇప్పటి వరకు మెట్రో మలిదశ ,మూసి ,నీతీతీ అవతల ట్రిపుల్ ఆర్ ,హైదరాబాద్ తాగు నీటి సమస్య ఇతర కార్యక్రమాలకు సంబంధించి ఉపాధి అవకాశాలు మెరుగుపడే అంశాలకు సంబంధించి అనేకమైన ప్రాజెక్టులు కేంద్రానికి సమర్పించాం. కేంద్రం తెలంగాణ రాష్ట్ర విభజనకు సంబంధించిన హామీలు నెరవేర్చాల్సి ఉంది. 10 సంవత్సరాలుగా బీఆర్ఎసక్ ప్రభుత్వం మిమ్మల్ని అడుగుత లేదని కారణం చూపారు. మేము కాలికి బట్ట కట్టుకొని కేంద్రం చుట్టూ తిరుగుతున్నాం. ఇవి రాకపోతే మా బాధ్యత అని ఉల్టా దాడి చేస్తున్నారు. కేంద్రంలో ఉన్న అధికార పార్టీ మంత్రులుగా మీరు ఈ రాష్ట్ర ప్రయోజనాల కనుగుణంగా రాష్ట్ర ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రానికి నిధులు తేవాల్సిందేనని అన్నారు. నిధులు తేకపోతే ఈ రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని అసమర్థులుగా చూస్తారు. మీరు బీఆర్ఎస్ బ పార్టీ వేరు కాదు అని గమనించాల్సి వస్తుంది. మీరు బిఆర్ఎస్ పార్టీ కలిసి ఇప్పుడు జరుగుతున్న పరిస్థితుల్లో ఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తి అని ముందు నుండి చెబుతున్నాం. తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి మేము తెలంగాణ ప్రభుత్వముగా ప్రతి రూపాయి జీఎస్టీ ప్రతి పన్ను రూపములో ఎక్కడ తేడా రానివ్వడం లేదు. కానీ తెలంగాణ ప్రయోజనాలకు పై కూడా అంతే స్థాయిలో గట్టిగా కొట్లాడుతాం. తెలంగాణ కు ప్రతి ప్రాజెక్టు తేవాల్సిన బాధ్యత కిషన్ రెడ్డి ది లేదంటే భవిషత్ లో తీవ్ర పోరాటాలు జరుగుతాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్ గా తీసుకున్న కుల సర్వే పై మొదటి వారంలో శాసన సభలో చట్టం చేసి రాజకీయ విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు చేసే తీర్మానాన్ని కేంద్రం ఎప్పుడైతే ఈ బీసీ కి సంబంధించి మీరు షెడ్యూల్లో మార్చుకున్నారో అదేవిధంగా దీనిని కూడా దాని మాదిరిగానే మార్చలిసిందే. రాజకీయ కారణం చూపిస్తే సరిపోదు. గుజరాత్ లో ప్రధాని స్టేట్మెంట్ ఉంది కానీ మాదిరిగానే రిజర్వేషన్లు ఇస్తున్నామని చెప్పారు. తప్పుడు ప్రచారాలు చేసి మత పరమైన పబ్బం గడుపుతున్నారు. క్రికెట్ లు పాకిస్తాన్ ఇండియా అంటూ రాజకీయాలు రెచ్చగొడుతున్నారు. మాకు తెలంగాణ ప్రయోజనాలు ప్రజల అభివృద్ధి ముఖ్యం. తమిళనాడు అన్ని రాజకీయ విభేదాలు ఉన్న అభివృద్ధి ప్రయోజనాలు విషయంలో అందరి మాట ఒక్క మాట మీద ఉంటారు. తెలంగాణకు సంబంధించిన ప్రయోజనాల విషయంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తో కేంద్రంలో ఉన్న బీజేపీ కలిసి వచ్చి పెద్దన్న పాత్ర పోషించి నిధులు కేటాయించే ప్రయత్నం చేయాలి వారి బాధ్యత లేదంటే తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం చూస్తూ ఊరుకోదని అన్నారు.

కేటీఆర్ మాటలు వింటే నవ్వుతున్నారు. ఢిల్లి లో కాంగ్రెస్ ఓడిపోతే ట్వీట్ చేస్తున్నారు.. పంటలు ఎండిపోతే ట్వీట్ చేస్తున్నారు. అందరూ మంచిగా ఉండలని సమృద్ధిగా వర్షాలు ఉండలని నిన్ననే శివరాత్రి మొక్కుకున్నాం. అందరూ మంచిగా ఉండలని మొక్కుకో వర్షాలకు ఎవరు ఏం చేయలేరు. ఈ ప్రభుత్వం తాగు సాగు నీటికి చర్యలు తీసుకుంటుందని అన్నారు.

# కృష్ణ బేసిన్ లోని ప్రాజెక్ట్ లను గత బీఆర్ఎస్ పాలకులు కావాలనే నిర్లక్ష్యం చేశారు

**దక్షిణ తెలంగాణ ప్రాజెక్ట్ లు దశాబ్దకాలంగా గత ప్రభుత్వంలో వివక్షకు గురయ్యాయి**

**ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ గురించి ప్రశ్నించే హక్కు, మాట్లాడే నైతిక అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదు**

**బీఆర్ఎస్ నేతలు శవాల మీద పేలాలు ఏరుకునే ప్రయత్నం చేస్తున్నారు**

**గత ప్రభుత్వ తప్పిదాలకు మాపై అభాంఢాలు వేయడం సరికాదు**

**బీఆర్ఎస్ హాయంలోనే ఎస్ఎల్బీసీ పూర్తి చేసి ఉంటే ఇవాళ ఈ పరిస్థితి వచ్చేది కాదు**

**సొరంగంలో చిక్కుకున్న వారిని బయటకు తెచ్చేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్నాం**



కృష్ణ బేసిన్ లోని సాగునీటి ప్రాజెక్ట్ లను గత బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యం చేసిందని, మళ్ళీ ఇప్పుడు వచ్చి మాపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బీఆర్ఎస్ నాయకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే మెఘారెడ్డి, ఎంపీ మల్లురవితో కలిసి మంత్రి జూపల్లి మీడియా సమావేశంలో మాట్లాడారు.

దక్షిణ తెలంగాణ వరప్రదాయిని లాంటి పాలమూరు- రంగారెడ్డి, ఎస్ఎల్బీసీ వంటి ప్రాజెక్ట్ లను పూర్తి చేయడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. కృష్ణ బేసిన్ లోని సాగునీటి ప్రాజెక్ట్ లను పూర్తి చేయాలనే చిత్తశుద్ధి గత ప్రభుత్వానికి లేదని, ఉద్దేశపూర్వకంగా ఈ ప్రాంత ప్రాజెక్ట్ లకు నిధులు కేటాయించకుండా పనులను పెండింగ్ పెట్టారని ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్వాహకం వల్ల ప్రతి సంవత్సరం 100 టీఎంసీల నీటిని నిలువ చేసుకునే సామర్థ్యాన్ని దక్షిణ తెలంగాణ ప్రాజెక్ట్ లు కోల్పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో మంజూరైన ప్రాజెక్ట్ లను నిర్లక్ష్యం చేసిన మాటా వాస్తవం కాదా? ,ఈ ప్రాంత ప్రాజెక్ట్ లను పూర్తి చేయకుండా.. దక్షిణ తెలంగాణను ఎడారిగా మార్చింది బీఆర్ఎస్ కాదా? అని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్ట్ లను పూర్తి చేస్తే కాంగ్రెస్ కు ఎక్కడ పేరొస్తుందని పెండింగ్ లో పెట్టారా? అని అన్నారు

ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ గురించి ప్రశ్నించే హక్కు, మాట్లాడే నైతిక అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదన్నారు. బీఆర్ఎస్ తొమిదన్నర ఏళ్ల తమ పాలనలో ఎందుకు ఎల్ఎల్బీసీ పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ఎస్ఎల్బీసీని సందర్శించే నైతిక హక్కు హరీష్ రావు లాంటి బీఆర్ఎస్ నేతలకు లేదని స్పష్టం చేశారు.

అప్పుడే మీరు ఈ ప్రాజెక్ట్ ను పూర్తి చేసి ఉంటే ఇవాళ ఈ పరిస్థితి వచ్చేది కాదని చెప్పారు. సొరంగంలో చిక్కుకున్న 8 మందిని బయటకు తెచ్చేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్నామని, 11 సంస్థలకు చెందిన వివిధ రంగాల నిపుణుల పర్యవేక్షణలో ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, ఇవాళ లేదా రేపటిలోగా సహాయక చర్యలు పూర్తి అవుతాయనే ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎస్ఎల్బీసీ సంఘటన స్థలాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శించలేదని బీఆర్ఎస్ నేతలు చిలుక పలుకులు వల్లిస్తున్నారని, గతంలో కొండగట్టు బస్సు ప్రమాదం, పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్ట్ లో ప్రమాదం, శ్రీశైలం పవర్ హౌజ్ లో ప్రమాదాలు జరిగినప్పుడు కేసీఆర్ కనీసం బయటకు రాలేదని పేర్కొన్నారు.

ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ వయబుల్ కాదని, ఆర్థిక ప్రయోజనాలు నెరవేరవని గతంలో కేసీఆర్ మాట్లాడారని, కానీ కాళేశ్వరం లాంటి ప్రాజెక్ట్ నిర్వహణ, విద్యుత్ వినియోగానికి వేల కోట్ల రూపాయాలు ఖర్చవుతున్నాయని, దాంతో పొల్చుకుంటే ఎస్ఎల్బీసీ రూ. 4 వేల కోట్ల వ్యయంతో 20 టీఎంసీల నీటిని వాడుకుని 3 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వవచ్చని, నీటిని పంపింగ్ చేయాల్సిన అవసరం లేదని, తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నాలు మానుకోవాలని, శవ రాజకీయాలు చేయొద్దని బీఆర్ఎస్ నేతలకు హితవు పలికారు.

# చిట్టీల పేరిట రూ.100 కోట్ల మోసం



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**పైసా పైసా కూడబెట్టి చిట్టీలు వేసుకున్న సభ్యులను నిండా ముంచి నిర్వాహకుడు పరారయ్యాడు. ఏకంగా రూ.100 కోట్లకు పైగా సొమ్ము చెల్లించకుండా ఉడా యించాడు. బాధితుల అనంతపురం జిల్లా యాడికి మండలం చందన లక్ష్మీంపల్లి గ్రామానికి చెందిన పుల్లయ్య, భూలక్ష్మి దంపతులు 18 సంవత్సరాల కిందట నగరానికి రాగా ప్రస్తుతం బీకేగూడ రవీంద్రానగర్ కాలనీ సమీపాన సీ- టైపు కాలనీలో నివాసముంటున్నారు. చదువు లేకపోవ డంతో పుల్లయ్య కొన్ని నెలలు అడ్డాకూలీగా పనిచేశాడు. స్థానికులతో పరిచయాలు పెంచుకొని కూలి పని మానేసి 15 సంవత్సరాలుగా చిట్టీల వ్యాపారాన్ని నిర్వ హిస్తున్నాడు. రూ.5 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు చిట్టీలను నిర్వహించేవాడు. తొలుత గుడిసెల్లో నివాస మున్న పుల్లయ్య కొద్దికాలంలోనే కోటీశ్వరుడిగా

చిట్టీలు కట్టిన వారికి ఈనెల 23 నుంచి 26వ తేదీ లోపు డబ్బులు ఇస్తానని చెప్పిన పుల్లయ్య 21నే కుటుంబ సభ్యులతో కలిసి పరారయ్యాడు. వారు తమ సెల్ఫోన్లను స్విచ్ఎఫ్ చేశారు. బుధవారం మధ్యాహ్నం వరకు దాదాపు 700 మందికి పైగా బాధితులు అతడి నివాసం వద్దకు చేరుకుని పరస్పరం గోడు వెళ్లబోసుకు న్నారు. కొందరు మహిళలు కన్నీరు పెట్టుకున్నారు. బాధితుల లెక్క ప్రకారం రూ.100 కోట్లకు పైగా చెల్లిం చకుండా పుల్లయ్య ఉడాయించాడు. ఇంకా చాలా మంది బాధితులు ఉండడంతో ఈ మొత్తం మరింత పెరిగే అవకాశముంది. పుల్లయ్య ఇంట్లో నగదు లెక్క పెట్టేం దుకు 5 యంత్రాలు కూడా ఉన్నాయని బాధితులు తెలి పారు.

# అంగరంగా వైభవంగా రథోత్సవ వేడుకలు

**పెద్దఎత్తున హాజరై మొక్కులను తీర్చుకున్న భక్తులు.**

**భక్తులకొరకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు.**



తుగ్గలి: మండల పరిధిలోని గల ఉప్పర్ల గ్రామ సమీపంలోని గల బోడబండ పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ పకీరప్ప గురు స్వాములు,శ్రీ యల్లప్ప గురుస్వాములు మరియు శ్రీ ఆంజనేయులు తాత వారి రథోత్సవ వేడుకలు అశేష జనవాహిని మధ్య గురువారం రోజున ఘనంగా నిర్వహించారు.ముందుగా ఉదయం శ్రీ పక్కీరప్ప స్వామి,శ్రీ యల్లప్ప స్వామి,శ్రీ ఆంజనేయులు తాత ఉత్సవమూర్తులు అప్పా నారాయణ స్వామి ఆధ్వర్యమున గంగాస్నానం నిర్వహించారు.అనంతరం పెరవలి గ్రామము గవ్వల గురునాథము, మొలగవెల్లి గ్రామ వాస్తవ్యులు శ్రీ రంగన్న తాత,శ్రీ పక్కీరప్ప తాత భక్తాదులు మరియు హైదరాబాద్ శ్రీరాములు గార్లు చేత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.సంధ్యావేళలో నిర్వహించిన శ్రీ పకీరప్ప గురు స్వాములు,శ్రీ యల్లప్ప గురుస్వాములు మరియు శ్రీ ఆంజనేయులు తాత వారి రథోత్సవ వేడుకలకు భక్తులు,ప్రజలు

పెద్దఎత్తున హాజరై మొక్కులను తీర్చుకున్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ధర్మకర్త అప్పా వేణు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పత్తికొండ అర్బన్ సీఐ జయన్న పత్తికొండ,జొన్నగిరి పోలీస్ సిబ్బందితో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి భీమన్న,అప్పా చంద్రశేఖర్,అప్పా నారాయణ స్వామి, నీలా ప్రసాద్,నీలా మనోహర్, సుంకప్ప,భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ నిర్లక్ష్యం,సమన్వయ లోపంతో ప్రమాదంలో కార్మికుల ప్రాణాలు.

**మంత్రులకు పర్యాటక కేంద్రంగా మారిన ఎస్ఎల్బీసీ టన్నెల్**

**ఎస్ఎల్బీసీ టన్నెల్ సందర్శనకు అనుమతి నిరాకరణ**

**రోడ్డుపై మాజీ మంత్రులు హరీష్ రావు,నిరంజన్ రెడ్డి బైఠాయింపు**




**వనపర్తి ప్రజాబలం ప్రతినిధి:** ఎస్.ఎల్.బి.సి టన్నెల్ ప్రమాద స్థలిని పరిశీలించడానికి వెళ్లిన బి.ఆర్.ఎస్ బృందాన్ని అడ్డుకోవడంతో హరీష్ రావు,నిరంజన్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,డాక్టర్. లక్ష్మారెడ్డి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం,సమన్వయ లోపంతో అమాయకులైన 8మంది కార్మికుల ప్రాణాలు ప్రమాదంలో పడ్డాయని వారి పట్ల కుటుంబ సభ్యులు,ప్రజలు తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్న ప్రభుత్వం మాత్రం మీన మేషాలు లెక్కిస్తూ నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు టన్నెల్ లో చిక్కుకొని 6రోజులు గడుస్తున్న సహాయక చర్యలు ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడాని నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. సహాయక చర్యల కోసం ఎన్.డి.ఆర్.ఎఫ్,రైల్వే,సింగరేణి,నేవి బృందాలు అక్కడికి చేరుకున్న వాటిని సమన్వయం చేసే తెలివి తేటలు,సామర్థ్యం ప్రభుత్వంతో లేకపోవ డంతో ఆ బృందాలు నిస్సహాయతను వ్యక్తం చేస్తున్నాయని అన్నారు. ఉత్తమ కుమార్ మాటలు సిగ్గుచేటు. తమ నిస్సహాయతను బి.ఆర్.ఎస్ పార్టీపై ఉత్తమ్ తెలపడాని నిరంజన్ రెడ్డి ఖండించారు.స్.ఎల్.బి.సి టన్నెల్ పనులు బి.ఆర్.ఎస్ చేపట్టలేదని మంత్రి వ్యాఖ్యనిచడాని నిరంజన్ రెడ్డి ఖండిస్తూ కాంగ్రెస్ పాలనలో 3300మిటర్లు తవ్వితే మా హయాములో కరోన వచ్చిన 3600మీటర్ల టన్నెల్ సమర్థవంతంగా కె.సి.ఆర్ త్రవించారని అన్నారు.మంత్రులు రోజు ఉదయం,సాయంత్రం అక్కడికి వచ్చి కేవలం ప్రెస్ మీట్లకు హాజరై ఒక పర్యాటక కేంద్రానికి వచ్చినట్లు రావడాని నిరంజన్ రెడ్డి ఖండించారు .సహాయక బృందాలను అభినందించిన నిరంజన్ రెడ్డి.కార్మికుల ప్రాణాలు కాపాడడానికి నిరంతరం కృషి చేస్తున్న ఎన్.డి.ఆర్.ఎఫ్,రైల్వే,నేవి,సింగరేణి బృందాలను వారు చేపడుతున్న చర్యలను నిరంజన్ రెడ్డి అభినందించారు.ప్రభుత్వం చిత్తశు ద్ధితో కృషి చేసి ప్రాణాలు కాపాడాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగు

## విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విజయనగరం జిల్లాలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య సజావుగా, ప్రశాంతయుతంగా, పారదర్శకంగా ముగిసినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – పోలీసుశాఖ చేపట్టిన భద్రత ఏర్పాట్లతో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక సజావుగా, ప్రశాంతయుతంగా, పారదర్శకంగా ముగిసిందని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా లో 27 మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగు కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లును జిల్లా ఎస్పీ స్వయంగా పర్యవేక్షించారు. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ విజయనగరం పట్టణంలోని సంగీత కళాశాల వద్ద ఏర్పాటు చేసిన మూడు పోలింగు కేంద్రాలను, నెల్లిమర్ల జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగు కేంద్రాలను జిల్లా ఎస్పీ స్వయంగా సందర్శించి, భద్రత ఏర్పాట్లును పర్యవేక్షించారు. పోలింగు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లును అధికారులను, పోలింగు సరళిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగు కేంద్రాలకు 200మీటర్లు పరిధిలో రాజకీయ పార్టీలు, వారి మద్దతుదారులు ఎటువంటి టెంటులు, స్టాల్స్ ఏర్పాటు చేయకుండా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. మద్దతుదారులు ఓటర్లను ప్రలోభ పెట్టకుండా చూడాలని, ఓటర్లకు ఇచ్చే స్లిప్స్ పై పార్టీలకు సంబంధించిన ఎటువంటి రంగులు, గుర్తులు, చిహ్నాలు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఏదైనా సమస్య ఉత్పన్నమయ్యే పరిస్థితులు ఎదురైనట్లయితే వెంటనే సమాచారాన్ని స్ట్రైకింగు ఫోర్సులు, క్విక్ రియాక్షన్ టీంలకు అందించాలన్నారు. పోలింగు ముగిసిన తరువాత బ్యాలట్ బాక్సులను విశాఖపట్నంలోని

## ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 27 (ప్రజాబలం) ఖమ్మం జిల్లాలోని ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం తీర్దాల సంగమేశ్వర స్వామి ఆలయం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ స్వామి వారి చల్లని దీవెనలు భక్తులందరిపై ఉండాలని, జిల్లా ప్రజలంతా



సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు దర్శనానంతరం భక్తులతో ఆలయం వద్ద, జాతర సందర్భంగా చేసిన ఏర్పాట్లు ఎలా వున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామని జిల్లా కలెక్టర్ తెలిపారు అనంతరం ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు, అర్చకులు జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించి, ప్రసాదం అందజేశారు ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, దేవాదాయ శాఖ అధికారులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు

## ద్విచక్ర వాహనం పైన నుండి పడి మహిళ మృతి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సదాశివపేట. చిరకొంగు ద్విచక్ర వాహనం వెనక చక్రాలలో చిక్కుకొని మహిళ మృతి చెందిన సంఘటన సదాశివపేట పట్టణంలో చోటుచేసుకుంది, వివరాలలోకి వెళితే,హైదరాబాద్ గాజుల రామారం ప్రాంతానికి చెందిన నడిమి దొడ్డి సామెల్ , భార్య వేధమని కలిసి బుధవారం నాడు రాత్రి ద్విచక్ర వాహనంపై జహీరాబాద్ నుండి హైదరాబాద్ వెళుండగా, జాతీయ రహదారి 65 సదాశివపేట బైపాస్ బ్రిడ్జి వద్దకు రాగానే ద్విచక్ర వాహనం (టీజీ 08 ఎఫ్ 2835)వెనక చక్రాలలో చిక్కుకోవటంతో వేదమని వెనక్కి పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందినది,విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని భర్త సామెల్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కరుణగిరిలో ప్రారంభమైన కరుణగిరి యాత్ర మహోత్సవాలు

### ప్రారంభించిన ఖమ్మం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్







**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 27 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలంలో గల సుప్రసిద్ధ కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్ర మహోత్సవములు గురువారం నాడు ఖమ్మం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ప్రారంభించారు ఈ ఆధ్యాత్మిక మహోత్సవములు వచ్చేనెల రెండవ తేదీ వరకు జరగనున్నాయి యాత్ర మహోత్సవం లో భాగంగా కరుణగిరిలో ఘనంగా అలంకరించిన ప్రాంగణములు దేవుని యొక్క వివిధ సూక్తుల తో ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి ప్రధాన ద్వారం వద్ద అలంకరణంగా ఏర్పాటు చేయబడిన కరుణగిరి జయస్తంభం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి ఈ వేడుకలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని నుంచి వివిధ జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు ప్రారంభ సందర్భంగా అనేకమంది భక్తులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మాథ్యూ వరప్రసాద్ రాజు మరియు పలువురు చర్చి ఫాదర్లు వికారి జనరల్ తప్పట శౌరీ ప్రోక్రటర్ ఐసాక్ వేలాది భక్తులు సంఘ పెద్దలు కరుణగిరి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## ముగిసిన టీచర్,ఎమ్మెల్సీ ఎన్నికలు

### టీచర్ ఎమ్మెల్సీ 91.77 గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ 67.77 పర్సెంటేజ్ పోలింగ్

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి** టీచర్ ఎమ్మెల్సీ 91.77 పర్సెంటేజ్,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ 67.30 పర్సెంటేజ్ పోలింగ్ శాతం నమోదైనట్లు కలెక్టర్ దీపక్ కుమార్ తెలిపారు.గురువారం జిల్లా వ్యాప్తంగా టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. పోలింగ్ కేంద్రాలను సీపీ శ్రీనివాస్,కలెక్టర్ దీపక్ సందర్శించారు.ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టారు.

## కన్నులకు విందుగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం

### ఉత్సవమూర్తుల పల్లకి సేవ



**సంగారెడ్డిప్రజాబలం ప్రతినిధి:** జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా/సదాశివపేట. శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని బుధవారం నాడు రాత్రి పది గంటలకు స్థానిక శ్రీ సంగమేశ్వర ఆలయ ప్రాంగణంలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం కన్నులకు విందుగా నిర్వహించారు,ఇట్టి కళ్యాణ కార్యక్రమంలో శ్రీ మల్లికార్జున పూర్ణచందర్ దంపతులు. బుగ్గారం శ్రీనివాస్ దంపతులు,మరియు మాడిశెట్టి ప్రతాప్ తనయుడు మనోజ్ దంపతులు,సూర్యప్రకాష్ పవర్ దంపతులు కళ్యాణ కార్యక్రమంలో పాల్గొని పార్వతీ పరమేశ్వరులకు నూతన వస్త్రాలు పోస్తే మెట్టెలు తలంబ్రాలు పోసి కళ్యాణ కార్యక్రమాన్ని కన్నులవిందగా నిర్వహించారు అనంతరం శ్రీ సంగమేశ్వర భజన భక్త బృందం మరియు రాచన్న గురుస్వామి శివస్వాములఆధ్వర్యంలో పల్లకి సేవ నిర్వహించారు,ఓం నమశ్శివాయ ఓం నమశివాయ అంటూ పురవీధుల మీదగా శివనామ స్మరణతో ఉత్సవమూర్తుల పల్లకి సేవ వైభోపేతంగా నిర్వహించారు,కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్,ఆలయ కమిటీ భక్తబృందం మాజీ కౌన్సిలర్ ఆకుల శివకుమార్. ఓదెల సంగమేశ్వర్,మారేపల్లి చిన్నశివ కుమార్. రామ్ రెడ్డి. మునిగి మల్లేశం,సుధాకర్. పరమేష్. ప్రభు. నరసింహారెడ్డి. సంగమేశ్వర్ రెడ్డి.రాచన్న స్వామి. కృష్ణారావు. దత్తు మహారాజ్. రవీంద్రనాథ్. సుబ్రహ్మణ్యం. మణికంఠ. తదితర ఆలయ భక్త బృందం శివ స్వాములు భక్తులు పాల్గొన్నారు.



## జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన ఎం.ఎల్.సి. ఎన్నికల పోలింగ్ ప్రక్రియ

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్






**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 :** జిల్లాలో మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గాల పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించి అధికారులు, సిబ్బంది పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన వెబ్కాస్టింగ్ ద్వారా జిల్లాలో కొనసాగుతున్న పోలింగ్ సరళిని పర్యవేక్షించి, నస్పూర్ మండలం తీగల్పహాడ్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని తహశిల్దార్ శ్రీనివాస్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ గురువారం ఉదయం 8 గం॥ల నుండి సాయంత్రం 4 గం॥ల వరకు పోలింగ్ ప్రక్రియ జరుగుతుందని,ఇందు కొరకు జిల్లాలో 60 మంది ప్రిసైడింగ్ అధికారులు, 181 మంది పోలింగ్ అధికారులు, 25 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఉపాధ్యాయ ఎం.ఎల్.సి. ఎన్నిక కొరకు 18 పోలింగ్ కేంద్రాలు,పట్టభద్రుల ఎం.ఎల్.సి. ఎన్నిక కొరకు 40 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఇందులో 8 కామన్ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు.ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది తమ విధులు బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, విద్యుత్, వెలుతురు, ఇతర మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఆవశ్యకతను తెలుసుకోవాలని,అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.శిరీష,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి కోయ ఆవాసాలలో పర్యటించిన జిల్లా కలెక్టర్

### జితేష్ వి. పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఫిబ్రవరి 27 (ప్రజాబలం)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం పునుకోడు చెలక గ్రామ పంచాయతీ పరిధిలోని చింతల మేది మరియు మద్ది గుంపు గుత్తి కోయ ఆవాసాలలో గుత్తి కోయిల జీవనస్థితిగతులను మరియు వారికి అందుతున్న మౌలిక వసతుల గురించి తెలుసుకునుటకు గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా కలెక్టర్ మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్ తో కలసి గుత్తి కోయ ఆవాసాలకు ద్విచక్ర వాహనం మీద చేరుకున్నారు. అనంతరం ఆయన ఆవాసాలలో త్రాగునీరు కొరకు ఏర్పాటు చేసుకున్న చెలమలను పరిశీలించారు. అక్కడ ఉన్న గుత్తి కోయిల తో ముచ్చటించి వారి యొక్క జీవన విధానం మరియు స్థితిగతులను, ఉపాధి గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారితో అటవీ సంపదను కాపాడాలని, పోడు కొట్టడం చట్ట వ్యతిరేకమని, ఎవరు చెట్లను నరకరాదని సూచించారు. గుత్తి కోయిల అభివృద్ధి కొరకు నిత్యం కృషి చేస్తున్నామని, విద్య, వైద్య మరియు రవాణా సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. విలువైన జీవితాన్ని అందించడానికి గాను మరియు త్రాగునీరు మరియు మౌలిక వసతులు కల్పించడానికి సరైన రహదారి మార్గం కూడా లేనందున చింతల మెది లో నివసించే 6 కుటుంబాల వారు రోడ్డుకు చేరువుగా రావాలని దాని ద్వారా అన్ని మౌలిక వసతులు మరియు సౌకర్యాలు అందిస్తామని కలెక్టర్ సూచించారు. గ్రామస్తులు త్వరలో తమ నిర్ణయం తెలియజేస్తామని కలెక్టర్ కు తెలిపారు. గ్రామంలో త్రాగునీరు కోసం సంపు నిర్మాణం చేపట్టాలని మిషన్ భగీరథ ఈఈని ఆదేశించారుఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఎంపీడీవో చలపతిరావు, మిషన్ భగీరథ డి ఈ శివయ్య, ఏఈ వెంకటస్వామి, పంచాయతీ కార్యదర్శులు, అటవీ శాఖ అధికారులు మరియు స్థానికులు పాల్గొన్నారు

## లక్షెట్టిపేటలో ప్రశాంతంగా ఎన్నికలు

### పోలింగ్ కేంద్రం సందర్శిన కమిషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఫిబ్రవరి 27 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట పట్టణంలో గురువారం నిర్వహిస్తున్న ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని రామగుండం లోని %ZPHS% స్కూల్, గోదావరిఖని లోని సేక్రెడ్ హార్ట్ స్కూల్ మంచిర్యాల జోన్ పరిధిలో లక్షెట్టిపేట లోని %గ్లానా% స్కూల్ పోలింగ్ కేంద్రాలను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ క్షేత్ర స్థాయిలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికలు జరుగుతున్న తీరును పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.పోలింగ్ కేంద్రాల వద్ద 163 %BNSS% సెక్షన్ అమలు చేయడం జరుగుతుందన్నారు. కమీషనరేట్ వ్యాప్తంగా ప్రశాంతంగా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఏసీపీలు, సీఐలు,ఎస్సైలు,సిబ్బంది మొత్తం 560 మందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.సమస్యాత్మక ప్రాంతాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు,భద్రతా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయి రిసెప్షన్ సెంటర్ చేరేవరకు పటిష్ట భద్రత రోడ్డు బందోబస్తు చేయడం జరిగిందని తెలిపారు. అయన వెంట అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గొదావరిఖని ఏసీపీ రమేష్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, ఆర్ఐ సంపత్, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, లక్షెట్టి పేట్ ఎస్ఐ సతీష్,సిబ్బంది ఉన్నారు.

## చల్లపల్లి రాధమ్మ మెమోరియల్ నేషనల్ టెన్నిస్ AITA 2.5 టోర్నమెంట్ 2025 చివరి ఘట్టం కు చేరిక

### సింగిల్స్ డబుల్స్ సెమీఫైనల్ పోటీలు ఉత్కంఠభరితంగా కొనసాగాయి



**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 27 (ప్రజాబలం)**ఖమ్మం లో జరుగుతున్న చల్లపల్లి రాధమ్మ మెమోరియల్ నేషనల్ టెన్నిస్ టోర్నమెంట్ చివరి ఘట్టంకు చేరింది గురువారం నాడు జరిగిన అథర్వ శర్మ (మహారాష్ట్ర) మరియు ఓగెస్ థేజో జయ ప్రకాష్ (తమిళనాడు) తమ సెమీఫైనల్ విజయాలతో పురుషుల సింగిల్స్ ఫైనల్‌కి అర్హత సాధించారు. డబుల్స్ విభాగంలో కూడా హోరాహోరీ పోరు జరిగింది, ఇందులో తీర్థ శశాంక్ మాచర్ల (తెలంగాణ) మరియు అథర్వ శర్మ (మహారాష్ట్ర) జంట, వంశ్ బిష్ట్ (ఢిల్లీ) దేబాసిస్ సాహూ (ఒడిశా) జంట ఫైనల్‌కి అర్హత సాధించాయి వంశ్ బిష్ట్ (ఢిల్లీ) మరియు దేబాసిస్ సాహూ (ఒడిశా) జంట ఓగెస్ థేజో జయ ప్రకాష్ (తమిళనాడు) ఉడిత్ కంబోజ్ (హర్యానా) జంటపై 3-6, 7-6(4), %లి11-9రి% తేడాతో ఘన విజయం సాధించింది మొదటి సెట్ కోల్పోయినప్పటికీ రెండో సెట్లో బలమైన పుంజుకుని, చివరి మ్యాచ్ టైబ్రేక్‌లో నెగ్గారు తీర్థ శశాంక్ మాచర్ల (తెలంగాణ) మరియుఅథర్వ శర్మ (మహారాష్ట్ర) జంట ఆధిపత్యం ప్రదర్శిస్తూ ఆదిత్య వర్ధన్ దుడ్డపూడి మరియు నైషిక్ రెడ్డి గనగామ (తెలంగాణ) జంటను 6-4, 6-1తో ఓడించారు తెలంగాణా మహారాష్ట్ర కాంబినేషన్ బలంగా ఆడుతూ ఫైనల్‌లో కూడా అసాధారణ ఆటతీరు కనబరుస్తారని నిర్వాహకులుతెలిపారు




## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల పరిశీలించిన కలెక్టర్

### జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి -27(ప్రజాబలం ప్రతినిధి)**ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లాలోని ఆయా పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణం కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 374,375,376 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను, గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 371,372,373 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను, 187 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, కోనరావుపేట మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 363,364 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాన్ని, 183 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, వీర్నపల్లి మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 385 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాన్ని, 192 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, గంభీరావుపేట మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 379,380 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను, 189 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 386,387 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను, 193 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, ముస్తాబాద్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 381,382 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను, 190 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాలను సందర్శించి, పోలింగ్ సరళిని కలెక్టర్ పరిశీలించారు.

ఎమ్మెల్సీ పోలింగ్ శాతం

జిల్లావ్యాప్తంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ సాయంత్రము 4.00 గంటల వరకు 61.68 శాతం నమోదు అయింది. అలాగే టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ సాయంత్రము 4.00 గంటల వరకు 94.11 శాతం నమోదు అయింది.

### భద్రాచలంలో పోలింగ్

భద్రాచలం నియోజకవర్గ వ్యాప్తంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతున్నాయి. భద్రాచలం నియోజకవర్గ వ్యాప్తంగా 365 మంది ఓటర్లకు గాను మూడు పోలింగ్ కేంద్రాలు వున్నాయి.భద్రాచలం మండల వ్యాప్తంగా 253 మంది ఓటర్లకు గాను భద్రాచలం జడ్పీ గర్ల్స్ హై స్కూల్ నందు పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసారు. దుమ్ముగూడెం మండల వ్యాప్తంగా 61 మంది ఓటర్లకు గాను దుమ్ముగూడెం జిల్లా పరిషత్ హై స్కూల్ లో, చర్ల మండల వ్యాప్తంగా 51 మంది ఓటర్లకు గాను చర్ల గవర్నమెంట్ హై స్కూల్ నందు పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసారు.

## జిల్లా వ్యాప్తంగా ప్రశాంతా వాతావరణంలో కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు.

### 41 పోలింగ్ కేంద్రాలలో కొనసాగుతున్న ఉపాధ్యాయ మరియు విద్యావంతుల ఎన్నికలు.

### 200 మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు.



**రాజన్న సిరిసిల్ల జిల్లా ,ఫిబ్రవరి-27 (ప్రజాబలం ప్రతినిధి)**జిల్లా పరిధిలోని సిరిసిల్ల,తంగలపల్లి లోని పలు పోలింగ్ కేంద్రాలు పరిశీలించి బందోబస్తులో ఉన్న అధికారులకు, సిబ్బంది అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆదేశాలు ఇచ్చిన ఎస్పీ అఖిల్ మహాజాన్ జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ అమలులో ఉంది.ఎన్నికలు పూర్తి అయ్యేంతవరకు బందోబస్తు కొనసాగుతుందని,ఎన్నికలు పూర్తి ఆయన తరువాత కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ చేరే వరకు పటిష్ట భద్రత , రూట్ బందోబస్తు చేయడం జరిగిందని ,ఓటు హక్కు కలిగిన పట్టభద్రులు, ఉపాద్యాయులు, పోలీసుల సలహాలు సూచనలు పాటించి ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించాలని సూచించారు.

ఎస్పి వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ కృష్ణ, సిబ్బంది ఉన్నారు.

## సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 85.69 శాతం ఎమ్మెల్సీ పోలింగ్...

### సంగారెడ్డి డివిజన్ లో అత్యధికంగా ఓటర్లు

### టీచర్ మరియు గ్రాడ్యుయేషన్ ఎన్నికలో ఉత్సాహంగా పాల్గొన్నా ఓటర్లు




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26(ప్రజాబలం)**సంగారెడ్డి/టీచర్ మరియు గ్రాడ్యుయేషన్ ఎన్నికలు సంగారెడ్డి జిల్లాలో ప్రశాంతం ముగిసాయి,జిల్లా వ్యాప్తంగా నాలుగు డివిజన్లలో ఉదయం 8 గంటల నుండి ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు నూతంగా ఓటర్లకు పోలింగ్ సిబ్బంది ఎమ్మెల్సీ ఓటు వేసే విధానము గురించి సూచనలు ఇచ్చారు,మధ్యాహ్నం వరకు జోరుగా సాగిన పోలింగ్ మధ్యాహ్నం నుండి సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగిసే వరకు మందకొడిగా సాగింది,పోలింగ్ కేంద్రాల్లో నూతన ఓటర్లు ఉత్తేజంతో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు,జిల్లాలోని మొత్తం నాలుగు డివిజన్లలో,సంగారెడ్డి 1621/1313.అందోల్ 185/169.నారాయణఖేడ్ 475/347.జహీరాబాద్ 509 /476. మొత్తం 2690 ఓటర్లకు గాను 2305 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు,జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు,ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి పలు పోలింగ్ కేంద్రాల్లో పర్యటించి ఓటింగ్ తీరును పరిశీలించారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా




ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 27: నిరుపేదల కు సొంత ఇంటి కల నిజం చేసే దిశగా ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా చేసే టీజీఎండిసి సబ్ స్టాప్ యాడ్ ద్వారా జరపడానికి బౌరంపేట నందు సర్వేనెంబర్ 166 లోని సుమారు 13 ఎకరాల స్థలాన్ని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తో కలిసి స్టేట్ ఫ్లాగ్ షిప్ స్కీమ్స్ కమిషనర్ శశాంక స్థలాన్ని గురువారం గుర్తించారు ఈ కార్యక్రమంలో గనులు భూగర్భ శాఖ డైరెక్టర్ టి జి ఎం డి సి సుశీల్ కుమార్ స్థానిక రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కొనసాగుతున్న సహాయచర్యలు

శ్రీశైలం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సొరంగంలో చిక్కుకున్న వారి జాడ గుర్తించే పనిలో అధికారులు రాత్రి పగలు పని చేస్తున్నారు. పదికి పైగా సంస్థలు అక్కడ వర్క్ చేస్తున్నాయి. 22న దుర్ఘటన జరిగినప్పటి నుంచి నేవీ, ఆర్మీ, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి, బీఆర్‌వో, ఎన్‌జీఆర్ఐ, జీఎస్ఐ, ఎల్అండ్‌టీ ఇలా చాలా సంస్థలు చర్యలు చేపడుతున్నాయి. ఎన్ని సంస్థలు ఎన్ని విధంగాలు బాధితుల చెంతకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ అక్కడ పరిస్థితులు అనుకూలించడం లేదు. టన్నెల్‌లో నిమిషానికి ఐదు వేల లీటర్ల నీళ్లు ఊరుతున్నట్టు అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే అ ప్రాంతంలో భారీగా మట్టీ, రాళ్లు, బురద పేరుకుపోయింది. దీనికి తోడు నీరు ఉబికి వస్తుండటంతో పనులు ముందుకు సాగడం లేదు. సొరంగంలో ముందుకు కదిలే దారి కనిపించడం లేదు. మరోవైపు గంటలు గడుస్తున్న కొద్దీ చిక్కున్న వారి క్షేమ సమాచారంపై అనుమానాలు కలుగుతున్నాయి. ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరువలో ఉన్నామని బుధవారం నీటిపారుదల మంత్రి ప్రకటించారు. గురువారం నుంచి చర్యల్లో వేగం పెంచుతున్నట్టు కూడా తెలిపారు. అందులో భాగంగా బురదలో కూరుకుపోయిన టీబీఎం పరిసరాల వరకు చేరారు. ఊరుతున్న నీటి తోడుతున్నారు. బురదను బయటకు తరలిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు. బాధితులను రక్షించేందుకు టీబీఎం కటింగ్, నీరు, బురద తొలగింపే అసలు సమస్యగా మారింది. ఇప్పుడు వాటిలో కొన్ని సమస్యలు పరిష్కారమయ్యాయి. ఇలా ఒక్కో అడ్డంకిని తొలగించిన అధికారులు జీరో పాయింట్ వద్దకు చేరుకున్నారు. అయితే మళ్లీ సొరంగం కూలే ప్రమాదం ఉందని అధికారులు చెప్పడంతో వెళ్లిన వాళ్లు పని పూర్తి చేయకుండానే వెనక్కి వచ్చేశారు. వెళ్లినంత వరకు తమకు ఎవరు కనిపించలేదని ర్యాట్ మైనింగ్ టీమ్ చెబుతోంది. దారి దొరికిందని భావిస్తున్న అధికారులు మరింత దూరం వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. అందుకే ఆపరేషన్ గంటల్లోనే పూర్తి అయ్యే అవకాశం ఉందని అంటున్నారు. 22వ తేదీన ఇద్దరు టీబీఎం మిషన్ ఆపరేటర్లు, ఇద్దరు ఇంజినీర్లు, నలుగురు హెల్పర్లు ఈ సొరంగం ప్రమాదంలో ఇరుక్కుపోయారు. మొదట్లో కొన్ని మీటర్లు మాత్రమే ఇబ్బందిగా ఉంటుందని అంతా అనుకున్నారు. కానీ లోపలికి వెళ్తున్న కొద్దీ సమస్య ఎంత క్లిష్టమో అర్థమవుతోందని అధికారులు నివ్వెరపోతున్నారు. సహాయక చర్యల్లో అధికారులు బిజీగా ఉంటే సొరంగాన్ని వేదికగా చేసుకొని పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. సొంత జిల్లాలో ప్రమాదం జరిగితే పట్టించుకోని ముఖ్యమంత్రి ఢిల్లీ టూర్‌లు, ఎన్నికల ప్రచారాలు చేసుకుంటున్నారని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. పాలకులు వెళ్లడం కంటే అక్కడ పనులు ఎలా జరుగుతున్నాయో చూడాలని కాంగ్రెస్ కౌంటర్ ఇస్తోంది.




Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449 Email;prajaabalamnews@gmail.com